ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

epaper.vaartha.com WWW.VAARTHA.COM

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Khammam, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-9-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 212 పేజీలు: 10+4 వెల: 6.50

**భారత్ ఇత్తడి పరిశ్రమకు అమెరికా టారిఫ్ షాక్** 2లో

**తెలంగాణ విద్యావిధానం రూపకల్పనకు కమిటీ**

# సత్వరమే వరద సాయం



## అధికారులలో అలసత్వం సహించను

### మరమ్మతు పనులు వేగంగా చేయాలి

**పూర్తి వివరాలతో 2 రోజుల్లో నివేదిక ఇవ్వాలి**

**కేంద్ర సాయంకోసం ఢిల్లీకి డి.సిఎం బృందం**

**మృతుల కుటుంబాలకు, పశు నష్టానికి వెంటనే పరిహారం**

**తీవ్రంగా నష్టపోయిన జిల్లాలకు తక్షణ ఉపశమనం కింద రూ. 10 కోట్లు**

**వరద నష్టంపై అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్**

**హైదరాబాద్, సెప్టెంబరు 1,ప్రభాతవార్త:** ఇటీవల భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపట్టడంతో పాటు విద్యుత్ సబ్ స్టేషన్ల పునర్నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర విపత్తు ఉపశమన నిధులు (ఎస్డీఆర్ఎఫ్) నిధులున్నా నిబంధనల ప్రకారం వాటిని వ్యయం చేయడంలో అలసత్వం చూపడంపై ముఖ్యమంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లినా కేంద్రం నుంచి సరైన సహాయం అందకపోవడంపై ముఖ్య మంత్రి ఆరా తీశారు. గతంలో కేంద్రంఇచ్చిన హామీ నెరవేర్చకపోవడం.. గతేడాదికి సంబంధించి రావల్సిన నిధులు.. ప్రస్తుతం వ్యవసాయ, పశు సంవర్ధక, నీటిపారుదల, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, వైద్యారోగ్య, విద్యుత్ శాఖల పరిధిలో వాటిల్లిన నష్టంపై సమగ్ర నివేదికలు రూపొందించాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ రెండు నివేదికలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని బృందం ఈ నెల నాలుగో తేదీన ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి అందజేస్తుందని సిఎం తెలిపారు.

భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టాలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. వరదలతో రాష్ట్రవ్యాప్తంగా 257 చెరు వులు, కుంటలకు గండి పడిందని అధికారులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ చిన్ననీటిపారుదల విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆర్ఆర్ఆర్, ప్రధాన >>2



సోమవారం అఫ్ఘానిస్థాన్‌లోని కునార్ ప్రాంతంలో పెను భూకంపం ధాటికి ఇళ్లు నేలమట్టమైన దృశ్యం

## అఫ్ఘాన్‌లో తీవ్ర భూకంపం

- మృతులు 800 మంది పైనే
- 3 వేల మందికి పైగా గాయాలు
- పలు గ్రామాల్లో ఇళ్లు నేలమట్టం
- నాలుగు ప్రావిన్స్‌లకు భారీ నష్టం
- తీవ్ర సంక్షోభానికి గురైన అఫ్ఘాన్‌ను ఆదుకుంటాం: ప్రధాని మోడీ



**కాబూల్,సెప్టెంబరు 1:** అఫ్ఘానిస్థాన్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించింది. గంటల వ్యవధిలో ఐదు సార్లు భూకంపం రావడంతో భారీగా ప్రాననష్టం సంభవించింది. ఆదివారం రాత్రి 11.47 గంటల ప్రాంతంలో పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉన్న కునార్ ప్రావిన్స్‌లో 6.0 తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. నంగర్హార్‌ప్రావిన్స్‌లోని జలాలాబాద్‌కు 27 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నదని ఎన్‌సీఎస్ వెల్లడించింది. దీంతో కునార్, లాఘ్మన్ ప్రావిన్సుల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. చాలా చోట్ల భవనాలు కుప్పకూలిపోయాయి. దీంతో ఇప్పటి వరకు 800 మందికి పైగా మరణించారని మరో >>2


భూకంపంలో తీవ్రంగా గాయపడినవారిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

# నా కడుపు రగులుతోంది..

## మానాన్నపై సిబిఐ విచారణా?

**హరీష్, సంతోష్ వల్లే ఇదంతా..**

**వారిద్దరి వెనుక ఉన్నది సిఎం రేవంత్**

**నాపై కూడా ఎన్నో కుట్రలు చేశారు**

**ఇక స్వతంత్రంగా ఉంటా..**

**ఎమ్మెల్సీ కవిత సంచలన ప్రకటన**


సోమవారం మీడియాతో మాట్లాడుతున్న కవిత

**హైదరాబాద్,సెప్టెంబరు1 ప్రభాతవార్త:** "మా నాన్నపై సిబిఐ విచారణ వేశారని తెలియగానే నా కడుపు రగులిపోతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అమెరికా నుంచి స్వదేశానికి సోమవారం ఆమె ఉదయం 11.15కు చేరుకున్నారు. శంషాబాద్ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో బిఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ జాగృతి నాయకులు పెద్ద సంఖ్యలో వచ్చారు.. ఇంటర్నేషనల్ అరైవల్స్ నుంచి బయటకు రాగానే ఆమెకు పూలమాలలు వేసి పూల వర్షం కురిపించారు. కవిత విలేకరులతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్‌కు అవినీతి మరక ఎట్లా వచ్చింది?! బిఆర్ఎస్ శ్రేణులు ఆలోచించాలి. కెసిఆర్ పక్కన ఉన్న వాళ్ల వల్ల అవినీతి మరక అంటించారని ఆమె ఆరోపించారు. కెసిఆర్‌కు అవినీతి మరక అంటించడంలో హరీష్ రావు, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్‌రావు, మెగా కృష్ణారెడ్డిపాత్ర ఉందని తెలిపారు. నేడు రేవంత్ రెడ్డి విమర్శించే పరిస్థితి వచ్చిందని ఆమె అన్నారు. నాపై హరీష్ రావు, సంతోష్ రావు ఎన్ని కుట్రలు చేసినా భరించాను అని ఆమె విలపిస్తూ వివరించారు. హరీష్ రావు,సంతోష్ రావు వెనుక రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. దగ్గర ఉండి అవినీతి అనకొండలు కెసిఆర్‌ను బద్నాం చేస్తున్నారని ఆరోపించారు. మావాళ్లే బిజెపి, కాంగ్రెస్ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని, నాది కెసిఆర్ బ్లడ్ నేను ఇండిపెండెంట్‌గా వుంటాను అని ఆమె చెప్పారు. కెసిఆర్ లాంటి మహానేతపై సిబిఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది. కెసిఆర్‌పై సిబిఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది అంటే పార్టీ ఉంటే ఎంత లేక పోతే ఎంత అని ప్రశ్నించారు. నాపై సోషల్ మీడియాలో ట్రోల్‌చేస్తే మీ తోలుతీస్తా అని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పిసి ఘోష్ కమిషన్ పేరుతో టైం పాస్ చేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డికి కెసిఆర్ పేరు చెప్పకపోతేపేపర్ లో ఫోటో రాదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం లాంటి తరగని ఆస్తిలో మేడిగడ్డ అనేది చిన్న పార్ట్ అని ఆమె అన్నారు. కెసిఆర్ తెలంగాణకు నీళ్ల తేవడం కోసం ఆరు,ఏడు నెలలు రీసెర్చ్ >>2

## బిఆర్ఎస్ నుంచి కవిత ఔట్?

**ఫామ్‌హౌస్‌లో కెటిఆర్ సహా ముఖ్యనేతలతో సుదీర్ఘంగా చర్చలు జరిపిన కెసిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబరు1,ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి ఇంటా బయట వివాదాల సుడి గుండంలో చిక్కుకొంటోంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కుంగుబాటు ఓవైపు సిబిఐ గుమ్మం ముందు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, హరీష్‌రావును నిలిపితే, ఎమ్మెల్సీ కవిత బిఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు పార్టీపరువును బజారుపాలుచేసింది. ఎమ్మెల్సీ కవితచేసిన సంచలనవ్యాఖ్యలు బిఆర్ఎస్ పార్టీలో తీవ్ర ప్రభావం చూపుతున్నాయి బిఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా కసిఆర్ కుటుంబ సభ్యుల నాయకత్వంలో వర్గాలుగా నిట్టనిలువుగా చీలిపోయి బరిలోమీద నిలబడ్డారు.

తాటతీస్తా అంటూ ఇప్పటికే సమరోత్సాహం కవిత ప్రదర్శిస్తూ కయ్యానికి కాలుదువ్వుతున్నట్లు సంకేతాలు పంపారు. హరీష్‌రావు ప్రస్తుతానికి బిఆర్ఎస్ అధినేతతో ఏలాంటి ఘర్షణ ధోరణితో వ్యవహరించకపోయినప్పటికి, కవిత వ్యాఖ్యలతో ఆయన ఏదైనా తీవ్రమైన నిర్ణయం తీసుకొంటారా అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కవిత త్వరలో కొత్త పార్టీ పెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొత్త పార్టీకి కవిత రిజిస్ట్రేషన్ కూడా చేయించినట్లు వదంతులు తెలంగాణ రాజకీయవేదికపై షికార్లు చేస్తున్నాయి. బిఆర్ఎస్ నుంచి సస్పెండ్‌కాగానే కవిత కొత్త పార్టీని ప్రకటించేఅవకాశంఉన్నట్లు ఆమె అనుచర >>2

# బిసి బిల్లును ఆమోదించండి

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి మరోసారి విజ్ఞప్తి చేసిన అఖిలపక్షం**

**పంచాయతిరాజ్ సవరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాం: పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 1:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆదివారం చేసిన బిల్లును ఆమోదించాలని కోరుతూ అఖిల పక్ష నేతలు సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞప్తి చేశారు. టిపిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో అఖిలపక్షం నేతలు సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. రాజ్ భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానందగౌడ్, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. బిసిలకు స్థానిక సంస్థల్లో ఉన్న 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ.. బిసిలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచుతూ ఆదివారం శాసన సభలో ప్రవేశపెట్టిన పంచా >>2


సోమవారం తియాంజిన్‌లో షాంఘై సదస్సుకు చైనా, రష్యా అధినేతలు జిన్‌పింగ్, పుతిన్‌తో కలిసి వస్తున్న ప్రధాని మోడీ

## ప్రపంచ పురోగతికి జిన్‌పింగ్ పంచ సూత్రాలు

**షాంఘై సదస్సుకు హాజరైన ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్**

**మానవత్వ భవిష్యత్తుకోసం అన్ని దేశాలతో కలిసి పనిచేస్తామన్న చైనా అధ్యక్షుడు**

**తియాంజిన్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మాట్లాడారు. గ్లోబల్ గవర్నెన్స్ ఇన్సియేటివ్ కోసం ఆయన ప్రతిపాదన చేశారు. చైనాలోని తియాంజిన్‌లో ఎస్‌సిఒ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా పరిపాలనా వ్యవస్థను సమాంతరంగా చేసేందుకు అన్ని దేశాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు >>2



సోమవారం పాట్నాలో 'ఓటరు అధికార్ యాత్ర'లో ప్రసంగిస్తున్న విపక్షనేత రాహుల్ గాంధీ

## ఓట్ల చోరీపై హైడ్రోజన్ బాంబు

**త్వరలో వేస్తామంటున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**

**పాట్నాలో ముగిసిన ఓటరు అధికార యాత్ర**

**పాట్నా, సెప్టెంబరు 1:** ఓట్ల చోరీకి సంబంధించి తాము ఇప్పటికే అణుబాంబు పేల్చామని, త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని చెప్పారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ వ్యాఖ్యలుచేశారు. రాజ్యాంగాన్ని దెబ్బ తీసేందుకు బిజెపి ప్రయత్నిస్తోంది. అందుకు మేం అనుమతించబోం. బిజెపిని అడ్డుకునేందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్లచోరీ జరిగిందని ఆధారాలతో సహా చూపించాం. ఓట్లచోరీ అంటే హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధిచోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేలుస్తాం' అని రాహుల్ గాంధీ అన్నారు. అయితే 'ఓటరు అధికార్ యాత్ర' ముగింపు సంద >>2


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బస్సు 2లో

## లారీని ఢీకొన్న ప్రైవేటు బస్సు

**నలుగురు మృతి**

**అడ్డాకుల సమీపంలో దుర్ఘటన**

# రాష్ట్రంలోకి మళ్లీ సిబిఐ అడుగులు

## కాళేశ్వరం విచారణ కోసం కేంద్రానికి లేఖరాస్తున్న సర్కార్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ కోరేందుకుగానూ కేంద్ర హోం శాఖకు లేఖ రాసేందుకు రాష్ట్ర సర్కారు సన్నాహాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై శాసనసభలో ఆదివారం అర్ధరాత్రి వరకు సుధీ ర్ఘ చర్చ జరిగిన తరువాత దీనిపై సిబిఐ విచారణకు నిర్ణయించినట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం తెలిసిందే. ఇందుకు సంబంధించిన చట్టపరమైన విధానాలను రాష్ట్ర హోంశాఖ మొదలుపెట్టిందని తెలిసింది. రాష్ట్రంలో సిబిఐ అడుగు పెట్టేందుకు వీల్లేకుండా 2022 ఆగస్టులో నాటి కెసిఆర్ సర్కారు నిషేధం విధించడం తెలిసిందే. అంతకు ముందు 2018 నవంబర్‌లో నాటి ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సహా పది ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల సిఎంలు కూడా ఇదే తరహాలో నిర్ణయం తీసుకున్నారు. దీని తరువాత తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాల్లో సిబిఐ ఎక్కడా తలదూర్చలేదు. నాటి మంత్రి మల్లారెడ్డి మెడికల్ కాలేజీల్లో అక్రమాలపై ఫిర్యాదులు అందిన సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విభాగం అధికారులు దా డులు చేశారు. మరికొందరు బిఆర్ఎస్ నేతల ఇళ్లలో ఐటి సోదాలు జరిగినా సిబిఐ ఎక్కడా అడుగు పెట్టలేదు. 20 నెలల క్రితం రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువు తీరాకకూడా సిబిఐరాకపై వున్న నిషేధాన్ని తొలగించలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై అన్ని విషయాలు >>2



అఫ్ఘానిస్థాన్‌లోని కునార్ ప్రాంతంలో భూకంపం ధాటికి కుప్పకూలిన ఇళ్లు

# అఫ్ఘాన్‌లో తీవ్ర భూకంపం

>> 3000 మందికిపైగా గాయపడ్డారని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. భూకంపం ప్రభావం కునార్ ప్రావిన్స్‌లో అత్యధికంగా ఉన్నది. మృతుల్లో 610 మంది ఈ ప్రావిన్స్‌కు చెందినవారే ఉన్నారు. నంగర్హార్ ప్రావిన్స్‌లో 12 మంది ఉన్నారని అధికారులు తెలిపారు. ఎనిమిది కిలోమీటర్ల లోతున కేంద్రీకృతం అయి ఉంది. ఆదివారం అర్థరాత్రి 11.47 గంటలప్రాంతంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. ఎక్కువగా కునార్‌ప్రావిన్స్‌కే అపారనష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి పలు గ్రామాల్లోని ఇండ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విపత్తు ధాటికి కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్సులు తీవ్రంగా నష్టపోయాయన్నారు. ఇండ్లు కూలి పోవడంతో పలు కుటుంబాలు వీధిన పడ్డాయని చెప్పారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉందని, కునార్ ప్రజలకు సహాయం అవసరమని వెల్లడించారు. ప్రతి ఐదు నిమిషాలకు ఒకరు చొప్పున బాధితులు దవాఖానలో చేరుతున్నారని డాక్టర్ ములాదాద్ తెలిపారు. ఆయన కునార్ ప్రావిన్స్ రాజధాని అసదాబాద్‌లో ఉన్న ప్రావిన్సియల్ దవాఖానలో సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 188 మంది క్షతగాత్రులు దవాఖానలో చేరారరని వెల్లడించారు. ఇలాంటి పరిస్థితిని గతంలో తామెప్పుడూ చూడలేదని, హాస్పిటల్‌లో అత్యవసర పరిస్థితి విధించామని తెలిపారు. ప్రస్తుతం భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు తెలిపారు. కాగా, గతేడాది అఫ్ఘానిస్థాన్‌లో వరుసగా సంభవించిన భారీ భూకంపాల వల్ల 1000 మందికిపైగా మరణించారు.

**అఫ్ఘాన్‌ను అన్నివిధాలా ఆదుకుంటాం: మోడీ**

తీవ్రస్థాయి భూకంపంతో అన్నివిధాలా నష్టపోయిన అఫ్ఘానిస్తాన్‌ను ఆదుకుంటామని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. 800 మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. విపత్తులో కుటుంబసభ్యులు, సన్నిహితులను కోల్పోయిన వారికి శక్తినివ్వాలని, గాయపడిన వారు సత్వరమే కోలుకోవాలని భగవంతుడినిప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భూకంపధాటికి తీవ్రంగా నష్టపోయిన అఫ్ఘాన్‌కు అనినక్రాల మానవతాసాయం అందించి ఆదేశాన్ని ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.

**వందలమంది మృతి ఎంతో కలిచివేసింది...క్రికెటర్ రహ్మానుల్లా**

భూకంపం కారణంగా తమ దేశంలో వందలమంది మరణించినట్లు వార్త తెలిసి తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మానుల్లా గుర్బాజ్ పోస్టుపెట్టారు. బాధితులకుటుంబాల కోసం ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. గాయపడిన వారు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు. క్షతగాత్రులకు సత్వర సాయం అందించేందుకు ప్రభుత్వ ప్రైవేటు రంగాలు ముందుకురావాలని ఆయన కోరారు.

# సత్వరమే వరద సాయం

>> మంత్రి క్రిషి సంచాయ్ యోజన, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకొని చిన్న నీటి వనరులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టాలని సిఎం సూచించారు. గతంలో నీటి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో చెరువులు,కుంటలు, ప్రాజెక్టులు, డిస్ట్రిబ్యూటరీలవారీగా సంఘాలు ఉండేవని సిఎం గుర్తు చేశారు. నీటి వినియోగదారుల సంఘాలకు సంబం ధించిన నిబంధనలు పరిశీలించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్లు నూతన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని సిఎం ఆదేశించారు. నివేదికపై మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని సిఎం తెలిపారు. తమ ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలోని 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయశాఖ అధికారులు సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొ చ్చారు. రెండు రోజుల్లో పూర్తి వివరాలతో సమగ్ర నివేదిక సమర్పిస్తే కేంద్రం దృష్టికి తీసుకెళతామని సిఎం తెలిపారు. నీట మునిగిన సబ్ స్టేషన్ల స్థానంలో అధునాతన సామగ్రి, సామర్థంతో కూడిన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్‌కు సిఎం ఆదేశించారు. పురపాలక, పంచాయతీరాజ్, జీహెచ్‌ఎంసి పరిధిలో వీధి దీపాల నిర్వహణ, ఏర్పాటుపై సమీక్ష నిర్వహించి పరిష్కారంతో రావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు సిఎం సూచించారు. చెంగిచర్లతో పాటు జియాగుడ, అంబర్ పేటలోని స్లాటర్ హౌస్‌ల్లో హలాల్, జట్కా సక్రమంగా జరిగేలా చూడాలని.. అధునాతన యంత్రాలు వాడేలా చూడాలని.. అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలని, మాంసం విక్రేతలు అన్ని నిబంధనలు పాటించేలా చూడాలని సిఎం ఆదేశించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా, పశు సంవర్ధకశాఖలు సమగ్ర నివేదికలు రూపొందించి రెండు రోజుల్లో అందజేయా లని సఐఎం ఆదేశించారు.రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నూతన వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, ఆసుపత్రుల భవనాల పనులు వేగవంతం చేయడంతో పాటు వాటి ప్రారంభానికి తేదీలు నిర్ణయించాలని ఆ శాఖ కార్యదర్శి క్రిస్టియానా జోంగ్తూని సిఎం ఆదేశించారు. కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో సీఎం మాట్లాడి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. సహాయక పనులు వేగవంతం చేయాలని, పరిహా రాలు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు ఎస్డీఆర్ఎఫ్ నిధులను సక్రమంగా వినియోగించడంతో పాటు సకాలంలో వినియోగితా పత్రాలు (యూసి) సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. విపత్తు సమయాల్లో స్పందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఏర్పాటు చేసిన ఎస్డీఆర్ఎఫ్‌దళాలు వరదల సమయంలో మెరుగైన సేవలు అందించడంపై ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. భారీ వర్షాల సమయంలో 42 ఆపరే షన్లలో పాల్గొని 217 మందిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించడంపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణ, నైపుణ్యాలు అందేలా చూడాలని రాష్ట్ర అగ్నిమాపక, విపత్తు స్పందన, పౌర సహాయక విభాగం డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డికి సిఎం సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగానికి కావల్సిన అధికారులు, సిబ్బందిని వెంటనే సర్దుబాటు చేయాలని సీఎస్‌కు సిఎంసూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులతో ముమ్ముందు అకాల వర్షాలు, వరదలు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండడంతో పాటు విపత్తుల సమయంలో తక్షణమే క్షేత్ర స్థాయికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని సిఎం ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాల్లో పనులకు కంటింజెంట్ కింద కలెక్టర్లకు రూ.10 కోట్లు, సాధారణ నష్టం వాటిల్లిన జిల్లా కలెక్టర్లకు రూ.5 కోట్ల చొప్పున నిదులు విడు దల చేస్తామని సిఎం తెలిపారు. సమీక్షలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకాటి శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి కె.మాణిక్ రాజ్, సిఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, డిజిపి డాక్టర్ జితేందర్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ నుంచి కవిత ఔట్?

>> వర్గం అంటున్నారు. అయితే గతంలో కూడా ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెడుతారన్న వందంతులు వెలువడినాయి. కానీ ఆ వార్తలు కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలో కల్వకుంట్ల కవిత డ్రామాకి ఫామ్‌హౌజ్‌లో పలువురు నేతలతో సమావేశమైన అధినేత ఏ ముగింపు లిఖిస్తారో అని అంతా ఆసక్తిగా చూస్తున్నారు. ఈనేపథ్యలో కవితపై బిఆర్ఎస్ ఎలాంటి చర్యలు తీసుకోబో తుంది అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే.. కవిత వ్యాఖ్యలకు బిఆర్ఎస్ కౌంటర్ ఇచ్చింది. బిఆర్ఎస్ సోషల్ మీడియాలో హరీష్ రావు ఆరడుగుల బుల్లెట్ అంటూ ట్వీట్ చేసింది. హరీష్ రావుకు పార్టీ పూర్తి మద్దతు తెలిపింది. తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరంపై చర్చ సందర్భంగా హరీష్ రావు 'సింహం సింగిల్గా వస్తుంది' అని తెలిపిన వీడియోను బిఆర్ఎస్ తన ట్విట్టర్లో షేర్ చేసింది. ఆ ట్వీట్లో 'ఇది ఆరడుగుల బుల్లెట్టు.. సింహం సింగిల్గా వస్తుంది' అంటూ, కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాన్ని అసెంబ్లీ సాక్ష్యంగా ఆధారాలతో ప్రతిబింబించిన హరీష్ రావు పట్ల కామెంట్స్ బిఆర్ఎస్ జోడించింది. దానితో పాటు బిఆర్ఎస్ మీడియా వాట్సాప్ గ్రూప్స్ నుంచి కవిత పిఆర్ఓ కె.నవీన్‌ను బిఆర్ఎస్ తొలగించింది. పార్టీ అంతర్గతంగా ఆమెపై వ్యతిరేక వాతావరణం పెరుగుతోందని ఇదే సంకేతమని భావిస్తున్నారు. ఇదే సమయంలో బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికల్లోనూ కవితకు దూరమవుతున్నట్లు కనిపిస్తోంది. ఆమె ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్ ఫేస్‌బుక్ అకౌంట్లను ఫాలో అవుతున్న పలువురు నేతలు, కీలక కార్యకర్తలు అన్ ఫాలో చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.అయితే కవిత కామెంట్స్‌పై బిఆర్ఎస్ పార్టీ నుంచి కవితను సస్పెండ్‌చేసే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కవిత కామెంట్స్ తర్వాత ఫాంహౌస్‌లో కెసిఆర్‌తో కెటిఆర్, మధుసూదనాచారీ, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీష్ రెడ్డి, పల్లా రాజేశ్వరరరెడ్డి సమావేశమై కవిత కామెంట్స్‌పై పార్టీ నేతలతో కేసీఆర్ చర్చిస్తోన్నట్లు తెలుస్తోంది.పార్టీలో క్రమశిక్షణారాహిత్యం సహించకూడదనే నిర్ణయంకు కెసిఆర్ వచ్చినట్లు తెలిసింది. తన కూతురును కూడా సస్పెండ్ చేసి పార్టీపై క్యాడర్‌కు ఒక సంకేతం పంపాలనే నిర్ణయంతో ఉన్నట్లు పార్టీ వర్గాలు చర్చించుకొంటున్నాయి. నేడో.. రేపో.. కవితను పార్టీ నుంచి సస్పెండ్‌చేసే అవకాశం ఉన్నట్లు బిఆర్ఎస్ వర్గాల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే పార్టీలో కొంత మంది కవితతో బయటకు నడిచే అవకాశం ఉందని కూడా రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు. కవిత వ్యాఖ్యల వల్ల పార్టీఇమేజ్ దెబ్బతింటోందని, ఆప్రభావం రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో కనిపించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో కవిత చేసిన ఆరోపణలు, పార్టీ లోపల తలెత్తుతున్న విభేదాలు బిఆర్ఎస్ భవిష్యత్తుపై ఎంతవరకు ప్రభావం చూపుతాయో చూడాలి.

## గవర్నర్‌కోటా ఎంఎల్‌సి అభ్యర్థులకు ఎఐసిసి ఆమోదం

**హైదరాబాద్, సెప్టెంబరు, ప్రభాతవార్త:** తెలంగాణలో గవర్నర్ కోటా ఎంఎల్‌సి అభ్యర్థులుగా నామినేట్ చేస్తూ పంపిన ప్రతిపాదనకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గె ఆమోదం తెలిపినట్లు జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, మహమ్మద్ అజారుద్దీన్ పేర్లను అధిష్టానం ఖరారు చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిపారు.

## హైడ్రోజన్ బాంబు

>>ర్భంగా ఇండియా కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేడ్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యలో అడ్డుకున్నారు. దాంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందని జోస్యం చెప్పారు. బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## రగులుతోంది..

>> చేశారని వివరించారు. కెసిఆర్‌కుకు తిండి ధ్యాస, డబ్బు ధ్యాస ఉండదని అలాంటి కెసిఆర్‌పై ఆభాండాలు వేస్తున్నారని ఆవేదన చెందారు. కాళేశ్వరం ప్రాజెక్టును 200 యేళ్ల ప్రజలు గుర్తు ఉంచుకుంటారని ఆమె చెప్పారు. నేను డైరెక్ట్‌గా పేర్లు చెప్పిన వారిపై విచారణ చేయండి, కానీ చేయరు మీకు, మీకు ఒప్పందాలు ఉన్నాయి అని ఆమె అన్నారు. బీహార్ ఎన్నికల కోసం తెలంగాణ బిసిలను బలి చేస్తున్నారు. బిసి రిజర్వేషన్ల కోసం సుప్రీం కోర్టుకు ఎందుకు వెళ్లడంలేదని ఆమె నిలదీశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేము అక్కడికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని ఆమె తెలిపారు. సిబిఐ విచారణలో కెసిఆర్ కడిగినముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుక్షణం కెసిఆర్ జపం చేస్తోంది. వరదలు వస్తే ఆదుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు.

## వారం - వర్జ్యం

02-09-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
దశమి రా.3.51
మూల రా.9.47
వర్జ్యం : ఉ.7.54-ఉ.9.35
దు.ఉ.8.24-9.14, 2) రా.11.19-12.09
శుభసమయం:ఉ.6.15-7.00, సా.4.30-5.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఇంటాబయటా అనుకూల వాతావరణం నెలకొంటుంది. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృషభం:** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం:**భూములు, ఇల్లు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఋణాలు తీరుస్తారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. చర్చా గోష్ఠులలో పాల్గొంటారు.

**వృశ్చికం:**సకుటుంబంగా వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు. బంధువుల కలయిక.

**ధనుస్సు:** ఎక్కువ అనుకూల వాతావరణం నెలకొని ఉండటం ఆనందానికి కారణం అవుతుంది.

**మకరం:** ఉద్యోగంలో నూతన బాధ్యతలు స్వీకరిస్తారు. ఇంటా బయట ప్రోత్సాహం.

**కుంభం:**ఇంటి యందు జరిగే శుభకార్యాలలో స్వల్ప విభేదాలు తలెత్తే సూచన.

**మీనం :** ముఖ్య విషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. క్రీడారంగం యందు ఆసక్తి కలిగియుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




సోమవారం మైసూరులోని అఖిలభారత స్పీచ్, హియరింగ్ ఇన్‌స్టిట్యూట్ రజతోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# బిసి బిల్లును ఆమోదించండి

>> యతీరాజ్ సవరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందిందని.. మూడ్ ఆఫ్ హౌజ్‌ని పరిగణనలోకి తీసుకొని.. బిసిలకు రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించాలని గవర్నర్‌ను కోరారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధం మేరకు చట్టాలు చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పుడు ఏకంగా బిల్లు తేవడం జరిగిందన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్‌ను స్థానిక సంస్థల ఎన్నికల కోసం 50శాతం రిజర్వేషన్ల సీలింగ్ ఎత్తివేసేస్తూ చట్ట సవరణ చేశామన్నారు. కుల గణన సర్వే ప్రకారం బిసిలకు రిజర్వేషన్ కోసం చట్టం తేవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 56.33 శాతం బిసి జనాభాఉందని.. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంఘాలు పట్టుబడు తున్నాయన్నారు. కులగణన సర్వేనివేదికను దృష్టిలో పెట్టుకొని అఖిలపక్షం బిసిలకు 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ చేసిన బిల్లును ఆమోదించాలని గవర్నర్‌ను కలసి కోరినట్టు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# మళ్లీ సిబిఐ అడుగులు

>> నిగ్గు తేల్చాలంటే సిబిఐ విచారణ ఒక్కటే మార్గమని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చాలా కాలంగా డిమాండ్ చేస్తుండం తెలిసిందే. దీనిపై రాష్ట్ర సర్కారు ఇప్పటి వరకు మౌనం వహించినా ఆదివారం అర్థరాత్రి దాటిన తరువాత కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై సిబిఐ విచారణకు తాము సి ద్దమని, ఈ మేరకు శాసనసభ తీర్మానించిందని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో రాష్ట్రంలో సిబిఐ రాకకు వున్న అడ్డంకులు తొలగిపోయినట్లయ్యింది. అయితే రాష్ట్రంలో సిబిఐ రాకపై వున్న నిషేధాన్ని సర్కారు ముందుగా తొలగించాల్సి వుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ మేరకు హోం శాఖ నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడాల్సి వుందని, ఈ ఉత్తర్వుల వల్లే గతంలో విధించిన నిషేధం తాలూకు ఆదేశాలు రద్దవుతాయని వారంటున్నారు. దీని తరువాతే రాష్ట్రంలో సిబిఐ అధికారికంగా అడుగిడేందుకు మార్గం సుగమమవుతుందని వారంటున్నారు.

విశ్వసనీయ సమాచా రం మేరకు రాష్ట్రంలో సిబిఐ రాకపై వున్న నిషేధాన్ని తొలగిస్తూ రాష్ట్ర హోం శాఖ ఆదివారం అర్థరాత్రి దాటాక తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. దీని తరువాత కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణకు సిద్దమని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించినట్లు తెలి సింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణకు సర్కారు తరపున అన్ని లాంఛనాలు పూర్వవడంతో ఒకటి రెండు రోజుల్లో దీనిపై రాష్ట్ర సర్కారు కేం ద్ర హోం శాఖకు లేఖ రాయనున్నట్లు తెలిసింది. ఈ లేఖతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై జస్టిస్ పిసి ఘోష్ సర్కారుకు సమర్పించిన నివేదిక, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదిక కాపీలను కూడా రాష్ట్ర సర్కారు కేంద్రానికి అందించనుంది. దీని తరువాత సిబిఐ కాళేశ్వరం ప్రాజెక్టు కేసు పై కొత్తగా కేసు నమోదు చేసి అధికారికంగా విచారణ చేబట్టే వీలుంది.

# భారత్ ఇత్తడిపరిశ్రమకు అమెరికా టారిఫ్ షాక్

## 59% సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారత ఇత్తడి పరిశ్రమకు అమెరికా ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. మన దేశం నుంచి దిగుమతి చేసుకునే ఇత్తడి ఉత్పత్తులపై సుంకాలను భారీగా పెంచింది. గతంలో సుమారు 9 శాతంగా ఉన్న ఈ టారిఫ్‌ను ఏకంగా 59 శాతానికి పెంచింది. ఈ నిర్ణయం భారత ఎగుమతిదారుల పోటీతత్వాన్ని దెబ్బతీసే అవకాశం ఉన్నప్పటికీ, దేశీయ ఇత్తడి పరిశ్రమపై దీని ప్రభావం పరిమితంగానే ఉంటుందని వ్యాపారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై వ్యాపారి ప్రకాశ్ కతర్మల్ మాట్లాడుతూ, అమెరికా సుంకాల పెంపు వల్ల అంతర్జాతీయ మార్కెట్లో మన ఉత్పత్తుల ధరలు పెరుగుతాయి. మనతో పోటీపడే వియత్నాం, తైవాన్ వంటి దేశాలపై కేవలం 18 నుంచి 25 శాతం సుంకం మాత్రమే ఉంది. దీంతో వారితో పోటీపడటం మనకు కష్టంగా మారుతుందని వివరించారు. ఉత్పత్తి వ్యయం మన దగ్గర తక్కువగా ఉన్నప్పటికీ, ఈ భారీ సుంకం వల్ల ఆ ప్రయోజనం లేకుండా పోయిందని ఆయన అభిప్రాయపడ్డారు.

అయితే, మరో ఇత్తడి వ్యాపారి లఖా భాయ్ కైస్వాలా భిన్నమైన వాదన వినిపించారు. భారత్ నుంచి జరిగే మొత్తం ఇత్తడి ఎగుమతుల్లో అమెరికా వాటా కేవలం 8 నుంచి 9 శాతం మాత్రమే. మన ఫ్యాక్టరీలు కేవలం అమెరికా కోసమే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంటాయి. కాబట్టి ఈ సుంకాల పెంపు వల్ల పరిశ్రమ మనుగడకు వచ్చిన ప్రమాదమేమీ లేదని ఆయన స్పష్టం చేశారు. దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ పరిశ్రమకు అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కైస్వాలా కోరారు. కోవిడ్ సమయంలో ప్రకటించినటువంటి సహాయక ప్యాకేజీలు, పరిశ్రమకు ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించడం వంటి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# లారీని ఢీకొన్న ప్రైవేటు బస్సు

**అడ్డాకుల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** అడ్డాకుల సమీపంలోని నేషనల్ హైవే 44 పై ఆదివారం తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు ముందుగా వెళుతున్న లారీని ఢీకొట్టడంతో నలుగురు దుర్మరణం పాలయ్యారు ముగ్గరికి త్రీవ గాయాలయ్యాయి. హైదరాబాద్ నుండి పొద్దుటూరు కు ప్రయాణికులతో తీసుకు వెళుతున్న సివిఆర్ ట్రావెల్ బస్సు అడ్డాకుల సమీపంలో ముందుగా వెళుతున్న లారీని వేగంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సు క్లీనర్ హసన్ (35) అస్రాఫ్ (70) పొద్దుటూరు కమలాపురంకు చెందిన ఎల్లమ్మ(40) నంద్యాలకు చెందిన సుబ్బారాయుడు (58) నలుగురు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో జాతీయ రహదారి ట్రాఫిక్‌తో స్తంభించిపోయింది. సమాచారం అందుకున్న జడ్చర్ల రూరల్ సిఐ కమలాకర్ అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ తమ సిబ్బందితో రోడ్డుకు అడ్డంగా ఉన్న సివిఆర్ ట్రావెల్ బస్సును తొలగించి క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ఒంటరి అయినబాలుడు**

తన తల్లి ఎల్లమ్మ రోడ్డుప్రమాదంలో మరణించడంతో ఆమె కుమారుడు సంతోష్ ఒంటరి అయ్యాడు. ఎల్లమ్మ భర్త గతంలో మరణించడంతో తమ కుమారుడిని పొద్దుటూరు హాస్టల్లో ఉంచి చదివిస్తుంది. బతుకుదెరువు కోసం హైదరాబాద్ ఉంటుంది ఇటీవలే కుమారుడిని హైదరాబాద్‌కు తీసుకువచ్చి తిరిగి సొంతూరుకు బయలుదేరారు. రోడ్డు ప్రమాదంలో తల్లి కూడా మరణించడంతో నాలుగో తరగతి చదువుతున్న సంతోష్ ఒంటరై బిక్కు బిక్కుమని కూర్చుని ఏడుస్తున్న తీరు అందరిని కలచి వేసింది.

## హైబ్రిడ్‌కార్లు, ఎలక్ట్రానిక్స్‌పై జిఎస్టీ తగ్గింపు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** కొన్ని ఉత్పత్తులపై జీఎస్టీ శ్లాబులు కుదించడం లేదా తగ్గించే ఆలోచనల్లో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు 175 ఉత్పత్తులపై పదిశాతం పన్ను తగ్గించే అవకాశం ఉంది. షాంపూలు, హైబ్రిడ్ కార్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌పై ట్యాక్స్‌ను తగ్గించనున్నారు. టాల్కమ్ పౌడర్, టూత్‌పేస్ట్, షాంపూలపై జీఎస్టీని 18శాతం నుంచి 5 శాతానికి తగ్గించనున్నారు. దీంతో హిందుస్తాన్ యునీలివర్, గోద్రేజ్ కంపెనీ ఉత్పత్తులపై సేల్స్ పెరగనున్నాయి. ఏసీలు, టీవీల్లాంటి ఎలక్ట్రానిక్ కన్స్యూమర్ ఉత్పత్తులపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లోదీపావళి షాపింగ్ సీజన్ సమయంలో ఈ కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. శాంసంగ్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, సోనీ కంపెనీ ఉత్పత్తుల సేల్స్‌పై ప్రభావం పడనున్నది. పెట్రోల్ హైబ్రిడ్ కార్లపై పన్ను శాతాన్ని 28 నుంచి 18కి తగ్గించాలని ఎప్పటినుంచో డిమాండ్ వస్తోంది. ఇదొకరకంగా టొయోటా, మారుతీ సుజుకీ కంపెనీలకు ప్రయోజనకరమే.

# తెలంగాణ విద్యా విధానం రూపకల్పనకు కమిటీ

## ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 1:** తెలంగాణ రాష్ట్రంలో విద్యను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. అందులో భాగంగా కొత్తగా తెలంగాణ విద్య విధానం రూపకల్పన చేయడం కోసం కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎంపి కె కేశవరావు ఛైర్మన్‌గా మరో 6 మందితో కమిటీని ఏర్పాటు చేస్తూ విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా మెమో నంబర్ 4197ను జారీ చేశారు. కమిటీలో సభ్యులుగా మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డితో పాటు మరో సభ్యున్ని ఛైర్మన్ నియమించుకోవచ్చు.. కమిటీ మెంబర్ సెక్రటరీగా విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా కొనసాగుతారు. అక్టోబర్ 30 లోపు కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఉత్తర్వులో పేర్కొంది. "తెలంగాణ రైజింగ్ -2047" కింద మార్గదర్శక పత్రంగా తెలంగాణ విద్యా విధానం (టిఈపి) రూపకల్పన కోసం ఒక కమిటీ ఏర్పాటు చేసింది. జాతీయ విద్యా విధానం-2020లోని నిబంధనలను అధ్యయనం చేసి, వాటిని తెలంగాణకి అనుగుణంగా మార్చడం. డిజిటల్ పరివర్తన, ఆవిష్కరణ, వ్యవస్థాపకతపై ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ మార్కెట్లు, నైపుణ్యాలు, ప్రపంచ అవకాశాలతో విద్యా చట్టాలను చేయడానికి ప్రతిపాదనలు రూపొందించడం. విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య పరిశోధన సహకారాన్ని బలోపేతం చేయడానికి చర్యలను సిఫార్సు చేయాలి. పాఠశాల, ఉన్నత, సాంకేతిక, వృత్తి, నైపుణ్య, వృత్తి విద్య అంతటా సంస్కరణలను సూచించాలి. కొద్దిరోజుల క్రితం తమిళనాడు ప్రభుత్వం తమకు కొత్తగా తమిళనాడు రాష్ట్రానికి అనుగుణంగా తమిళనాడు విద్యా విధానం రూపొందించుకుంది.

# జిన్‌పింగ్ పంచ సూత్రాలు

>> జిన్‌పింగ్ తెలిపారు. మానవత్వ భవిష్యత్తు కోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన చెప్పారు. జిజిఐ ప్రతిపాదన కోసం ఆయన అయిదు సూత్రాలను తెలిపారు. సార్వభౌమ సమానత్వం కోసం కట్టుబడి ఉండాలన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. బహుళ జాతీయ వాతాన్ని అనుసరించాలన్నారు. ప్రజా కేంద్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వాస్తవమైన చర్యలను తీసుకోవడంపై ఫోకస్ పెట్టాలని జిన్‌పింగ్ అన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ అంశంలో చైనా చేసిన ప్రతిపాదనకు రష్యా మద్దతు తెలిపింది. పక్షపాతం లేనటువంటి ప్రపంచ సుపరిపాలనా వ్యవస్థను రూపొందించే అంశంలో చైనాకు అండగా నిలవనున్నట్లు రష్యా చెప్పింది. ఈ ప్రయత్నంలో చైనాకు సహకరించనున్నట్లు పుతిన్ తెలిపారు. ఎస్‌సీవో సమావేశాలకు ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారని, దీని ఆధారంగా అందరికీ నిజమైన ఆసక్తి ఉన్నట్లు అర్థమవుతోందని పుతిన్ పేర్కొన్నారు. 2001లో ఎస్‌సీవో ఏర్పాటు తర్వాత యురేసియన్ దేశాల్లో శాంతి, సామరస్యం వెల్లువిరిసిందన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ వ్యవస్థ ఏర్పాటులో ఎస్‌సీవో ముఖ్య భూమిక పోషిస్తుందని ఆశిస్తున్నట్లు పుతిన్ తెలిపారు.

**భారత్‌ను దుమ్మెత్తిపోసిన ట్రంప్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్‌తో తమ దేశ వాణిజ్య సంబంధాల నేపథ్యంలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం 'ఏకపక్ష విపత్తు'గా మారిందని ఆయన సోమవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా కంపెనీలపై భారత్ అత్యధిక సుంకాలు విధిస్తుండడం, రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేయడం వంటి అంశాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో భారత ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమైన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ వేదికగా ఆయన భారత్‌పై విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఇలాంటి ఒక వైపు వాణిజ్యం కొనసాగుతోందని ట్రంప్ ఆరోపించారు. భారత్ మనకు భారీగా సరుకులు అమ్ముతుంది, కానీ మనం వారికి చాలా తక్కువగా విక్రయిస్తున్నాం. ఇది పూర్తిగా ఒకవైపు బంధం అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను భారత్ విధిస్తోందని, దీనివల్ల అమెరికా కంపెనీలు భారత మార్కెట్‌లో నిలదొక్కుకోలేకపోతున్నాయని ఆయన విమర్శించారు. అమెరికా నుంచి కాకుండా రష్యా నుంచి భారత్ తన చమురు, సైనిక అవసరాలను తీర్చుకోవడంపై కూడా ట్రంప్ మండిపడ్డారు.

## దేశంలోనే అతిపెద్ద కుంభకోణం

# కాళేశ్వరం ప్రాజెక్టు

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** దేశంలోనే అతిపెద్ద కుంభకోణం కెసిఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టేనని బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ ఆరోపించారు. సోమవారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బిజెపి ద్వారానే బిసిలకు న్యాయం జరుగుతుందని యావత్ బిసి సమాజం ప్రధాని నరేంద్ర మోడీపై విశ్వాసంతో ఉందన్నారు. బిసిల హక్కులు, సంక్షేమం, అభ్యున్నతి కోసం బిసిలు బిజెపి వైపు చూస్తున్నారని తెలిపారు. దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగిన చందంగా రేవంత్ సర్కార్ తీరు ఉందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 22 నెలల తర్వాత కాళేశ్వరంపై విచారణకు సిబిఐకి ఇవ్వాలని కనువిప్పు కలిగిందా అంటూ సెటైర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, కుంభకోణం సిబిఐ దర్యాప్తు ద్వారా వాస్తవాలు వెలుగులోకి లక్ష్మణ్ అన్నారు. నిజం నిగ్గుతేల్చే సంస్థ సిబిఐ మాత్రమేనని తెలిపారు.

అయితే, గతంలో పిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేసి తెలంగాణ సంపదను దోచుకోవడానికి, కాంట్రాక్టర్లకు మేలు చేసేందుకు అధికారులు వత్తాసు పలికారని ఆరోపించారు. దేశంలోనే అతిపెద్ద కుంభకోణం కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టేనని అన్నారు. రూ.38 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టును రూ.లక్ష కోట్ల పైచిలుకు నిధులతో నిర్మించమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కల్వకుంట్ల కుటుంబం కాళేశ్వరాన్ని ఏటిఎంగా మార్చుకుందనే పలుమార్లు తెలంగాణ బహిరంగ సభలో అన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందంతో కేవలం కాలయాపన కోసం జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ వేశారని లక్ష్మణ్ ఆరోపించారు.

## కాళేశ్వరం అవినీతిలో హరీశ్, సంతోష్‌పాత్రను ధ్రువీకరించిన కవిత

### ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కాళేశ్వరం అవినీతి వ్యవహారంలో హరీష్ రావు, సంతోష్ రావుకు సంబంధం ఉందని కల్వకుంట్ల కవిత ఖరాఖండిగా తేల్చిచెప్పారని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ అన్నారు. సోమవారం సిఎల్‌పిలో ఆది మాట్లాడుతూ కాళేశ్వరంలో అవినీతి జరిగిందని కెసిఆర్ కుటుంబసభ్యులే ధృవీకరిస్తూ చెపుతున్నారని తెలిపారు. కాళేశ్వరంలో అక్రమాలు చోటు చేసుకుంటుంటే ఆ నాడు కవిత ఎందుకు నిలదీయలేదని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం కెసిఆర్ కుటుంబానికి కామధేనువుకి మారిందన్న మాట నిజమైందని అన్నారు కేసీఆర్ చుట్టు చేరిన దెయ్యాల ఎవరో కవిత చెప్పాలని ఆయన నిలదీశారు. తెలంగాణ వాదాన్ని అడ్డం పెట్టుకుని కల్వకుంట్ల కుటుంబం అధికారంలోకి వచ్చిందని అన్నారు. రాజకీయ కక్ష సాధింపు ఆరోపణలకు తావు ఇవ్వకూడదనే కాళేశ్వరం కేసును సిబిఐ మా ప్రభుత్వం ఇచ్చిందని చెప్పారు. కాళేశ్వరం పైన కాంగ్రెస్ చెపుతున్న మాటలు నిజమేనని కవిత స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన నిలబడి అవినీతి అక్రమాలపైన దర్యాప్తునకు జరిపిస్తున్నారు.

## బతుకమ్మ పండుగను కాపాడుదాం

### మహిళా శిశు సంక్షేమ మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా తెలియచేసేలా బతుకమ్మ పండుగను అద్భుతంగా కాపాడుకుందామని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. తెలంగాణలో అత్యంత ప్రఖ్యాతి గాంచి, ప్రతి ఇంట్లో ఆడుకునే బతుకమ్మ పండుగను ఘనంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో ఆట పాటలతో జరుపుకునే గొప్ప పండుగ మన బతుకమ్మన్నారు. అత్యంత ప్రాచీనమైన ఈ పండుగ పువ్వులనే కాదు, చెరువులను కూడా పూజించే పండుగని వివరించారు. చెరువు కట్టల మీద ఆట పాటలతో ఆడబిడ్డలు ఆడి పాడే పెద్దల పండుగ అన్నారు. బతుకమ్మ తోనే దసరా మొదలు అవుతోందని, ప్రభుత్వపరంగా కార్యక్రమాలు తీసుకోవడం హర్షిందగ్గ విషనయమని వెల్లడించారు. మన తంగేడు పూలు, కట్ల పూలు, గునుగు పూలు గుమ్మడి పూవు విశిష్టతను తెలియజేసే విధంగా బతుకమ్మ ఉన్నది అందరం అలిసి ఈ పండుగలను కాపాడుకుందామని పేర్కొన్నారు.

## సింగరేణి డైరెక్టర్‌గా తిరుమల బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) గా నియమితులైన మోకాళ్ల తిరుమలరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం ఆయన విధులను చేపట్టారు. తనపై నమ్మకం ఉంచి సంస్థలో ఉన్నత స్థానానికి ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి ఈ సందర్భంగా తిరుమలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంస్థ లక్ష్యాలకు కట్టుబడి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు తమ శాఖ సమర్థంగా పనిచేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతకు ముందు తిరుమలరావు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో ఇఅండ్ఎం విభాగం ఎంతో కీలమైందన్నారు. ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పూర్తి పని గంటలు యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలలో భాగంగా పెద్ద ఎత్తున సోలార్, థర్మల్ ప్రాజెక్టులతో పాటు, ఇతర రంగాల్లోకి విస్తరిస్తోందన్నారు. ఈ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు.

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలుగా 93 కెజిబివిలు

### వారికి జెఇఇ, నీట్, ఎప్ సెట్ కోచింగ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో(కెజిబివి) కొన్నింటిని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ లు(సివోఈ)గా కొనసాగించాలని పాఠశాల విద్యా శాఖ నిర్ణయించింది. రాష్ట్రంలో కొనసాగుతున్న 495 కెజిబివిల్లో 93 కెజిబివిలను సివోఈలుగా కొనసాగించనున్నారు. ఈ ఏడాది 2025-26 విద్యా సంవత్సరం నుంచే వీటిని అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. రాష్ట్రంలోని హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలు మినహా మిగిలిన 31 జిల్లాల్లో కొనసాగుతున్న కెజిబివిల్లో ప్రతి జిల్లాలో మూడింటిని ఎంపిక చేయనున్నారు. ఇలా ఎంపిక చేసిన 93 కెజిబివిల్లో విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణలను ఇవ్వనున్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లచే పెన్షన్ విద్రోహదినం

### పిఆర్‌టియు టిఎస్ మహాధర్నా

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** 2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకమైన ప్రభుత్వ ఉద్యోగులకి పాత పెన్షన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు సోమవారం(సెప్టెంబర్1) పెన్షన్ విద్రోహ దినంగా నిర్వహించారు. పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసిలు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఒక సంవత్సరం లోపు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసి హైదరాబాద్‌లోని ఆర్‌టిసి కళాభవన్‌లో పాత పెన్షన్ సాధన పోరాట సభను నిర్వహించింది. సభలో సంవత్సరంలో సిపిఎస్ రద్దు చేయాలని జేఏసి ఏకవాక్యతీర్మానం చేసింది. లేకపోతే ఉద్యమం తప్పదని జేఏసి హెచ్చరించింది. జేఏసి ఛైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాస్. 207 సంఘాల జేఏసి అధ్వర్యంలో పోరాటం తప్పదని హెచ్చరించారు. సిపిఎస్ విధానం ప్రవేశపెట్టి 20 ఏళ్ళు అవుతున్న మా పెన్షన్‌లో ఏ ఒక్క ఉద్యోగి కుటుంబం వారికి భద్రత భరోసా కల్పించబడలేదని జేఏసి నేతలు అన్నారు.

# ఐసెట్ మొదటి విడతలో 27,104 సీట్ల కేటాయింపు

### ఎంబిఎలో 22,762.. ఎంసిఎలో 4,342 సీట్లు

### 5లోగా ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్ట్ చేయాలి

### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఎంబిఎ, ఎంసిఎ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఐ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం కన్వీనర్ సీట్లలో 27,104 సీట్లను మొదటి విడతలో కేటాయించారు. సీట్లు పొందిన వారు ఈ నెల 5లోగా ఫీజు చెల్లించి, సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 75 కాలేజీల్లో 100 శాతం సీట్లను కేటాయించారు. ఐ సెట్-2025లో 58,985 మంది అర్హత సాధించారు. వారిలో 30,269 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యారు. వారిలో 29,466 మంది 4,46,142 వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. రాష్ట్రంలో 279 కాలేజీల్లో 34,778 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. అందులో 27,904 ఎంబిఎ సీట్లు కాగా.. 6874 ఎంసిఎ సీట్లు ఉన్నాయి.

వాటిలో మొదటి విడతలో ఎంబిఎలో 22,762 సీట్లను కేటా యించగా.. ఎంసిఎలో 4342 సీట్లను కేటాయించారు. ఎంబిఎలో 5142 సీట్లు, ఎంసిఎలో 2532 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 77.9 శాతం సీట్లను కేటాయించారు.

ఈడబ్ల్యూఎస్ కోటాలో 812 సీట్లను కేటాయించారు. సీట్లు పొందిన వారు ఈ నెల 5లోగా ట్యూషన్ ఫీజు చెల్లించి, సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 15, 16 తేదిల్లో కాలేజీల్లో చేరాలని కమిషనర్ సూచించారు. ఎంబిఎలో 20 యూనివర్సిటీ కాలేజీల్లో 1555 సీట్లు ఉండగా 1443 (92.8శాతం) కేటాయించారు. ఒక గవర్నమెంట్ కాలేజీలో 65 సీట్లు ఉండగా.. 60 సీట్లను(92.3శాతం) కేటాయించారు. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 181 సీట్లు ఉండగా వాటిలో 174(96.1శాతం) సీట్లు కేటాయించారు. 245 ప్రైవేటు కాలేజీల్లో 26,103 సీట్లకి 21,085(80.8శాతం) సీట్లను కేటాయించారు. ఎంసిఎలో 17 యూనివర్సిటీ కాలేజీల్లో 1104 సీట్లు ఉండగా వాటిలో 894(81శాతం) సీట్లను కేటాయించారు. 60 ప్రైవేటు కాలేజీల్లో 5770 సీట్లు ఉంటే వాటిలో 3448(59.8శాతం) సీట్లను కేటాయించారు. ఎంబిఎలో 268 కాలేజీల్లో 27,904 సీట్లలో 22,762 (81.6 శాతం) సీట్లను కేటాయించారు. ఎంసిఎలో 77 కాలేజీల్లో 6874 సీట్లు ఉంటే వాటిలో 4342(63.2శాతం) సీట్లను కేటాయించారు.

# నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి

### రాష్ట్రంలో వైద్య విద్యార్థుల స్థానికతపై సుప్రీంతీర్పు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** వైద్య విద్యలో చేరడం కోసం స్థానికత అంశంపై సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. ఇందుకు సంబంధించిన తుదితీర్పును దేశ అత్యున్నత న్యాయస్థానం సోమవారం ప్రకటించింది. తెలంగాణలో వైద్యవిద్య అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు సంబంధించి .. రాష్ట్రంలో నాలుగేళ్లపాటు చదివిన వారికే స్థానిక హోదా కల్పించాలన్న ప్రభుత్వ నిబంధనను సుప్రీంకోర్టు సమర్థించింది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో జారీచేసిన జిఒ సరైనదేనని స్పష్టం చేస్తూ, దీనిపై భిన్నాభిప్రాయంతో ఉన్న హైకోర్టు తీర్పులను పక్కన పెట్టింది. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల్లో ప్రవేశం పొందాలంటే విద్యార్థులు తప్పనిసరిగా 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలోనే చదివి ఉండాలనే నిబంధనను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ జీవోను సవాల్ చేస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి, ఆ తర్వాత డివిజన్ బెంచ్ ప్రభుత్వ నిబంధనకు వ్యతిరేకంగా తీర్పులిచ్చాయి. హైకోర్టు తీర్పులను సవాల్‌చేస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వ వాదనలతో ఏకీభవించింది. స్థానిక విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన సరైనదేనని అభిప్రాయపడింది. ఈ క్రమంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులను రద్దు చేస్తూ, ప్రభుత్వ జీవోను సమర్థిస్తూ సోమవారం తుదితీర్పును వెలువరించింది.

# సామాజిక న్యాయం బిజెపితోనే సాధ్యం

### పార్టీలో చేరిన డా. వకుళాభరణం కృష్ణమోహన్



సోమవారం బిజెపిలో వకుళాభరణం కృష్ణమోహన్ చేరిన సందర్భంగా మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** బిసి కమిషన్ చైర్మన్‌గా సేవలందించిన డా. వకుళాభరణం కృష్ణమోహన్ బిజెపిలో చేరారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాల యంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్ చందర్ రావు పార్టీ కండువా కప్పి స్వాగతించి, ప్రాథమిక సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రామరావ్ పాటిల్, డా. పాల్వాయి హరీష్ బాబు, సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎంపి సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎంబిసి మాజీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వకులాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ బిసిలకు నిజమైన న్యాయం చేయగల పార్టీ బిజెపి మాత్రమేనని అన్నారు. తెలంగాణ లో బిసి రిజర్వేషన్లను మతపరమైన ముస్లిం రిజర్వేష న్లుగా మార్చే రేవంత్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకునేది బిజెపి మాత్రమే. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి అధికారికంగా జనగణనతో పాటు కులగణన చేపట్టబోతున్న ఏకైక పార్టీ అన్నారు. నిజమైన సామాజిక న్యాయానికి పునాదులు వేస్తున్న బిజెపిలో చేరడం ప్రజలకు నిజాయితీతో సేవ చేసే అవకాశం వస్తుందనే నా విశ్వాసం అని తెలంగాణ బిసి కమిషన్ మాజీ చైర్మన్ కృష్ణమోహన్‌రావు అన్నారు.

# అవినీతి అధికారులపై ఎసిబి పంజా

### 8 నెలల్లో 179 కేసుల నమోదు, 181 మంది అరెస్టు


### రూ.44.30 కోట్ల ఆస్తులు, 33.12 లక్షల నగదు జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతి అధికారులపై ఎసిబి దాడుల పరంపర కొనసాగుతూనే వుంది. ఈ ఏడాది జనవరి నె ల నుంచి ఆగస్టు వరకు ఎనిమిది నెలల్లో మొత్తం మీద 179 కేసులు నమోదు చేయగా ఇందులో 181 మందిని అరెస్టు చేశారు. వీరిలో 167 మంది సర్కారు ఉద్యోగులు కాగా 14 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులున్నారు. మొత్తం కేసుల్లో 108 కేసులు లంచం తీసుకుంటూ పట్టుబడినవి కా గా ఎనిమిది కేసులు ఆదాయానికి మించి ఆస్తులకు సంబంధించినవి 18 కేసులు విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడినవి, ఈ సందర్భంగా అక్ర మార్కుల నుంచి 33.12 లక్షల రూపాయల నగదుతో పాటు 44.30 కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను ఎసిబి డిజి విజయ్ కుమార్ సోమ వారం మీడియాకు వెల్లడించారు. గత జనవరి నెల నుంచి ఆగస్టు నెలాఖరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 21 చోట్ల రవాణా శాఖ చెక్‌పోస్టులు, సబ్ రిజి స్ట్రార్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అక్రమాలు వెలుగు చూశాయి. ఎనిమిది నెలల వ్యవధిలో 14 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో పాటు 167 మంది అధికారులు పట్టుబడగా వీరిని రిమాండుకు త రలించారు. వీరి వద్ద నుంచి 33.12 లక్షల రూపాయల లచం డబ్బులను జప్తు చేశారు. ఇదే సమయంలో ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కే సులో అరెస్టయిన వారి నుంచి రూ.44.30 కోట్ల ఆస్తులను జప్తు చేశారు. కాగా గత ఆగస్టు నెలలో జరిగిన దాడుల్లో 31 కేసులు ఎసిబి నమోదు చేసింది. ఇందులో 15 ఘటనల్లో 18 మంది అధికారులతో పాటు నలుగురు అవుట్ సోర్సింగ్ సిబ్బంది లంచాలు తీసుకుంటూ దొరికిపోగా ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులు రెండు, రవాణా శాఖ చెక్‌పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నాలుగు చోట్ల తనిఖీలు జరిగాయి. మ రో ఏడు ఇతర కేసులు వున్నాయి. ఈ సందర్భంగా 2.82 లక్షల రూపాయల లంచం తాలూకు డబ్బులను జప్తు చేయగా అ క్రమార్కుల నుంచి 5.13 కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేశారు. కాగా ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు నెల వరకు 177 కేసులకు సంబంధించి తుది నివేదికను సర్కారుకు ఎసిబి పంపింది. ఆగస్టు నెలకు సంబంధంచి 25 కేసుల తుది నివేదికను సర్కారుకు ఎసిబి పంపింది. కాగా సర్కారీ విభాగాల్లో అవినీతి, అక్రమార్కులపై ఎలాంటి సమాచారం వున్నా టోల్ ఫ్రీ నంబర్ 1064 లేదా 9440446106కు ఫిర్యాదు చేయాలని ఎసిబి డిజి విజయ్ కుమార్ కోరారు.

# ఏడుకొండలస్వామికి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

### 23న అంకురార్పణ

### 24న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనం



**ప్రభాతవార్త ప్రతినిధి -తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మాత్రమే నిర్వహిస్తు న్నారు. ఏడు కొండల స్వామికి ప్రతిరోజూ అనేక రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్సరానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మ దేవుడే కలియుగానికి విచ్చేసి దేవదేవునికి ఉత్స వాలు నిర్వహిస్తా డని ప్రతీతి. భక్తులు కూడా లక్షలాదిమంది ఈ తొమ్మిదిరోజులు తిరుమలలోనే వుండి తమ ఇష్టదైవం వాహనసేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు. కన్యామాసం (భాద్రపదంలో) సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలు ఈనెల 24వ తేదీ నుండి అక్టోబర్ 2వతేద వరకు జరిపించేలా తిరు మల తిరుపతి దేవస్థానం పాలకమండలి, ఆగమసలహామండలి, అర్చకులు నిర్ణయిం చారు. సాలకట్ల బ్రహ్మోత్స వాలకు 23వతేదీ మంగళ వారం సాయంత్రం అంకు రార్పణం, 24న బుధవారం సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలకు శ్రీకారం చుడతారు.. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవు తుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు అరంభమవుతుంది.

తొలివాహనసేవగా 24వతేదీ రాత్రి పెద్దశేషవాహన సేవ, అదేరోజురాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. వాహన సేవల్లో తొలిరోజు రాత్రి పెద్దశేష వాహనం, ఐదవరోజు రాత్రి గరుడ వాహనం, 29న స్వర్ణరథం, అక్టోబర్ 2న చక్రస్నానం ప్రధాన ఘట్టాలు.

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 24బుధవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 25గురువారం | చిన్నశేషవాహనం | హంసవాహనం |
| 26శుక్రవారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 27 శనివారం | కల్పవృక్షవాహనం | సర్వభూపాలవాహనం |
| 28 ఆదివారం | మోహనీఅవతారం | గరుడవాహనం |
| 29సోమవారం | హనుమంతవాహనం, | స్వర్ణరథం (సాయంత్రం) గజవాహనం |
| 30మంగళవారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభవాహనం |
| అక్టోబరు1 బుధవారం | రథోత్స వం | అశ్వవాహనం |
| 2 గురువారం | పల్లకీఉత్స వం, | చక్రస్నానం ధ్వజావరోహణం |


BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, అయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(08-10-25) అప్పాపేట్ లింగలా X రోడ్ I; PJH2SGL13181364, 13254256, 13255072. అదిలాబాద్ ద్వారకా నగర్ I: PEK4SGL13081156, 13270083, 13292163. ఆర్మూర్ జీఎల్; PB56SGL12930511, 13078348, 13166997, 13250142, 13269394, 13290143. బాన్సువాడ కామారెడ్డి జీఎల్; PCV9SGL13013859, 13084602. భద్రాచలం ఆర్‌టిసి బస్ స్టాండ్; PEK5SGL12394977, 12819088, 13357082. భోధన్ నాందేడ్ మెయిన్ రోడ్ జీఎల్: PEJ7SGL12851553, 13031311, 13343949. సూర్యాపేట్ గాంధీ విగ్రహం I; PJG4SGL12853255, 12896453, 12935234, 12943418, 12933475, 12953589, 12977157, 12972630, 13015411, 13066505, 13077036, 13101187, 13100282, 13117410, 13138516, 13161371, 13189660, 13181416, 13201575, 13249528, 13298987, 13288041, 13313389, 13397568, 13387586, 13397610. (09-10-25) భోంగిర్ హైదరాబాద్ రోడ్ జీఎల్; PCW1SGL12892787, 12993782, 13082737, 13168378, 13358223. భూపాలపల్లి జయశంకర్ విగ్రహం జీఎల్; PCW2SGL12938892, 13038269, 13138140, 13139116, 13277099, 13289187, 13292052, 13325004. గద్వాల్ రాజీవ్ మార్గ్ జీఎల్; PCW4SGL12849462, 12971974, 12978752, 13029260, 13077253, 13083281, 13146665, 13160889, 13190525, 13204023, 13268793, 13325984, 13338292, 13338295, 13388902. గజ్వేల్ పిడ్చేడ్ జీఎల్; PEJ6SGL12872655, 12871861, 12905021, 13016938, 13007323, 13064151, 13062212, 13164523, 13227587, 13321941, 13345742. గోదావరిఖని కల్యాణ్ నగర్ జీఎల్; PEK6SGL12862536, 13292137. హాలియా దేవరకొండ మెయిన్ రోడ్ I; PGC7SGL12857136, 12893184, 13083869, 13182496, 13237169. హుస్నాబాద్ అక్కన్నపేట్ చౌరస్తా జీఎల్; PCW5SGL12897661, 13088852, 13088103, 13102883, 13166683, 13207299, 13292319, 13337832, 13345442, 13372487. (10-10-25): హుజూరాబాద్ వరంగల్ రోడ్ I; PJH1SGL13320238. ఇబ్రాహింపట్నం వీజీఎల్; P19WSGL12743291, 12933330, 13093511, 13141957, 13179311, 13187071, 13326154, 13356723. కాగజ్‌నగర్ పటేల్ రోడ్ జీఎల్; PGM7SGL12929857, 12970593, 13009059, 13015806, 13037719, 13106370, 13125018, 13160787, 13157069, 13208310, 13228015, 13224230, 13227482, 13252695, 13293073, 13296332, 13296066, 13340762, 13393416. కామారెడ్డి జీఎల్; P86QSGL12862989, 12934175, 12951436, 12958350, 12960003, 12956406, 12974057, 13013979, 13060090, 13068648, 13080353, 13118279, 13229030, 13271529, 13299991, 13293805, 13314850, 13359772. కరీంనగర్ జీఎస్ టవర్స్ జీఎల్; PCW8SGL12912343, 12998494, 13161729, 13184877, 13255982, 13253509, 13310527. ఖమ్మం జీఎల్; PB54SGL12859886, 12874080, 12939248, 12951835, 12973900, 12979794, 13007971, 13029406, 13058912, 13086960, 13117195, 13167900, 13227936, 13252952, 13294191, 13319842, 13318716, 13344203. తాండూర్ ఇందిరా చౌక్ జీఎల్; PDA6SGL13395330. (13-10-25) ఖమ్మం జమ్మిబండ రోడ్ జీఎల్; PGG1SGL12852379, 12858563, 12877397, 12879998, 12870578, 12908337, 13007804, 13033896, 13103750, 13124638, 13166008, 13179270, 13204186, 13201060, 13205696, 13255635, 13342519, 13339310. కొండ మల్లెపల్లి సాగర్ రోడ్ I; PJV4SGL12854900, 12909509, 13125458, 13234531. కోరుట్ల వీజీఎల్; PV44SGL13164674. కొత్తగూడెమ్ మధుర బస్తి జీఎల్; PEJ5SGL12430726, 12454097, 12998983, 13100825, 13157260, 13187625. మంచెరియాల్ హైదరాబాద్ రోడ్ I; PCW9SGL13075061. మనుగూరు అశోక్ నగర్ జీఎల్; PCX1SGL12939289, 13121880. మెదక్ టిఎల్ బ్రాంహ్మణ్ స్ట్రీట్ జీఎల్; PCX2SGL12971179, 13159614, 13231994. (14-10-25) మెట్‌పల్లి మైన్ రోడ్ జీఎల్; PEF7SGL13223678, 13375675, 13375360. మిర్యాలగూడ వీజీఎల్; P7B7SGL12850655, 12996960, 13018728, 13038869, 13035342, 13155539, 13181402, 13236830, 13270087, 13291562, 13336196, 13390877. ములుగు గాంధీ చౌక్ I; PJV5SGL12875521, 12935631, 12939253, 12956665, 12994857, 13035874, 13124599, 13139325, 13185629, 13314971. నాగర్‌కర్నూల్ వీజీఎల్; P21DSGL12852122, 13103135. నల్గొండ వీజీఎల్; P558SGL12888129, 12972150, 13056579, 13371591. నారాయణ్‌పేట్ సత్యారెడ్డి చౌరాస్తా I; PJH5SGL12930274, 12990683, 13204549, 13227827. (15-10-25) నర్సంపేట్ జయ్ శ్రీ థియేటర్ జీఎల్; PCX3SGL12935700, 12972603, 12970520, 13038089, 13058759, 13204074. నిర్మల్ గంగా కాంప్లెక్స్ జీఎల్; PCX4SGL12800860, 12909699, 12916760, 12935805, 12976147, 13025967, 13030281, 13099131, 13293568, 13342091, 13371056. నిజామాబాద్ జీఎల్; PB94SGL12974454, 13084905, 13094207, 13155308, 13186401. నిజామాబాద్ వినాయక నగర్ జీఎల్; PCX5SGL12856742, 12873316, 12891183, 13036242, 13057151, 13185916, 13259377, 13260100. పర్కల్ బస్ స్టాండ్ I; PJG8SGL12858919, 12873288, 12938225, 12952394, 12990950, 13010270, 13031426, 13028860, 13134767, 13214964, 13233676, 13274579, 13294612, 13321372, 13315500, 13344663. పటన్‌చెరు వీజీఎల్; PY29SGL12951794, 13009721, 13122286, 13116025, 13165649, 13289159. పెద్దపల్లె సుభాష్ నగర్ కమాన్ రోడ్ జీఎల్; PE03SGL12857503, 12855878, 12896263, 12938319, 12952936, 12957199, 12972380, 12976962, 12996251, 12997629, 12991259, 12993502, 13016756, 13007087, 13014370, 13031388, 13060870, 13062987, 13100504, 13095260, 13137318, 13185780, 13209865, 13228109, 13248522, 13247709, 13295825, 13298293, 13319476, 13321422, 13313875, 13394387. (16-10-25) సదాశివపేట్ రాచయ్య నగర్ జీఎల్; PCX6SGL13055848, 13204185, 13257395, 13250497. సహద్‌నగర్ వెంకటేశ్వర కాలోని జీఎల్; PCX7SGL12859637, 13117601, 13326988, 13325954, 13326437, 13325062, 13326301, 13325144, 13324490, 13326891, 13325962. సంగారెడ్డి వీజీఎల్; P4D3SGL12929668, 12992023, 12996318, 12988983, 13136707, 13185295, 13337842, 13394738. సత్తుపల్లి సూపర్‌మార్కెట్ జీఎల్; PCX8SGL12896283, 12978569, 12989752, 13034243, 13034437, 13027572, 13056112, 13060077, 13137957, 13138745, 13164691, 13182224, 13202385, 13240538, 13232055, 13233360, 13228990, 13249690, 13272703, 13321356, 13317409, 13337604, 13362290, 13354806, 13389994. శంషాబాద్ వీజీఎల్; PY30SGL12878682, 12909619, 12939682, 13065413, 13157329, 13180747, 13270016, 13338192, 13386093. సిద్దిపేట్ మెదక్ రోడ్ జీఎల్; PGM8SGL13246121, 13320065. సిర్సిల్లా మెయిన్ రోడ్ జీఎల్; PB66SGL13040251, 13120129, 13117910, 13224826, 13236523, 13336649. (17-10-25) తొర్రూర్ వరంగల్ రోడ్ I; PJH3SGL12953324, 13037990, 13066790, 13085589, 13251812, 13343135, 13376447. వనపర్తి రాజీవ్ చౌక్ జీఎల్; PCX9SGL12898390, 13273241, 13271679, 13289821, 13322566, 13316015, 13340832, 13393056. వరంగల్ జీఎల్; P04ISGL13296875. వరంగల్ జీఎల్ రెండు; PB55SGL13188561, 13278303, 13397073. వరంగల్ రెయు క్రాస్‌రోడ్ జీఎల్; PGP7SGL12854378, 12879004, 12869703, 13212471, 13338956. యెల్లందు మైన్ రోడ్ జీఎల్; PGC4SGL13147029, 13319166. జహీరాబాద్ ఆర్‌టిసి బస్ డిపో జీఎల్; PER4SGL12351595, 12512589, 12653057, 12762363, 12764097, 12798984, 12861374, 12941923, 13066482, 13082735, 13377923, 13375870.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణుకువతో మెలగాలి.

- ఎమర్సన్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి లక్షలాదికోట్ల రూపాయలు ఖర్చుచేశాం, చేస్తూనే ఉన్నాం.అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ అందరికీ ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై దాడులు కొనసాగుతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతికి ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అనితేడా లేకుండా అందరూ బలైపోతున్నారు.ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు, చికిత్సలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలోకొత్తకొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. ఏరోగం ఎవరిని కబళిస్తుందో చెప్పలేని వింత పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మొన్న చెన్నైలో 39యేళ్ల వైద్యనిపుణుడు ఆస్పత్రిలో రోగులను పరిశీలిస్తూ గుండెపోటుతో మరణించాడు.ఆయన గుండెకు సంబంధించిన వైద్యనిపుణుడే. అలాంటి రోగులకు సేవలు అందిస్తూనే ఆయనే కన్నుమూశారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో చోటు చేసుకుం టున్నాయి. కారణాలు ఎన్నో చెబుతున్నారు. మొన్నటివరకు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా బారినపడినవారు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఇవికాక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. గత రెండు నెలలుగా దేశంలో కొన్ని ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు కుంభవృష్టి, వరదలతో జనజీవనం అతలాకుతలం అవుతున్నది. వ్యాధులు విజృంభించిపోతున్నాయి. దోమలను నియంత్రించడం సాధ్యం కావడంలేదు. శ్రీకాకుళం, విజయనగరం తదితర జిల్లాల్లో వస్తున్న విషజ్వరాలు దోమల వల్లనే సోకుతున్నాయని చెబుతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తదితర రాష్ట్రాల నుంచి వస్తున్న దోమలను నియంత్రించలేకపోతున్నారు. వాటిపై పిచికారి చేస్తున్న మందులు అంతగా పనిచేయడం లేదని, ఆ దోమల్లో రెసిస్టెంట్స్ పెరిగిపోయిందని వైద్యవర్గాలే చెబుతున్నాయి. ఇక గతంలోవచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, చికెన్ గున్యా, అన్నింటికంటే మించి డెంగ్యూ ఇలా ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశా లున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లేకాదు,ఆయుర్వేద, హోమియో,తదితర అన్నిరంగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఈ విషయం ఇప్పుడు కొత్తగా చెప్పడంలేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ప్రజలకు వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు. రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్క రోజులోనో,వారంలోనో, నెల రోజుల్లోనో పెరిగేదికాదు.బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందించాలి.ఏ మేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్న వారు భారత్‌లో కోట్ల సంఖ్యలో ఉన్నారు.వారిలో రోగ నిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది.కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు, నీటి కాలుష్యాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వర్ష, చలికాలాలు వస్తున్నాయంటే ప్రజలు భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోవడంతో పాఠశాలలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితులు యేటా చూస్తూనే ఉన్నారు. ఎందరో అనారోగ్యానికి బలైపోతున్నారు. చలికాలంలో ఈ కాలుష్యాన్ని భరించలేక ఏకంగా నగరాన్ని వదిలి దూరప్రాంతాలకు వెళ్తున్న కుటుంబాలు ఇటీవల పెరిగిపోతున్నాయి. ఒక ఢిల్లీయే కాదు. భారతదేశంలో దాదాపు వంద నగరాలకుపైగా ఈ కాలుష్యపు కోరలో చిక్కుకొని అతలాకుతలం అవుతున్నాయి.కాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు.మరొకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది. ఇంకొకపక్క ధూమపానం కూడా ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. భారత్‌లో ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటు పడ్డారు. ఇందులో బీడిలు తాగేవారే ఎక్కువ. బీడిలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా ఈ బీడిలకు అలవాటుపడడం ఆందోళన కలిగిస్తున్నది. బీడి, చుట్టా, సిగరెటు, హుక్కా, రూపేరేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నిటికి మూలం పొగాకు. ప్రపంచవ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండోస్థానానికి చేరింది.ఇలాంటివెన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. రోగనిరోధక శక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలక పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.

అంధుని చేతికి ఆసరాగా ఊతకర్ర ఎంత అవసరమో, ఆపదలో ఉన్న వారికి ధైర్యం అంత అవసరం.



రామకృష్ణ పరమహంస

అధికారం ఉంటేనే గొప్పవారు కారు. దాన్ని వినియోగించే తీరును బట్టి గొప్పవారు అవుతారు.



ఆస్కార్‌వైల్డ్

# ప్రజావాక్కు



## పెరుగుతున్న సైబర్ నేరాలు

ఇటీవలి కాలంలో సాంకేతికత విస్తృతంగా అందుబాటులోకి రావడంతో స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్, డిజిటల్ చెల్లింపులు పెరిగినప్పటికీ, వాటితోపాటు సైబర్ నేరాలు కూడా ఆందోళనకర స్థాయికి చేరాయి. జాతీయ సగటు సైబర్ క్రైమ్ రేటు 4.8 శాతం కాగా, తెలంగాణలో ఇది 40.3 శాతానికి పెరిగి దేశంలో అగ్రస్థానంలో నిలవడం గంభీరమైన సమస్య. సైబర్ నేరాల ధోరణులు మరింత దారుణంగా మారాయి. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగి క్రిప్టో పెట్టుబడుల పేరుతో 2.8 కోట్లు కోల్పోవడం, కర్ణాటకలో రిటైర్డ్‌ఉద్యోగి 50లక్షలు దోచేయబడడం,ఢిల్లీలో విద్యార్థిని వ్యక్తిగత సమాచారం కోల్పోవడం వంటి సంఘటనలు దీనికి నిదర్శనాలు. బిఎస్ఎన్ఎల్ డేటా లీకులు మన సైబర్ భద్రతా లోపాలను బహిర్గతం చేశాయి.

- సి.సాయిరుత్విక్, శ్రీకాకుళం

## యూరియా కొరతతో ఇబ్బందులు

యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నది. ఎందుకు ఈ పరిస్థితి దాపురించింది. అంటే ప్రణాళిక లోపం అని చెప్పక తప్పదు. యూరియా స్టాక్ పాయింట్స్ నిర్మించుకుంటే ఆ సమస్య రాకపోయేది. వర్షాకాలంలో రైతులకు అవసరం అయిన వస్తువులలో యూరియా ఒకటి. మరి ఎందుకు అవసరానికి యూరియా లేకపోతే ఏమి లాభం అని రైతులు చెపుతున్న మాటలు విచారం కలిగిస్తున్నాయి. గత దశాబ్ద కాలంలో ఎన్నడూ ఈ పరిస్థితి దాపురించలేదు అని రైతులే చెపుతున్న పరిస్థితి ఉంది. ఇప్పటికైన ఒక ఐఏఎస్ సారథ్యంలో కమిటని ఏర్పాటుచేసి సమస్య పరిష్కారం చెయ్యాలి.

- భారత అవినాష్, జనగామ

## పెంచుడేనా తగ్గింపు లేదా?

దేశంలో నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు పెంచుడే గాని తగ్గింపు లేదు. సిలిండర్, పెట్రోల్, డీజిల్, బంగారం, కూరగాయలు, వస్తువులు, ఆహార పదార్థాలపై జీఎస్టీ, చార్జీలు, బ్యాంక్ రుణాల వడ్డీ రేట్లు ఒకటేమిటి అన్నీ పెరిగి సామాన్యుడు,మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడు తున్నారు. కావున ప్రభుత్వం ధరల నియంత్రణ మార్గం వెతకాలి. సామాన్యులకు ఊరట కల్పించాలి.

- డి.చాంద్ బాషా, కర్నూలు

## మోడీ చైనా పర్యటన

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, భారత్‌పై విధించిన 50 శాతం టారిఫ్‌లు మన దేశ ఆర్థికవ్యవస్థపై కొంత మేరకు ప్రతికూల ప్రభావం పడేది. కొంతమేరకు వాస్తవమే అయినా కూడా ఇలాంటి సంక్షోభ సమయంలోనే మన సత్తా ఏంటో చాటాలి. ముఖ్యంగా మనం అమెరికాకు ఎగుమతి చేసే వస్త్ర పరిశ్రమ, ఆక్వా పరిశ్రమలఎగుమతులను రీరూట్ చేసుకోవాలి. అమెరికా పొగరు అణచటానికి త్వరలో చైనాలో తీయంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకారం సదస్సు (ఎస్.సి.ఒ ) లో చైనా ప్రధాని జిన్‌పింగ్‌తో పాటు భారత ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో పాటు వర్తమాన దేశాలు పాల్గొంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ మోడీ చైనా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

-వెగ్గళం శ్రీనివాస్, హైదరాబాద్

## స్టడీ సర్కిల్ ఎంతో చేయూత

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలోని నిరుద్యోగ పట్టభద్రులు ఎందరో తెలివైన వారున్నారు. ఉన్నత స్థాయి ప్రవేశ పరీక్షలకు దూరంగా ఉన్న నగరాలలో కోచింగ్ కోసం, ప్రస్తుతం లక్షలో ఖర్చు భరించే స్తోమత లేదు. ఈ క్రమంలో అటువంటి కుటుంబాల పిల్లలకు ప్రభుత్వం నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్స్ ఎంతో చేయూత. వాటిని ఇంకా అభివృద్ధి చేయడం అవసరం. ఉత్తరాంధ్రకు ఉన్న సెంటర్‌ను బలోపేతం చేయుటకు అభ్యర్థులు విన్నపం ఇవ్వడం ఎంతో సమంజసం. రాష్ట్ర సంక్షేమ శాఖ వీటికి ప్రాధాన్యం ఇచ్చి ఔత్సాహిక విద్యార్థులకు మంచి ఆఫీసర్లుగా తీర్చి దిద్దగలడు. ఈ ఘనత ప్రభుత్వానికి సహాయం చేసే వ్యక్తులకు చెందుతుంది. కృషిని ప్రోత్సహించే ఆలోచనే ఉపాధిని సృష్టిస్తుంది.

-బొల్లోజు మేఘానాధం, విశాఖపట్నం

## లడ్డూను వేలం వేయొద్దు

ఈ మధ్యన అనేకులు గణేశ నవరాత్రులలో భాగంగా దేవునికి సమర్పించిన లడ్డూ ప్రసాదాన్ని బహిరంగంగా వేలం వేయటం వెనుక ఆధ్యాత్మిక అంశం కన్నా వ్యాపార, ప్రచార ధోరణి కనిపిస్తోంది. అసలు దేవుడి ప్రసాదాన్ని బహిరంగంగా వేలం వేయటం అన్నది ఎంతవరకు సబబు. లడ్డూను వేలంలో కొనుకున్న సదరు వ్యక్తి ఆ లడ్డూను తన మిత్ర పరివారానికి పంచుకుంటాడు తప్ప నిమజ్జనం రోజున దర్శించుకున్న భక్తుడికి అందకుండా పోతోంది. భక్తులకు పంచాలి.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆర్థిక అగ్నిపరీక్షలు ఎదుర్కొనక తప్పదు!

**చైనాతో సంబంధాలు ఇనుమడింప చేసుకోవటం కూడా కత్తిమీద సాము లాంటిదే. పాకిస్థాన్‌కు లాభం ఎల్లప్పుడూ చేకూర్చాలనే చైనా ఎత్తుగడను భారత దేశం నిజాయితీగా వ్యవహరిస్తూ ఎదుర్కోక తప్పదు.అదేవిధంగా అమెరికా దూరంగా జరగడంతో వచ్చే నష్టాన్ని పూడ్చుకోడానికి చైనాకు మరింత దగ్గరయినా ప్రమాదమేనని గత అనుభవాలు చెప్పకనే చెప్తున్నాయి. అందువల్లనే ప్రధాని మోడీ రష్యా, జపాన్‌లతోపాటు ఈస్ట్, వెస్ట్ ఆసియా దేశాలతో కూడా అన్నిరకాల సంబంధాలను మెరుగుపర్చే దిశలో అడుగులు వేస్తున్నారు. దేశ సరిహద్దుల చుట్టూ ఉన్న ఇరుగుపొరుగు దేశాలను కూడా మరింత స్నేహభావంతో చూడకతప్పదు. అమెరికన్ సుప్రీంకోర్టు తీర్పు,కాంగ్రెస్ విధానం, ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉంటే ట్రంప్ ప్రచండ వేగానికి కళ్లెం పడ్డట్లే.అంతర్జాతీయ వ్యవహారాలు ఒక పట్టున తేలేవికావు కానీ స్వలాభాపేక్ష లేని భారత్ విధానాలకు అంతిమంగా విలువలతోపాటు విజయం కూడా దక్కాలని ఆశించటం తప్పేమీ కాదు.**



రావులపాటి సీతారాం రావు

యుఎస్‌లోని కోర్టులు 'చెక్స్ అంటే బాలెన్సెస్' సూత్రాన్ని కచ్చితంగా పాటిస్తున్నాయని అక్కడి హైకోర్టు తీర్పు డొనాల్డ్ ట్రంప్ వివిధ దేశాల మీద విధించిన టారిఫ్ విషయంలో చెప్పకనే చెబుతున్నది.ప్రజాస్వామ్యం సక్రమ రీతిలో పాటించడానికి అధికారాలను లెజిస్లేచర్, జ్యుడిషియరీ, పాలనా వ్యవస్థ మధ్య విభజించి దేశాన్ని పాలించాలనేసూత్రాన్ని ఫెడరల్ వ్యవస్థలో తు.చతప్పకుండా పాటించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నందుకు, (అమెరికా అనుసరిస్తున్న విదేశాంగ విధానాలు ఏ విధంగా ఉన్నా) తప్పకుంగా భారత్ లాంటి దేశాలు గుర్తించాలి. సుంకాలు విధించడంలో అమెరికా ప్రసిడెంట్ తన పరధులు దాటారని కోర్టు స్పష్టపర్చిన నేపథ్యంలో, పై కోర్టులో ఈ విషయంలో అప్పీలు చేస్తున్నందువల్ల,తన నిర్ణయం యధావిధిగా పాటించకతప్పదు అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న ట్రంప్‌ను చూసి జాలిపడక తప్పదు. నాయకుడికి ప్రజలు విధానాల విషయంలో పట్టువిడుపులు ఉండక తప్పదని విజ్ఞులు చెబుతున్నా వినకుండా మొండిగా ఉన్న ట్రంప్‌ను అసమర్థ నాయకుడిగా వేలెత్తి భవిష్యత్తులో చూపిస్తుంది. ప్రధాని మోడీ దిగ్విజయంగా బలంగా ఉన్న చైనా, జపాన్, రష్యా దేశాలతో సంబంధాలు అనుకూల రీతిలో పునరుద్ధరించుకొనే ప్రయత్నాలను దేశవాసులు హర్షించకతప్పదు. మోడీ ప్రజానాయకుడిగా భేషజాలకుపోకుండా ఈ విషయాలలో అమోఘమైన ప్రజ్ఞాపాటవాలను వెలికితీయడం గమనార్హం. ఇప్పటి వరకూ ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్ విషయంలో భారత్, నిర్మాణాత్మక పరిణితిని ప్రదర్శించింది. యు.యస్. అధికారులు, పాలకులు రెచ్చగొట్టే విధంగా నప్రకటనలు చేస్తున్నప్పటికిని, తొణకని రీతిలో భారత్ తన సహజ రీతి నిబ్బరాన్ని ప్రదర్శిస్తూ టారిఫ్ విధానంలో దేశానికి మేలు చేకూర్చే విధంగా నిర్ణయాలు తీసుకోటానికి సిద్ధంగా ఉండటం విదేశాలు కూడా గమనించి, అదే రీతిలో తాము కూడా ట్రంప్‌కు లొంగకుండా నిర్ణయాలు తీసుకొనేందుకు సిద్ధంగా ఉండటం భారత్ స్థితిప్రజ్ఞతను గుర్తించినట్లయింది. అదే విధంగా అమెరికాలో ఇదివరకు తలపెట్టిన ఆర్థిక ఒడంబడికలను కాదనటం లేదు. ఇంకా అవి పరిగణనలోనే ఉన్నాయన్న అభిప్రాయాన్ని కలుగచేయడం వల్ల అమెరికా ఆ ట్రేడ్ డీల్‌ను ఏ విధంగా పరిష్కరించాలో తెలియక కుడితిలో పడ్డ ఎలుకలా కొట్టుమిట్టాడుతున్నది. 25 శాతం పెనాల్టీని సుంకాలపై విధించినా, ట్రేడ్ డీల్‌ను అధికారికంగా భారత్ కాదనకుండా ప్రాప్తకాలజ్ఞతను ప్రదర్శిస్తున్నది. ఒక విధంగా రానున్న కాలంలో భారత్‌ను ఆర్థికంగా నష్టపరిచేట్లు ఉన్నా, ఆచరణాత్మక విధానాలు పరిగణనలోకి తీసుకుంటూ నష్టం కలగకుండా ఏ విధంగా ఈ టారిఫ్ సమస్యను అధిగమించాలో నిగూఢంగా అనేక ప్రతిపాదనలను ఆలోచిస్తున్నది. ఆ క్రమంలోనే చైనా,రష్యా, జపాన్‌లతో ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మెరుగుపర్చుకొనేందుకు ఆ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నది. టారిఫ్‌ల రూపంలో నష్టపోయే వ్యాపార సంస్థలను భారత ప్రభుత్వం నిరుత్సాహపర్చకుండా ప్రభుత్వం తలపెట్టున్న విధానాలు నష్టాలు లేకుండా, మేలు చేకూరుస్తాయన్న ఆశావహ దృక్పథాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తుండడం విశేషం.




డొనాల్డ్ ట్రంప్‌ను ఫెడరల్ అప్పీల్స్ కోర్టు ప్రసిడెంట్‌కు అడ్డగోలుగా అపరిమితమైన టారిఫ్‌లు ప్రతిదేశం మీద విధించే న్యాయసమ్మతమైన హక్కు లేదని చెప్పటం, టారిఫ్ విధింపబడ్డ దేశాలకు ఒక విధంగా ఊరట లభించే విషయమే! ప్రసిడెంట్‌కు ఉన్న అత్యవసర అధికారాలను అతిక్రమించటమే ఈ విధమైన టారిఫ్‌లు విధించటాన్ని కాంగ్రెసు ఒప్పుకుంటుందని మేము భావించటం లేదు అని ఫెడరల్ కోర్టు ఇచ్చిన రూలింగ్‌లో చెప్పటం గమనార్హం! పదకొండు మందితో కూడిన ఫెడరల్ కోర్టు బెంచి 7-4 తేడాతో ఈ తీర్పు ఇవ్వటం జరిగింది. అయితే మిడ్ అక్టోబర్ వరకూ ప్రసిడెంట్ సుప్రీం కోర్టుకు అప్పీలుకు వెళ్లేంతవరకూ ఈ సుంకాల చెల్లింపు విధానం ఆచరణలో ఉంటుందని భావించవచ్చు. సుప్రీం ఈ జడ్జిమెంట్‌ను అంగీకరిస్తే అమెరికా పూర్తిగా నాశనం అవుతుందని ట్రంప్ భావిస్తూ సుప్రీంకోర్టు తన విధానాలనే ఒప్పుకొనే తీర్పు వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఏదిఏమైతేనేం ఈ గడ్డు సమస్యను భారత్ ఏ విధంగా ఎదుర్కొంటుందో అని దేశంలోనూ, బయటా చర్చనీయాంశంగా మారింది.ప్రధానిమోడీ నిజానికి డొనాల్డ్ ట్రంప్‌తో అంతకు మునుపు టర్మ్‌లోచాలా ఆత్మీయంగా వ్యవహరించారు. వారిద్దరి వ్యక్తిగత సంబంధాలు ఇతర దేశాలు అసూయ చెందే విధంగా ఉండేవి. రెండవసారి ట్రంప్ ప్రసిడెంట్‌గా కావాలని ప్రధాని మోడీతోపాటు భారతీయులు అందరూ అభిలషించారు. వైస్‌ప్రసిడెంట్‌గా తెలుగు వనిత ఉషా చిలుకూరిని చేసుకున్న జె.డి వాన్స్ ఎంపిక కావటంతో తెలుగు వారికి ట్రంప్ మరింత దగ్గరయ్యారు. అందుకనే తెలుగువారే కాకుండా అమెరికాలో ఉన్న ఎక్కువ మంది భారతీయులు ప్రసిడెంట్‌గా ట్రంప్ కావాలని కోరుకోవటంతోపాటు అనేక రకాలుగా ఆయనఎన్నికలో సహాయపడ్డారని చెప్తారు. ఎన్నికల తర్వాత కారణాలు ఏవైనా ట్రంప్ కావాలనే భారత్‌ను చిన్నచూపు చూస్తున్నారని ఒక విధంగా మోడీని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారని దౌత్యవర్గాలు భావిస్తున్నాయి. ఈ సుంకాల విధింపును తట్టుకొని దేశ ఆర్థిక విధానాలను, వాణిజ్యపరంగా లాభాలు తగ్గకుండా ఏవిధంగా తీర్చిదిద్దాలో అని భారత్ నిర్మాణాత్మకంగా ఆచరణాత్మకంగా తొణక్కుండా వ్యవహరిస్తున్నది. మన దేశ ఎగుమతులు దేశ జిడిపి 1బై5 భాగాన్ని పూరిస్తాయి. యు.యస్ ఎగుమతులు కూడా దాదాపు ఆ విధంగానే ఉండొచ్చు. అందువల్లే భారత్ 40 శాతం ఎగుమతులపై (యు.యస్‌కు చేసేవి) 50శాతం టారిఫ్‌ప్రభావం పడకపోవచ్చు. కొన్ని విధానాల్లో మాత్రం వాణిజ్యపరంగా ఘోరమైన ప్రభావం ఉండక తప్పదు. మైక్రో ఎకనామిక్ ప్రభావం పరిమితంగానే ఉంటుందని ఆర్థిక నిపుణుల అంచనా. అందువల్లే భారత్ చైనాతో రష్యాతో ఆర్థికపరంగాకూడా సంబంధాలు పెంచుకోవడం ఈ పరిస్థితులలో అవసరంగా కనపడుతున్నది. చైనా లాంటి దేశాలకు దగ్గరవటంతోపాటు జిఎస్టీ రేట్స్‌లో మార్పులు చేసి అంతర్గత వాడకాలను అదుపు చేసుకోవటం వల్ల భారీ నష్టాలను చాలావరకు పూడ్చుకొనే అవకాశం ఉంది. చైనాతో సంబంధాలు ఇనుమడింప చేసుకోవటం కూడా కత్తిమీద సాము లాంటిదే. పాకిస్థాన్‌కు లాభం ఎల్లప్పుడూ చేకూర్చాలనే చైనా ఎత్తుగడను భారత దేశం నిజాయితీగా వ్యవహరిస్తూ ఎదుర్కోక తప్పదు. అదే విధంగా అమెరికా దూరంగా జరగడంతో వచ్చే నష్టాన్ని పూడ్చుకోడానికి చైనాకు మరింత దగ్గరయినా ప్రమాదమేనని గత అనుభవాలు చెప్పకనే చెప్తున్నాయి.అందువల్లనే ప్రధాని మోడీ రష్యా, జపాన్‌లతోపాటు ఈస్ట్, వెస్ట్ ఆసియా దేశాలతో కూడా అన్ని రకాల సంబంధాలను మెరుగుపర్చే దిశలో అడుగులు వేస్తున్నారు. దేశ సరిహద్దుల చుట్టూ ఉన్న ఇరుగుపొరుగు దేశాలను కూడా మరింత స్నేహభావంతో చూడక తప్పదు. అమెరికన్ సుప్రీంకోర్టు తీర్పు, కాంగ్రెస్ విధానం, ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉంటే ట్రంప్ ప్రచండ వేగానికి కళ్లెం పడ్డట్లే. అంతర్జాతీయ వ్యవహారాలు ఒక పట్టున తేలేవి కావు కానీ స్వలాభాపేక్ష లేని భారత్ విధానాలకు అంతిమంగా విలువలతోపాటు విజయం కూడా దక్కాలని ఆశించటం తప్పేమీ కాదు. ●

# గాజాలో మానవతా సంక్షోభం

సి.హెచ్. ప్రతాప్

గాజాపై ఇజ్రాయెల్ దాడులు మొదలై 22 నెలలు పూర్తవుతున్నాయి.హమాస్‌ను శిక్షించాలనే ఉద్దేశంతో ప్రారంభమైన ఈ యుద్ధం, కాలక్రమేణా మానవతా విలువలను పూర్తిగా చిదిమేసింది. లక్ష్యం ఎప్పటికి నెరవేరుతుందో తెలియదు, కానీ గాజా ప్రజలు ఎదుర్కొంటున్న దుస్థితిమాత్రం ప్రతిరోజూ మరింత విషాదంగా మారుతోంది. రెండు మిలియన్లకు పైగా ప్రజలు ఆహార కొరత, నీటి దుర్భిక్షం, వైద్య సదుపాయాల లేమితో జీవనపోరాటం చేస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం ఇప్పటివరకు 69,000 మందికి పైగా మృతి చెందగా, 1,20,000 మందికి పైగా గాయపడ్డారు. మరణించిన వారిలో మహిళలు, చిన్నపిల్లలు అధిక సంఖ్యలో ఉన్నారు. గాజాలోని 85 ప్రజలు (దాదాపు 1.9 మిలియన్లు) నిరాశ్రయులై శిబిరాలలో జీవిస్తున్నారు. నగరాలు బూడిద కుప్పలుగా మారి, శిథిలాల మధ్య చిన్నారులు, వృద్ధులు తలదాచుకునే స్థితికి చేరుకున్నారు. ఆహార సరఫరా దాదాపు పూర్తిగా నిలిచిపోయింది. వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ సంస్థ అంచనాల ప్రకారం, 95శాతం ప్రజలు ఆహార భద్రతలేకుండా ఆకలితో అలమటిస్తున్నారు. తల్లులు తమ శిశువులకు పాలివ్వలేని స్థితిలో, ఉప్పు కలిపిన నీరు ఇచ్చే దృశ్యాలు హృదయాలను కలచివేస్తున్నాయి. ప్రపంచఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, గాజాలోని 70 ఆసుపత్రులు, 65 క్లినిక్స్ పనిచేయలేని స్థితిలో ఉన్నాయి. ఇది కేవలం యుద్ధపు నష్టం కాదు పౌరజీవితంపై మోపబడిన ఉద్దేశపూర్వక శిక్షగా కనిపిస్తోంది. అంతర్జాతీయ చట్టాలప్రకారం, యుద్ధంలో పౌరులను, ముఖ్యంగా మహిళలు, పిల్లలను రక్షించడం తప్పనిసరి. కానీ గాజా పరిస్థితి చూస్తే ఈ నిబంధనలు పూర్తిగా పక్కన పడిపోయాయి. మౌలిక సదుపాయాల ధ్వంసం, వైద్య సహాయం అడ్డుకోవడం, ఆహారాన్ని ఆయుధంలా వినియోగించడం మొదలైనవి ఇవి మానవ హక్కుల ఘోర ఉల్లంఘనలు. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ , వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ పునరావృతంగా మానవతా మార్గాలను తెరవాలని విజ్ఞప్తి చేస్తున్నా, ఇవి కార్యరూపం దాల్చడం లేదు. శాంతి చర్చలు ప్రయత్నమైనా, పరస్పర అనుమానం, ఆరోపణలు, భద్రతా హామీల లోపం సమస్య పరిష్కారాన్ని దూరం చేస్తున్నాయి. ప్రపంచ సమాజం తరచూ ఖండన ప్రకటనలు చేస్తోంది. కానీ ఖండనలతో ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నం అందదు. ఈ దుస్థితిని ముగించాలంటే, యుద్ధాన్ని తక్షణమే నిలిపివేసి మానవతా సహాయమార్గాలను నిర్బంధ రీతిలో తెరవాలి. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థి శిబిరాలను సురక్షిత ప్రాంతాలుగా గుర్తించి, దాడులను పూర్తిగానిషేధించాలి.ఇది కేవలం రాజకీయ లేదా మతపరమైన వివాదం కాదు ఇది మానవత్వానికి ఒక పరీక్ష. ఆకలితో విలవిలలాడుతున్న పిల్లల ముఖాలను చూసి మౌనంగా ఉండటం మన నాగరికతపై మచ్చ వేసే చర్య. ఎవరు సరిగా ఉన్నారు, ఎవరు తప్పు చేశారు అనే తర్కం తరువాత జరగవచ్చు. కానీ ముందుగా జీవించే హక్కు కల్పించడం అత్యవసరం. గాజాలో ఆకలి కేకలు ఆగాలంటే, ప్రపంచ దేశాలు మాటలకే పరిమితం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఈ కాలం, చరిత్రలో మానవ హృదయం విఫలమైన నల్లపుటగా నిలుస్తుంది. రాబోయే తరాలు గాజా బాధను మన నిర్లక్ష్యానికి నిదర్శనంగా గుర్తుంచుకుంటాయి. ●

# మరువలేని నేత.. జన హృదయ విజేత

చంద్రశేఖర్ రావు

దశాబ్దాలు, శతాబ్దాలు గడిచినా చెరగని, చెదరని కీర్తి సముపార్జించి మరణాంతరం కూడా మన ముందు మంచి పనుల రూపంలో సజీవులైన ధన్యజీవులు ఎందరో ఉన్నారు. అరుదైన ఈ అవకాశం అందరికి దక్కదు. కీర్తిశేషులు రాజశేఖర్‌రెడ్డి మరణించి ఒకటిన్నర దశాబ్దం అవుతున్నా నేటికీ పేద ప్రజలు మరిచిపోలేకపోతున్నారంటే ఆ జాబితాలో ఆయన కూడా చేరిపోయారనే అభిప్రాయం కలుగుతుంది. కుటుంబ పరంగా, పార్టీ పరంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో వర్ధంతులు, జయంతులు జరగడం సహజమే. ఎన్నో జరుగుతున్నాయి, చూస్తున్నాం. కానీ వైఎస్ఆర్ చనిపోయి పదిహేనేళ్లు పూర్తయినా ప్రజలు మరిచిపోలేకపోతున్నారనే విషయం విస్మరించలేం. కుటుంబ సభ్యులు చనిపోతేనే ఏమిచ్చిపోయారు వెక్కివెక్కి ఏడ్వడానికి అనుకునే రోజులు. భౌతిక కాయం అక్కడ ఉండగానే ఆస్తికోసం, వాటాల కోసం కొట్లాడుకునే దౌర్భాగ్యపు రోజులు. ఈ రోజు చనిపోతే మరుసటి రోజుకు మరిచిపోయే ఈ దురదృష్టపు రోజుల్లో ప్రజలు వైఎస్ఆర్‌ను ఇంతగా గుర్తుపెట్టుకున్నారంటే ఆయన లోటును పూడ్చలేదని బాధపడుతున్నారంటే ముఖ్యమంత్రిగా ఆరేళ్లలో ఆయన అందించిన సేవలు కారణమనేది కాదనలేని వాస్తవం. ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు ఆయనను ప్రజలకు అంతగా సన్నిహితం చేశాయి. మూడు దశాబ్దాలకు పైగా ఆయన రాజకీయ జీవితం ఒక ఎత్తైతే ఆరేళ్ల ముఖ్యమంత్రిత్వం మరొక ఎత్తు. అధిష్టానం అడుగులకు మడుగులొత్తి మెప్పు పొంది ఢిల్లీ నుంచి దిగుమతి అయిన ముఖ్యమంత్రి కాదు ఆయన. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడుదుడుకులు, చీకటి వెలుగులు, విషాద వియోగాలు చవిచూశారు. ఆ స్థాయికి ఎదగడం వెనుక ఎంతో సుదీర్ఘ పోరాటంఉంది. మరెంతో చరిత్ర ఉంది. వీటన్నింటిని మించిన శ్రమ ఉంది. యమునికి, శివునికి వెరవని ధీరత్వం ఉంది. గుల్బర్గా మెడికల్ కాలేజీలో చదువుతున్నప్పుడే కాలేజీ విద్యార్థి సంఘంలో పోటీ చేసి గెలుపు పొంది రాజకీయాల పట్ల ఆసక్తి కనబరిచారు. డాక్టరుగా పులివెందులలో కొంత కాలం వైద్య సేవలు అందించినా అందులో ఇమడలేకపోయారు. 1978లో పులివెందులలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆరుసార్లు పులివెందుల నుండి శాసనసభకు, నాలుగుసార్లు కడప నుండి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. జీవితంలో ఓటమి అనేదే ఎరుగని నాయకుడాయన. ఎందుకో ఏమో కానీ ఇన్నిసార్లు ఎన్నికైనా, ప్రజా మద్దతు ఎంత ఉన్నా, ఎన్ని అవకాశాలు వచ్చినా అధిష్టానం పక్కకు పెట్టింది. అసమ్మతివాది అనే నిందను భరించారు. ఇందుకు కారణం ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌ను అభిమానించే వారి కంటే అసూయపడేవారే ఎక్కువ అనిచెప్పొచ్చు.మంత్రిత్వం, పదవులు,తమకు ఇచ్చినా, ఇవ్వకపోయినా వైఎస్సార్‌కు మాత్రం ఇవ్వొద్దని హస్తినకు చేరి అధిష్టానం చెవిలో ఇల్లు కట్టుకొని చెప్పేవారు.అందుకే 2004 వరకు ఎమ్మెల్యేగా, ఎంపిగా ఎంతో అనుభవం ఉన్నా ఒక్క అంజయ్య మంత్రివర్గంలో కొద్ది కాలం తప్ప మంత్రి అయ్యే అవకాశం దక్కలేదు. 2004లో పాదయాత్ర ఆయన రాజకీయ జీవితాన్నిమలుపు తిప్పించింది. చేవేళ్ల నుంచి శ్రీకాకుళం వరకు దాదాపు పద్నాలుగు వందల కిలోమీటర్లకు పైగా ఎర్రటి ఎండలో ఆయన చేసిన పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో మార్పుతెచ్చింది. కాళ్లవాచి పుండ్లు అయినా జ్వరంతో లేవలేని పరిస్థితి ఎదురైనా ఆరోగ్యరీత్యా పాదయాత్ర విరమించుకోమని ఎందరు ఎన్నివిధాలుగా చెప్పినా వినకుండా తన లక్ష్యసాధనకు కొనసాగించారు.2004లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని ఒంటిచేత్తో గెలిపించారనే ఘనత వైఎస్సార్ దక్కించుకున్నారు. అప్పుడు కూడా ముఖ్యమంత్రి పీఠాన్ని ఆయనకు ఇచ్చేందుకు హస్తినలోని కొందరు పెద్దలు మోకాలొడ్డే ప్రయత్నం చేశారు. వైఎస్సార్ కాక మరెవరినైనా అధిష్టానం దిగుమతి చేస్తే ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎదురుతిరిగే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి ఆయన పదవిని సద్వినియోగం చేసుకునేందుకు అన్నిరకాల ప్రయత్నాలు ఆరంభించారు. అందులో భాగంగానే లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేయగానే ఉచిత విద్యుత్‌తోపాటు అంతవరకు ఉన్న రైతుల విద్యుత్ బకాయిల రద్దు చేసే ఫైలుపై సంతకం చేసి రైతుల్లో విశ్వాసం పెంచారు. ఇంత కాలానికి రైతుల గూర్చి ఆలోచించే నాయకుడు వచ్చాడని రైతాంగంలో ఒక ఆశ ఏర్పడింది. సంక్షేమ కార్యక్రమాలవైపు దృష్టిసారించారు.ప్రధానంగా అప్పట్లో కేన్సర్,గుండె, కిడ్నీ వంటి వ్యాధులు సోకితే యముని పిలుపు కోసం ఎదురు చూడడం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేద నిర్భాగ్యులెందరికో 'ఆరోగ్య శ్రీ' వంటి పథకం ప్రవేశపెట్టి తమకు ఆపదలో సహాయపడేందుకు ప్రభుత్వం ఒకటుందని నమ్మకం కలిగించారు. అర్ధరాత్రి అయినా వైద్యసేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన 108 తదితర పథకాలు వైఎస్సార్‌ను పేద ప్రజల గుండెల్లో నింపాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా లక్షలాదిమంది విద్యార్థులకు ఊరట కలిగించడంతో ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో చేయూతనిచ్చింది. 'న భూతో న భవిష్యత్' అన్నట్లుగా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనట్లుగా లక్ష కోట్లకు పైగా వెచ్చించి చేపట్టిన జలయజ్ఞం కూడా కొంత మేరకు ఆయన ప్రతిష్టను ఇనుమడింపచేసింది. పడకేసిన పోలవరానికి రాజశేఖర్‌రెడ్డే తిరిగి ప్రాణంపోశారని చెప్పొచ్చు. గోదావరి నుండి సముద్రంలోకి వృధాగాపోతున్న వేలాది టిఎంసిల నీటిని కొంతలో కొంతయినా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఆనాటి బ్రిటిష్ పాలకులు 1941 లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఏదో ఒక ఆటంకంతో ఆ పథకం ఆనాటి నుంచి నత్తనడక నడుస్తున్నది. ఒక దశలో వందలాదికోట్ల రూపాయల వ్యయంతో తాడిపూడి, పుష్కర, ఎత్తిపోతుల పథకాల నిర్మాణం జరిగిన తర్వాత పోలవరం కథ ముగిసిపోయిందనుకున్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రి అయిన తర్వాత స్వయంగా ఢిల్లీలోని ఆఫీసుల చుట్టూ తిరిగి చాలా వరకు క్లియరెన్స్ తెప్పించి అడ్డంకులు దాటించి మళ్లీ ప్రాణం పోశారు. ఇక తన అనుచరులకు సహాయం అందించడంలో ఏమాత్రం వెనుకడుగు వేసేవారు కాదు. ఎలాంటి ఇబ్బందుల్లో ఇరుక్కున్నా వైఎస్సార్ ఉన్నారులే, ఆయన చూసుకుంటారనే ధీమా వారిలో ఉండేది. తాను నమ్మినవారినే కాదు తనను నమ్మినవారికి కూడా ఆపన్న హస్తం అందించేవారు.వైఎస్సార్ ఆకస్మిక మరణాన్ని జీర్ణించుకోలేక అసువులు బాసిన వారెందరో ఉన్నారు.ఇప్పటికి కూడా నిరుపేదలకు కష్టమొస్తే అధికారులు ఇబ్బంది పెడితే వైఎస్సార్ ఉంటే ఇలా జరిగేదా అని అంటూ ఆవేదన చెందేవారు గ్రామాల్లో కోకొల్లలు. మొత్తం మీద అటు పేదలు, ఇటు పెద్దలు ఆయనపై ఎంతో అభిమానం పెంచుకున్నారు. ఆయన ఒక్కసారిగా కనుమరుగైపోయేసరికి జీర్ణించుకోలేకపోతున్నారు. ఏదిఏమైనా ఇన్ని కోట్ల మందితో ఒక వ్యక్తి జీవితం ముడిపడి ఉండడం అరుదైన అసాధారణ విషయమే. సార్థకమైన జీవితం ఆయనది. రాజశేఖర్ రెడ్డి తనువు చాలించగా తరాలు అంతరించినా ఆయన చేసిన పనులు, చేపట్టిన పథకాలు ఆయన్ను ప్రజల హృదయాల్లో సజీవంగా ఉంచుతాయి. ●



నేడు రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

# యుద్ధానికి సత్వరముగింపే పరిష్కారం!

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోడీ చిట్‌చాట్



**తియాంజిన్, సెప్టెంబరు 1:** ఉక్రెయిన్ సంక్షోభంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తన వైఖరిని మరోసారి ప్రపంచ వేదికపై స్పష్టం చేశారు. యుద్ధానికి త్వరగా ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అన్నారు. చైనాలోని తియాంజిన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా సోమవారం ఇరువురు నేతలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి ఇటీవల జరుగుతున్న ప్రయత్నాలను మేం స్వాగతిస్తున్నాం. ఇందులో భాగస్వాములైన అన్ని పక్షాలు నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతాయని ఆశిస్తున్నాం. ఈ ఘర్షణను వీలైనంత త్వరగా ముగించి, ప్రాంతీయంగా శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే మార్గాలను మనం కనుగొనాలి. ఇది యావత్ మానవాళి పిలుపుఅని స్పష్టం చేశారు. మోదీ వ్యాఖ్యలకు పుతిన్ కూడా సానుకూలంగా స్పందించారు. ఎస్‌సీఓ సదస్సులో తన ప్రసంగం సందర్భంగా, ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారంలో భారత్, చైనా వంటి వ్యూహాత్మక భాగస్వాములు అందిస్తున్న సహకారాన్ని తాము ఎంతగానో గౌరవిస్తున్నామని పుతిన్ పేర్కొన్నారు. గత నెలలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కుదిరిన అవగాహనలు ఉక్రెయిన్‌లో శాంతికి మార్గం సుగమం చేశాయని ఆయన ప్రస్తావించారు. ఈ భేటీ తర్వాత ప్రధాని మోదీ స్పందిస్తూ, పుతిన్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందని తెలిపారు. వాణిజ్యం, ఎరువులు, అంతరిక్షం, భద్రత, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించామని వెల్లడించారు. ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారంతో సహా ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై మేం అభిప్రాయాలు పంచుకున్నాం. మన ప్రత్యేక, విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వానికి కీలక స్తంభంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ఎస్‌సీఓ సదస్సు కోసం చైనాకు వచ్చిన వెంటనే శనివారం ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఫోన్ చేయడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, యూరప్ నేతలతో వాషింగ్టన్‌లో జరిగిన చర్చల వివరాలను జెలెన్‌స్కీ ప్రధానికి వివరించారు. ఈ సంక్షోభ పరిష్కారానికి అవసరమైన ప్రయత్నాలు చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఎస్‌సీఓ సదస్సు వేదికగా రష్యాకు సరైన సంకేతాలు పంపుతామని మోదీ ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## రూటు మార్చిన అమెరికా..భారత్‌పై ప్రశంసల వర్షం

**తియాంజిన్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సదస్సు (ఎస్‌సీవో) వేదికగా ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల ద్వైపాక్షిక సమావేశానికి కొద్ది నిమిషాల ముందు, భారత్ పట్ల అమెరికా తన వైఖరిని మార్చుకుంది. ఇప్పటివరకు భారత్‌పై విమర్శలు గుప్పించిన ట్రంప్ యంత్రాంగం నుంచి అనూహ్యంగా ప్రశంసలు వెల్లువెత్తడం అంతర్జాతీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, భారత్‌తో తమ బంధం అత్యంత పటిష్టంగా ఉందని సోషల్ మీడియా వేదికలో పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య వ్యాపారం, రక్షణ, సృజనాత్మకత వంటి అనేక రంగాల్లో సహకారం అద్భుతంగా ముందుకు సాగుతోందని ఆయన కొనియాడారు. 21వ శతాబ్దంలో భారత్ అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను అధిరోహిస్తున్నాయి. ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న స్నేహమే మా బంధానికి పునాది అని రూబియో తన పోస్టులో వివరించారు. అయితే, రూబియో ఈ ప్రశంసలు గుప్పించడానికి కొన్ని గంటల ముందే ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నుంచి భారత్‌పై తీవ్రమైన ఆరోపణలు రావడం గమనార్హం. ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ కారణమంటూ ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం నుంచి భిన్న స్వరాలు వినిపించడం గందరగోళానికి తావిచ్చింది. మరోవైపు, ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు చట్టవిరుద్ధమంటూ అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తాజాగా తీర్పు ఇవ్వడం కూడా ట్రంప్ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. ఈ ప్రతికూల పరిణామాల నేపథ్యంలో, నష్ట నివారణ చర్యల్లో భాగంగానే రూబియో ఈ ప్రకటన చేసి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎస్‌సీవో వేదికపై భారత్, రష్యా, చైనా వంటి దేశాలు ఒకే చోట చేరడం కూడా అమెరికా వ్యూహాత్మక మార్పునకు కారణమై ఉండొచ్చని వారు భావిస్తున్నారు.

## షాంఘై సదస్సులో పాక్ పిఎంను పట్టించుకోని మోడీ



**తియాంజిన్, సెప్టెంబరు 1:** చైనాలోని తియాన్‌జిన్ వేదికగా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) 25వ శిఖరాగ్ర సదస్సు సోమవారం ప్రారంభమైంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా వివిధ దేశాధినేతలు హాజరయ్యారు. ప్రధాని మోడీ రష్యా అధ్యక్షుడు పుతిన్, జిన్‌పింగ్ షేక్‌హ్యాండ్ ఇచ్చి ఆలింగనం చేసుకుంటూ సరదాగా మాట్లాడుకుంటూ చిరునవ్వులు చిందిస్తున్న దృశ్యాలు అందరినీ ఆకర్షించాయి. కాగా ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా షాంఘై సదస్సులో భారత్, పాక్ ప్రధానులు ఎదురుపడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అందులో ప్రధాని నరేంద్రమోడీ, పుతిన్ కలిసి వెళ్తుండగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అక్కడే నిల్చున్నప్పటికీ మోడీ ఆయనను పట్టించుకోకుండా, పలకరించకుండా వెళ్లిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. మరో సందర్భంలో పుతిన్ అక్కడి నేతలను పలకరిస్తున్న సమయంలో పాక్ ప్రధాని అక్కడున్న వారిని దాటుకొని పుతిన్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.



ఇసి, రాజకీయ పార్టీల మధ్య

## విభేదాలు దురదృష్టకరం

### బీహార్ సర్‌పై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం (ఈసీ) కోర్టుకు స్పష్టం చేసింది. దీంతో సెప్టెంబర్ 1తో ముగిసిన గడువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేలిపోయింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సంఘం ఆగస్టు 1న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1ని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువును పొడిగించాలని కోరుతూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వైఖరిని తెలియజేసింది. అభ్యంతరాలను సెప్టెంబర్ 30 తర్వాత కూడా స్వీకరిస్తామని, నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. ఈసీ వివరణ అనంతరం, సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య ఇలాంటి విభేదాలు తలెత్తడం దురదృష్టకరమని అభిప్రాయపడింది. అదే సమయంలో, ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను నియమించాలని బీహార్ లీగల్ సర్వే అథారిటీని ఆదేశించింది. కాగా, ఈసీ విడుదల చేసిన ముసాయిదా జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించడం, పౌరసత్వంపై అనుమానాలున్న 3 లక్షల మందికి నోటీసులు జారీ చేయడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరింది.

## చిరువ్యాపారికి రూ.141 కోట్ల ఐటి నోటీసులు

**బులంద్‌షహార్, సెప్టెంబరు 1:** ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహార్‌లో ఓ చిన్న కిరాణా దుకాణం నడుపుకునే వ్యక్తికి ఆదాయ పన్ను (ఐటీ) శాఖ నుంచి ఊహించని షాక్ తగిలింది. ఏకంగా రూ. 141 కోట్లకు పైగా అమ్మకాలు జరిపినట్లు ఆయనకు నోటీసులు అందాయి. తన పాన్ కార్డును ఎవరో దుర్వినియోగం చేసి ఈ భారీ మోసానికి పాల్పడ్డారని బాధితుడు వాపోతున్నాడు. ఖుర్జాలోని నయాగంజ్ ప్రాంతానికి చెందిన సుధీర్ అనే వ్యక్తి తన ఇంట్లోనే ఓ చిన్న కిరాణా దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే, ఆయన పేరు మీద ఢిల్లీలో ఆరు కంపెనీలు రిజిస్టర్ అయినట్లు, వాటి ద్వారా రూ. 141,38,47,126 విలువైన అమ్మకాలు జరిగినట్లు ఐటీ శాఖ నుంచి ఆయనకు నోటీసులు వచ్చాయి. ఇది చూసి సుధీర్ కంగుతిన్నారు. ఈ విషయంపై సుధీర్ మాట్లాడుతూ ఈ ఏడాది జులై 10న నాకు ఐటీ శాఖ నుంచి నోటీసు వచ్చింది. నేను రూ. 141 కోట్లకు పైగా అమ్మకాలు జరిపినట్లు అందులో ఉండటం చూసి దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు. తనకు 2022లోనే తొలిసారి నోటీసు వచ్చిందని, అప్పుడే ఐటీ అధికారులను కలిసి ఆ కంపెనీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని వివరించినట్లు ఆయన చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తులు తన పాన్ కార్డును మోసపూరితంగా ఉపయోగించి ఈ కంపెనీలను సృష్టించారని ఆయన ఆరోపించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## 8న అసోంలో పర్యటించనున్న ప్రధాని మోడీ

### ప్రత్యేక కానుకను సిద్ధం చేసిన స్థానిక నేత కార్మికురాలు



**గౌహతి, సెప్టెంబరు 1:** ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్ 8న అస్సాంలో పర్యటించనున్న నేపథ్యంలో అక్కడి స్థానిక నేత కార్మికురాలు పూర్ణిమ బైశ్యా ప్రధాని మోడీ కోసం ప్రత్యేక కానుకను సిద్ధంచేసింది. స్థానిక మీడియా వరాలు తెలిపిన వివరాల ప్రకారం నల్బరి జిల్లాకు చెందిన నేత కార్మికురాలు పూర్ణిమ బైశ్యా ప్రధానమంత్రి మోడీ చిత్రపటాన్ని కలిగి ఉన్న ప్రత్యేకమైన చేతితో నేసిన గమూసాను తయారు చేసింది. వెదురురెల్లు, కాటన్ దారాలతో సంప్రదాయ అస్సామీ డిజైన్లతో దీనిని నేసి నట్లు ఆమె పేర్కొంది. ప్రధాని అస్సాంకు వచ్చినప్పుడు తను స్వయంగా తయారుచేసిన చేసిన గమూసాను బహుమతిగా ఇచ్చి ఆయనపై తనకున్న అభిమానాన్ని చాటుకోవాలనుకుంటున్నట్లు తెలిపింది. అస్సామీ వస్త్రకళపై మక్కువతో తనకు 12 ఏళ్ల వయసు నుంచే పూర్ణిమ బైశ్యా గమూసాను నేస్తోంది.

# రూ.7 కోట్ల హాంగ్‌కీ కారులో చక్కర్లు కొట్టిన మోడీ



**బీజింగ్, సెప్టెంబరు 1:** ప్రధాని మోదీ చైనాలో రెండు రోజుల పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ చైనా దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ వినియోగించే అత్యంత విలాసవంతమైన కారులో చక్కర్లు కొట్టారు. హాంగ్‌కీ ఎల్5 లిమినోసిన్ కారులో మోదీ ప్రయాణించారు. షాంఘై సహకార సంస్థ సమావేశాల్లో పాల్గొంటున్న ఆయన ఈ కారును వినియోగించారు. మోదీ పర్యటించిన హాంగ్‌కీ ఎల్5 మోడల్ కారునే చైనా దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కూడా వాడుతున్నారు. చైనీస్ టాప్ నేతలతో పాటు ప్రముఖ విదేశీ నేతలకు మాత్రమే ఈ కారును వినియోగిస్తుంటారు. 2019లో ఇండియాలోని మహాబలిపురంకు జీ జిన్‌పింగ్ వచ్చిన సమయంలో ఎల్5 కారులోనే ఆయన తిరిగారు. హాంగ్‌కీని హాంగ్‌చీ అని పలుకుతారు. మాండరిన్ భాషలో దీని అర్థం ఎరుపు జెండా అని. ఫస్ట్ ఆటోమొబైల్ వర్క్స్ గ్రూపు దీన్ని తయారు చేస్తోంది. ఇది పూర్తిగా మేడిన్ చైనా వాహనం. 1958లో ఈ కారును తొలిసారి లాంచ్ చేశారు. చైనాలో అతిపురాతన ప్యాసింజెర్ కారుగా దీన్ని భావిస్తారు. చైనాలోని సంపన్న వర్గాలు ఈ కారును వినియోగిస్తుంటారు. డిజైన్, నిర్మాణం, ప్రమోషన్ మొత్తం చైనాలోనే సాగుతుంది. నిజానికి తొలుత కమ్యూనిస్టు పార్టీ నేతల కోసం మాత్రమే ఈ కారును ఉత్పత్తి చేశారు. హాంగ్‌కీ కార్ల ఉత్పత్తి 1981లో నిలిచిపోయింది. ఆ తర్వాత మళ్లీ 1990 మధ్య కాలంలో ఉత్పత్తి ప్రారంభించారు. హాంగ్‌కీ వర్షన్‌కు చెందిన ఎల్5 మోడల్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. హాంగ్‌కీ ఎల్5 కారులో 6.0 లీటర్ల వీ12 ఇంజిన్ ఉంది. సుమారు 400 హార్స్‌పవర్ల శక్తి ఉత్పత్తి చేస్తుంది. కేవలం 8.5 సెకన్లలో అది వంద కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. దీని టాప్ స్పీడ్ గంటకు 210 కిలోమీటర్లు. ఈ కారు 5.5 మీటర్ల పొడుగు, మూడు టన్నుల బరువు ఉంటుంది. కారులోపల చాలా స్పేసియస్ సీటింగ్ ఉంటుంది. లెదర్ సీట్లు ఉంటాయి.

రియర్ సీట్ల వద్ద మసాజ్, హీటింగ్, వెంటిలేషన్ సౌకర్యాలు ఉంటాయి. ఆల్ వీల్ డ్రైవ్, క్రూయిజ్ కంట్రోల్, పార్కింగ్ సెన్సార్లు, 360 డిగ్రీ కెమెరాలు ఉన్నాయి. హాంగ్‌కీ ఎల్ 5 కారు ఖరీదు సుమారు 5 మిలియన్ల యువాన్లు. అంటే భారత కరెన్సీలో సుమారు ఏడు కోట్లు. చైనాలో ఉత్పత్తి అవుతున్న అత్యంత ఖరీదైన కారు ఇదే. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తరుచుగా జరిగే పబ్లిక్ కార్యక్రమాలకు హాంగ్‌కీ ఎల్ 5 కారులోనే వెళ్తుంటారు. అమెరికా అధ్యక్షుడు ప్రయాణించే ది బీస్ట్ కారుకు సమానంగా ఉన్న హాంగ్‌కీ ఎన్701 మోడల్ కారులో కూడా జీ జిన్‌పింగ్ ప్రయాణిస్తారు. కమ్యూనిస్టు దిగ్గజ నేత మావో జిదాంగ్ హాంగ్‌కీ వర్షన్ కారును వాడినట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు నిక్సన్ 1972లో చైనాలో పర్యటించిన సమయంలో ఆయన ఈ కారు ఎక్కినట్లు తెలుస్తోంది.



## 24 గంటల్లో ముంబయిని వీడి వెళ్లాల్సిందే..

### మరాఠా రిజర్వేషన్ ఆందోళనకారులకు ముంబై హైకోర్టు ఆదేశం

**ముంబయి, సెప్టెంబరు 1:** మరాఠాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించాలనికోరుతూ సామాజిక కార్యకర్త మనోజ్ జరాంగే చేస్తున్న ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. మరోవైపు మరాఠా కోటా నిరసనలపై బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిరసనలు ముంబయిలో తీవ్ర ట్రాఫిక్ జామ్‌కు కారణం కావడంతో హైకోర్టు అసహనం వ్యక్తంచేసింది. మంగళవారం లోగా నిరసనకారులు ముంబయి వీధులను వీడాలని ఆదేశించింది. సోమవారం ముంబయిలోని ఆజాద్‌మైదాన్‌లో మరాఠా రిజర్వేషన్ల ఆందోళన చేపట్టారు. వేలాదిమంది నిరసనకారులు దక్షిణముంబయికి చేరుకోవడంతోసిఎస్టీ, పోర్ట్, చర్చిగేట్ తదితర మార్గాల్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. నిరసనకారులు పలు మార్గాలను బ్లాక్‌చేసారు. దీనితో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈనిరసనలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. నిరసనలు శాంతియుతంగా జరగడంలేదని, నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని వ్యాఖ్యలు చేసింది. ఉద్యమకారుడు మనోజ్ జరాంగేపాటిల్ ఆతడి మద్దతుదారులు ముంబయి వీధులను మంగళవారం మధ్యాహ్నంలోగా ఖాళీచేయాలని ఆదేశించింది. రిజర్వేషన్లు కల్పించాలన్న తన డిమాండ్ నెరవేరేవరకూ ముంబయి విడిచి వెళ్లనని కోటా ఉద్యమకారుడు మనోజ్ జరాంగే ముందురోజే స్పష్టంచేసిన సంగతి తెలిసిందే.

## షాంఘై సహకార సదస్సులో నెగ్గిన భారత్ పంతం



**బీజింగ్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ)లో పహల్గాం ఉగ్రదాడిని ఖండించే విషయంలో భారత్ తన పంతం నెగ్గించుకొంది. ఉగ్రవాదం అంశంలో భారత్ రాజీ లేని వైఖరి ఎట్టకేలకు ఎస్‌సిఒను ఏకతాటిపైకి తెచ్చి పహల్గాం ఉగ్రదాడిని ఖండించేలా తీర్మానం చేయించింది. భారత్‌కు ఇదో పెద్ద దౌత్య విజయంగా నిలిచింది.

**నాడు పహల్గాంను నిరాకరించి.. బలూచ్‌ను చేర్చి..**

ఇదే ఎస్ఇఒకు సంబంధించిన రక్షణ మంత్రుల సదస్సు క్వింగ్దావోలో జరిగింది. నాడు పహల్గాం ఉగ్రదాడి ఘటనను దాటవేస్తూ చేసిన సంయుక్త ప్రకటనపై నిర్మొహమాటంగా సంతకం చేయకుండా తన వైఖరిని భారత్ స్పష్టంగా చెప్పింది. ప్రస్తుతం ఎస్‌సిఒకు అధ్యక్షత వహిస్తున్న చైనాతో పాకిస్థాన్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. క్లింగ్దావో సదస్సు సంయుక్త ప్రకటనలో పహల్గాం ఉగ్రదాడిని చేర్చేందుకు బీజింగ్ నిరాకరించింది. కానీ, నాటి భారత్ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిస్పందన చాలా ఘాటుగా ఉంది. చైనా ముందే పాకిస్థాన్‌కు ఆయన చురకలు అంటించారు. సీమాంతర ఉగ్రవాదాన్నే కొన్ని దేశాలు ప్రభుత్వ విధానంగా ఎంచుకొన్నాయని మండిపడ్డారు. శాంతి, ఉగ్రవాదం ఒకే మార్గంలో ఉండటం అసాధ్యమని నిలకడగా తన వాదనను భారత్ లేవనెత్తింది. ఎంత ప్రఖ్యాత వేదిక అయినా సూత్రాలు, విలువల విషయంలో రాజీ లేదని పేర్కొంది. దీనికితోడు నాడు పాక్‌కు అనుకూలంగా బలోచిస్థాన్ అంశాన్ని డిక్లరేషన్‌లో చేర్చడం గమనార్హం.

**శిఖరాగ్ర సదస్సు నాటికి మారిన పరిస్థితులు..**

ఇక ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సు నాటికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దుందుడుతనం గణనీయంగా పెరిగిపోయింది. ఈ క్రమంలో చైనా, భారత్ రెండూ వాషింగ్టన్ వైఖరితో ఇబ్బంది పడుతున్నాయి. దీనికితోడు ఇరు దేశాల విదేశాంగ మంత్రులు, ప్రత్యేక ప్రతినిధులతో సరిహద్దు వివాదం పరిష్కారంలో కొంత ముందడుగు వేశారు. ఈ క్రమంలో జిన్‌పింగ్ నుంచి భారత రాష్ట్రపతికి ఓ రహస్య లేఖ వచ్చినట్లు ప్రచారం జరిగింది. ఇరుదేశాల సంబంధాల పునరుద్ధరణపై పలు అంశాలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ లేఖ రాష్ట్రపతి భవన్ నుంచి ప్రధాని మోడీకి చేరింది.

తొలుత దీనిని తేలిగ్గా తీసుకొన్న ప్రభుత్వం ట్రంప్ బెదరింపులతో ఇంకో ప్లాన్ దిశగా అడుగులు వేసింది. వేగంగా ఇరు దేశాల మధ్య పురోగతి వేగంగా కనిపించింది. విమానాల రాకపోకలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సుకు మోడీ హాజరు కావడం ఖాయమైంది. ఉగ్రవాదంపై భారత్ రాజీలేని వైఖరికి మద్దతుగా ఎస్‌సిఒ 'పహల్గాం దాడి'ని ఖండిస్తూ తీర్మానం చేసింది. పాక్ సమక్షంలోనే ఇది జరగడం భారత్‌కు దౌత్యవిజయంగా నిలిచింది.

## రష్యా చమురు కొనుగోళ్లలో ఉల్లంఘనలు లేవు..

### కేంద్ర పెట్రోలియం మంత్రి హార్‌దీప్‌సింగ్ పూరీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన 'లాండ్రోమాట్' వ్యాఖ్యలను కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హార్దీప్ సింగ్ పూరి తప్పుపట్టారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురు కొనుగోలులో భారత్ ఎలాంటి నియమాలను ఉల్లంఘించలేదని ఆయన స్పష్టం చేశారు. భారత ఇంధన వాణిజ్య విధానం ప్రపంచ మార్కెట్‌ను స్థిరంగా ఉంచడంలో ధరలను నియంత్రించడంలో సహాయపడిందని ఆయన స్పష్టం చేశారు. లాండ్రోమాట్ అంటే అనుమానాస్పద వస్తువులను చట్టబద్ధంగా కనిపించేలా చేసే ప్రక్రియ లేదంటే ప్రదేశం అని అర్థం. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి చాలా ముందు నుంచే భారత్ ప్రపంచంలో నాల్గో అతిపెద్ద పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి దేశంగా ఉందని యుద్ధం తర్వాత కూడా భారతదేశం ఎగుమతులు, లాభాలు దాదాపు అలాగే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. భారత్ రష్యన్ చమురు కోసం 'లాండ్రోమాట్'గా మారిందని కొందరు ఆరోపిస్తున్నారని దీనికంటే తప్పు మరొకటి ఉండదని ఆయన పేర్కొన్నారు. వైట్‌హౌస్ సలహాదారు పీటర్ నోవారో గత వారంలో ఉక్రెయిన్ యుద్ధాన్ని 'మోడీ యుద్ధం'గా అభివర్ణించారు. భారత్, రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ యుద్ధ యంత్రంకి నిధులు సమకూరుస్తోందని ఆరోపించారు. ఇరాన్, వెనిజులా లాగా రష్యన్ చమురుపై ప్రత్యక్ష నిషేధం లేదని పూరి పేర్కొన్నారు. జి7, యూరోపియన్ యూనియన్ రష్యన్ చమురుపై ధరల పరిమితి వ్యవస్థను విధించాయని, ఇది చమురు సరఫరాను కొనసాగించడం, రష్యా ఆదాయాన్ని పరిమితం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారత్ ప్రతి లావాదేవీలు చట్టబద్ధమైనవని స్పష్టం చేశారు. భారత్ చట్టబద్ధమైన షిప్పింగ్, భీమా, సర్టిఫైడ్ వ్యాపారులు, పరీక్షించిన మార్గాల ద్వారా మాత్రమే వ్యాపారం చేసిందన్నారు. భారతదేశం ఏ నియమాలను ఉల్లంఘించలేదని, కానీ ప్రపంచ మార్కెట్‌ను స్థిరీకరించడంతో పాటు ధరలు పెరుగకుండా నిరోధించిందన్నారు. భారత్ రష్యన్ చమురు దిగుమతిని ఆపివేస్తే ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 90 నుంచి 100 డాలర్లకు చేరుకోవచ్చని పేర్కొన్నారు.

## సంక్షిప్తంగా..

### షార్ట్‌కట్‌లో వెళితే షార్ట్ అయిపోతాం:కేంద్ర మంత్రి గడ్కరీ



**నాగ్‌పూర్, సెప్టెంబరు 1:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి రాజకీయాలపై తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలను మోసం చేసేవారినే గొప్ప నాయకులుగా పరిగణిస్తారని, తాను పనిచేసే రంగంలో మనస్ఫూర్తిగా నిజం మాట్లాడటం నిషిద్ధమని అన్నారు. నిర్మొహమాటంగా మాట్లాడతారనే పేరున్న గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. నాగ్‌పూర్‌లో 'అఖిల భారత మహానుభావ పరిషత్తు' నిర్వహించిన ఒక కార్యక్రమంలో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవితంలో విజయం సాధించడానికి అడ్డదారులను ఎంచుకోవద్దని ప్రజలకు సూచించారు. ఏదైనా సాధించడానికి ఒక షార్ట్ కట్ ఉంటుంది. కానీ, మీరు షార్ట్ కట్ వాడితే, అది మిమ్మల్ని షార్ట్‌గా కట్ చేస్తుంది. అందుకే నిజాయితీ, విశ్వసనీయత వంటి విలువలను పాటించాలని ఆయన హితవు పలికారు. సమాజంలో నిజం, అంకితభావం వంటి విలువలు దీర్ఘకాలిక విజయాన్ని అందిస్తాయని గడ్కరీ పేర్కొన్నారు.

### ఇ-పెట్రోల్ వాడకంపై పిల్‌ను కొట్టివేసిన సుప్రీం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశవ్యాప్తంగా పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో 2025-26 నాటికి దేశంలో ఈ20 పెట్రోల్ వాడకానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 2023 కంటే ముందు తయారైన పాత వాహనాల్లో ఇ20 పెట్రోల్ వాడటం వల్ల ఇంధన సామర్థ్యం (మైలేజీ) 6 శాతం వరకు తగ్గుతుందని నీతి ఆయోగ్ 2021 నివేదికలో పేర్కొన్న విషయాన్ని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది షాదాన్ ఫరాసత్ కోర్టు దృష్టికి తెచ్చారు. తాము ఇ20 విధానాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే పాత వాహనాల కోసం ఇ10 పెట్రోల్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి పిటిషనర్ వాదనలను వ్యతిరేకించారు.

### ప్రధాని మాటల స్ఫూర్తితో రోజుకు రూ.20 వేల సంపాదన


#### బీహార్ వాసి బల్వీర్ చంద్రవంశీ



**పాట్నా, సెప్టెంబరు 1:** పకోడీలు అమ్ముకుని కూడా ఉపాధి పొందవచ్చని కొన్నేళ్ల క్రితం ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఆ మాటలను స్ఫూర్తిగా తీసుకున్న బీహార్‌లోని గయ ప్రాంతానికి చెందిన బల్వీర్ చంద్రవంశీ మోడీ పేరు మీదే ఒక స్టాల్ పెట్టి రోజుకు రూ.20 వేలు సంపాదిస్తున్నారు. దరియాపూర్ గ్రామానికి చెందిన బల్వీర్ మోడీ మాటలపై విశ్వాసం ఉంచి 2017లో న 'మోడీజీ టీ అండ్ పకోడా షాప్' పేరుతో ఒక షాప్ తెరిచారు. గయ షెర్ఘాటీ రోడ్డు మార్గంలో దానిని ఏర్పాటు చేశారు. టీ, పకోడీలతో పాటు లిట్టి-చోకాను విక్రయించడం ప్రారంభించారు. తొలుత ఆయన రోజుకు రూ.100 మాత్రమే సంపాదించారు. ఇప్పుడు రోజుకు రూ.20 వేలు సంపాదించడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు. కేంద్రమంత్రి జీతన్‌రామ్ మాంఝీ షెర్ఘాటీ మార్గంలో ఎప్పుడు వెళ్లినా బల్వీర్ స్టాల్ వద్ద ఆగి, టీ - పకోడీలు రుచి చూస్తుంటారు.

### రష్యా దిగుమతులతో బ్రాహ్మణులకు లబ్ధి

#### పీటర్ నవర్రో సంచలన వ్యాఖ్యలు



**న్యూయార్క్, సెప్టెంబరు 1:** అమెరికా శ్వేతసౌధం వాణిజ్య సలహాదారుడు పీటర్ నవర్రో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇండియా దిగుమతులపై 50 శాతం సుంకాన్ని విధిస్తున్న అంశంపై మాట్లాడుతూ బ్రహ్మణులు లాభపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత ప్రజలను వాడుకుని బ్రహ్మణులు లాభపడుతున్నారని, దీన్ని ఆపాలని ఆయన అన్నారు. రష్యాకు లాండ్రీగా ఇండియా మారినట్లు ఆయన ఆరోపించారు. అమెరికాకు పోటీగా ఇండియా వాణిజ్య అసమానతలను సృష్టిస్తున్నట్లు ఆరోపించారు. ఆయన ఇంటర్వ్యూలో ప్రాఫిటీరింగ్ బ్రహ్మిన్స్ అనే పదాన్ని వాడడం చర్చనీయాంశమైంది.

# నిరసనల మధ్య కౌన్సిల్‌లో బిల్లులకు ఆమోదం



## కాళేశ్వరం కమిషన్‌పై సిబిఐ విచారణకు ఆదేశించడంపై బిఆర్ఎస్ నిరసనలు

### సభ ముగిసేదాకా నిరసన విరమించని బిఆర్ఎస్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన సభలో ఆదివారం నాలుగు బిల్లులు ఆమోదం పొందగా.. సోమవారం అదే బిల్లులను శాసనమండలి కూడా ఆమోదించింది. బిల్లులపై చర్చ సందర్భంగా బిఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తుండగా.. నిరసనల మధ్యనే బిల్లులను శాసనమండలిలో ఆమోదం తెలిపింది. సోమవారం ఉదయం 10 గంటలకు శాసన మండలి సమావేశాలు ప్రారంభం కాగానే.. బిఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సిబిఐకి అప్పగించనున్నట్లు శాసనసభ నిర్ణయించిన నేపథ్యంలో .. ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా మండలి చైర్మన్ పోడియాన్ని బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు చుట్టుముట్టి నినాదాలు చేశారు. జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక ప్రతులను బిఆర్ఎస్ సభ్యులు చించివేసి చైర్మన్ వైపు విసిరారు. రాహుల్‌కు సిబిఐ వద్దు.. రేవంతుకు సిబిఐ ముద్దు.. అంటూ నినాదాలు చేశారు. బిఆర్ఎస్ సభ్యుల తీరుపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పోడియం వద్దకు రావొద్దని.. కేటాయించిన స్థానాల్లోనే నిరసన తెలపాలని సూచించారు. అయినప్పటికీ వినిపించుకోని బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు తమ నిరసనను కొనసాగించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసనల మధ్యే మంత్రులు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం పంచాయతీరాజ్ చట్టసవరణ, పురపాలక సంఘాల చట్టసవరణ, అల్లోపతిక్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల చట్టం రద్దు బిల్లులు సభ ఆమోదం పొందినట్లు మండలి చైర్మన్ ప్రకటించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంపై రూపొందించిన బిల్లుపై సభలో చర్చకు పెట్టారు. బిల్లుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడారు. మల్లన్న మాట్లాడుతున్నంతసేపు బిఆర్ఎస్ సభ్యులు నిరసన కొనసాగించారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎన్నిసార్లు చెప్పినప్పటికీ బిఆర్ఎస్ సభ్యులు వెనక్కి తగ్గకుండా తమ నిరసనను కొసాగించారు. ఒకదశలో ఛైర్మన్ బిఆర్ఎస్ సభ్యులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ సభ్యులను బయటికి పంపించడానికి మార్గం శాసనసభ కార్యదర్శిని అడిగాల్సి వచ్చింది. తరువాత బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నిరసనల మధ్యనే మంత్రులు బిల్లులను ప్రవేశ పెట్టడం బిసి రిజర్వేషన్ బిల్లుపై తప్ప ఇతర ఏ బిల్లుపై కూడా చర్చ లేకుండానే బిల్లులను శాసనమండలి ఆమోదించింది.

బిసి రిజర్వేషన్ బిల్లు మీద చర్చను అడ్డుకుంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. బిఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని బిసిల అంశం చర్చకు వస్తే.. ఇలా అడ్డుపడటం సరికాదన్నారు. తెలంగాణ సమాజం మొత్తం గమనిస్తుందన్నారు. ఈ నిరసనతో బిఆర్ఎస్‌కి బిసిల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతుందన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోకండి అని విజ్ఞప్తి చేశారు. సర్వేలో కూడా కల్వకుంట్ల కుటుంబం పాల్గొనలేదన్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని బిఆర్ఎస్ నేతలు మాట్లాడు తున్నారని మండిపడ్డారు. 42శాతం రిజర్వేషన్‌కు బిఆర్ఎస్ మద్దతు తెలుపాలని.. అడ్డుకోవడం ఏం పద్ధతని ప్రశ్నించారు. బిఆర్ఎస్ సభ్యులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బిఆర్ఎస్‌కి బిసి రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చు కానీ.. బిసి రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర చేయడం దౌర్భాగ్య మన్నారు. సభలో ఆందోళన చేస్తున్న బిఆర్ సభ్యులపై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. జై తెలంగాణ నినాదాలు చేసే అర్హత బిఆర్ఎస్‌కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారతీయ రాష్ట్ర సమితిగా మార్చినప్పుడే తెలంగాణతో బిఆర్ఎస్ బంధం తెగిపోయిందన్నారు. తెలంగాణ ప్రజలను అడుగడు గునా మోసం చేసిన టిఆర్ఎస్‌కు తెలంగాణ మాట పలికే అర్హతను కోల్పోయిందని మండిపడ్డారు. నిరసనల మధ్య బిల్లులను ఆమోదించినట్టు ప్రకటించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి.. శాసనమండలి సమావేశాలు రెండు రోజులపాటు జరిగాయని.. అందులో ఇద్దరు స్పీచ్ లు ఇచ్చారని.. మొత్తం గంటపాటు సభ సమావేశాలు జరిగాయని ప్రకటించారు.

## మీడియా పాయింట్




# అవినీతి జరిగినందుకే సిబిఐ విచారణ

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిన మాట వాస్తవమని అందుకే ప్రభుత్వం సిబిఐకి అప్పగించిందని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దెదించారని అన్నారు. ఈమేరకు సోమవారం శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడుతోంది. బిజెపి -బిఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతి రేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా హంగామా చేశారు. బిజెపితరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోంది' అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.

**పంచాయతీలను మున్సిపాలిటీల్లో కలిపితే బిసిలకు నష్టం : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం చేస్తానంటున్న ప్రభుత్వం గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో కలుపుతూ బీసీలకు నష్టం చేస్తుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శించారు. మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ బీసీలకు రిజర్వే షన్ రావాలంటే గవర్నర్ ఆమోదం తెలపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలతో బిసి రిజర్వేషన్ అసాధ్యం అని బిల్లు మీద కోర్టుకు వెళితే రిజర్వేషన్ రద్దు అవుతుందన్నారు. బిసి రిజర్వేషన్ అంశంపై చర్చ జరుగుతుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు అడ్డుకుంటున్నారని.. బీసీ బిల్లుతో మరో సారి కాంగ్రెస్ మోసం చేయాలని చూస్తోందని విమర్శించారు.

**సిబిఐ విచారణలో దొంగ ఎవరో తేలుతుంది: కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

కాళేశ్వరం కమిషన్ నివేదిక అసెంబ్లీలో చర్చ జరిగిన తర్వాత శాసన మండలిలో కూడా జరపాలనుకుంటే బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు గందరగోళం సృష్టించారని దాంతో సభవాయిదా పడిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ టిఆర్ ఎస్ ఎమ్మెల్సీల రౌడీయిజం.. సభ్యుల తీరు సరిగ్గా లేదనానరు. తెలంగాణ చోర్ కెసిఆర్ కమిషన్ పైన విచారణ చేయమని సిబిఐకి అప్పగిస్తే కేసీఆర్ ముద్దాయి అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు డిసైడ్ చేశారన్నారు. సిబిఐ ఎంక్వైరీలో దొంగ ఎవరు అనేది తేలుతుందన్నారు.

**బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి: సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బిసిరిజర్వేషన్‌లను 9 షెడ్యూల్ లో చేర్చాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ బిసి బిల్లును శాసన మండలిలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని దీనివల్ల దశాబ్దాలుగా అణచివేయబడుతున్న బిసిలకు కొంత ఉపశమనం లభించిందన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లుకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సత్యం పేర్కొన్నారు.

**కుట్రపూరితంగానే సిబిఐ విచారణ: మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి**

బీడు పడ్డ భూములను సస్యశ్యామలం చేయాలని కేసీఆర్ సంకల్పించి కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతంగా నిర్మించారని అలాంటి నాయకుడుపై సీబీఐ విచారణ వేయడం చీకటి రోజుగా పరిగణిస్తున్నామని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి విమర్శించారు. మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రబుత్వం ప్రతిపక్ష నేతలపై కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎదురు చూస్తున్నారని అయినప్పటికీ ప్రజా సమస్యలపై కాకుండా వాళ్లకు నచ్చిన బిల్లులపై చర్చ పెట్టుకున్నారన్నారు. కెసిఆర్‌పై సిబిఐ విచారణ నిలిపివేయాలని మేం డిమాండ్ చేస్తే దాని వంకతో సభను నిరవదిక వాయిదా వేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మోడీ లోపాయికారి ఒప్పందం ఉండటం వల్లే సిబిఐ విచారణకు నిర్ణయంతీసుకున్నారని మధుసూధనాచారి మండిపడ్డారు.

**సభ్యుల హక్కులు కాపాడటంలో ప్రభుత్వం విఫలం: బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్**

శాసనమండలిలో సభ్యుల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ విమర్శించారు. ఈ మేరకు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ రిపోర్ట్ క్యాష్ అవుతుందని తెలిసే..యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఇవ్వలేదన్నారు. అందుకే ఆదివారం అర్ధరాత్రి వరకు సభ నడిపి వాయిదా వేశారన్నారు. ఇదంతా రేవంత్ గురువు చంద్రబాబు, విశ్వగురువు మోడీ ఆదేశాలతో జరిగిందన్నారు. బిజెపి వాళ్ళు సీబీఐ విచారణ అడుగుతారని కాంగ్రెస్ వాళ్ల విచారణకి ఆదేశిస్తారూ.. ఇదంతా వారిద్దరి ఒప్పందమేనన్నారు. సీబీఐ రేవంత్, రాహుల్ గాంధీ ఒక్కోవిధంగా విమర్శించి ఇప్పుడు వారికి అప్పజెప్పడం వెనక కుట్ర ఏమిటో బయటపెట్టాలన్నారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్‌ను...కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా కాపాడుకోవాలో తెలుసని శ్రీనివాస్ పేర్కొన్నారు.

# విషాదంగా మారిన వినాయక నిమజ్జనం

### గణనాథుని ట్రాక్టర్‌ను ఢీకొన్న డిసిఎం వాహనం

### ఇద్దరు మృతి.. మరో ఏడుగురికి గాయాలు

**ఇటిక్యాల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రతిష్టించిన గణనాథుని నిమజ్జనం చేసేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో గణనాథుని ట్రాక్టర్ ను డీసీఎం వాహనం బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. అలాగే మరో ఏడుగురు కు గాయాలు తగలడంతో వినాయక నిమజ్జనం విషాదాంతంగా మారడంతో ఇటిక్యాల మండల కేంద్రంలో విషాద ఛాయలు అలుముకు న్నాయి. వివరాలు ఇలా ఉండగా ఇటిక్యాల ఎస్సై కే రవి కథనం మేరకు మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయం వద్ద గణనాథుని ప్రతిష్టించగా 5 రోజులపాటు భక్తుల నుండి పూజలు అందుకున్న గణనాథుని 12 కిలోమీటర్ల దూరం ఉన్న బీచుపల్లి కృష్ణా నదిలో నిమజ్జనం చేసేందుకు ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో గ్రామం నుండి బయలుదేరగా అర్ధరాత్రి సమయంలో 44వ నెంబర్ జాతీయ రహదారి కొట్టం ఇంజనీరింగ్ కాలేజీ సమీపము స్మశాన వాటిక వద్ద వెనుక నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఏపీ 39 వి.ఈ. 2898 గల డీసీఎం వాహనం గణనాథుని తీసుకెళ్తున్నా ట్రాక్టర్ ను డీసీఎం డ్రైవర్ అతివేగం అజాగ్రత్త వల్ల బలంగా ట్రాక్టర్ ను ఢీకొనడంతో అందులో ఉన్న జమ్మన్న (50) సంవత్సరాలు అక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలైన నరసింహుడు ను ( 48) అంబులెన్స్ లో చికిత్స కోసం తరలించగా మృతి చెందాడు.

అదే ట్రాక్టర్ లో ఉన్న మరో 7గురు వ్యక్తులు జ్ఞానేశ్వర్ టీ. నరేందర్. సి.మహేందర్. కె రమేష్.బి రాముడు. కే యశ్వంత్. సి మధు లకు గాయాలు కాగా అంబులెన్స్ లో వీరిని చికిత్స కోసం గద్వాల కర్నూలు ఆసుపత్రులకు తరలించినట్లు మృతుడు జమ్మన్న భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కే రవి తెలిపారు.. సమాచారం అందుకున్న ఇటిక్యాల పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకొని రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా సహాయక చర్యలు చేపట్టారు.




ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

# సిపిఎస్ రద్దు చేయాలి.. పాత పెన్షన్ విధానం అమలుచేయాలి

### ధర్నాలో ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పీఆర్‌టియూ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సీపీఎస్ అంతం, పీఆర్‌టియూ పంతం అనే నినాదంతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. పుల్లం దామోదర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాకు ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, ఏఐఎఫ్‌టియూ సెక్రటరీ జనరల్ సీఎల్ రోజ్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని గుర్తు చేశారు. సీపీఎస్ రద్దు చేసే వరకు పీఆర్ టియూ పోరాటం ఆగదని, ప్రభుత్వం తక్షణమే సీపీఎస్‌పై స్పందించాలని కోరారు. పీఆర్‌టియూ ఏ రాజకీయ పార్టీ వైపు చూడదని, రాజకీయ పార్టీలే పీఆర్‌టియూ వైపు చూస్తాయని స్పష్టం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీకి వచ్చిందని, సీపీఎస్‌ను రద్దు చేస్తే, రేవంత్‌రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాడని, లేదంటే సీపీఎస్‌ను రద్దు చేసే ప్రభుత్వం ఈసారి అధికారంలోకి వస్తుందని హెచ్చరించారు. పీఆర్‌టియూ ధర్నాకు దిగితే ఎలా ఉంటుందో ప్రభుత్వానికి చూపించటానికే ఈ ధర్నా ఏర్పాటుచేశామని, ఇది కేవలం ప్రాక్టీస్ మ్యాచ్ మాత్రమేనని, ఫైనల్ మ్యాచ్ కాదని అన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, కరీంనగర్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా ఇనుగుర్తి ప్రధానకార్యదర్శి పెరుమండల్ల రమేష్ మరియు 33 జిల్లాల అధ్యక్షకార్యదర్శులు, జేపీసీ బాధ్యులు నల్ల దుస్తులతో నిరసన తెలిపారు.

# విద్యుదాఘాతానికి గురై ఒకరి మృతి

**హైదరాబాద్ (దుండిగల్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కూలీ పనులు చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా, మల్యాల గ్రామానికి చెందిన గోపి(34) దంపతులు జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చి నాగోల్‌లో నివాసం ఉంటున్నారు. రోజువారి కూలీ పనులు చేసుకుంటూ ఉపాధి పొందు తున్నారు. దుండిగల్ పురపాలిక పరిధిలో భూగర్భ డ్రైనేజీ పనులకు గోపి కూలీగా వచ్చాడు. సోమవారం పైపులైన్ కోసం తవ్వుతుండగా భూగర్భంలో ఉన్న విద్యుత్ వైర్లకు పనిముట్లు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# మహిళా సంఘాలకే చేపపిల్లల పెంపకం బాధ్యత



### మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్‌మోడల్

### మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీలో డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణాను రోల్‌మోడల్‌గా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణా రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122కోట్ల రూపాయలు విడుదల చేసామని డిప్యూటీ ముఖ్యమంత్రి తెలియజేసారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తున్నామని, ప్రభుత్వం ఆమేరకు కార్యాచరణ రూపొందిస్తుందని ఆయన తెలిపారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారితో సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయించి ప్రభు త్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకేర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహా నగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచన లో ప్రభుత్వం ఉందన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నా మన్నారు. ప్రతి సంవత్సరం 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ రూ 21,600లు కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. హైటెక్ సిటీ పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్స హిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిల దొక్కుకుని ప్రపంచంతో పోటీ పడాలని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జీడీపీ పెరుగుదలకు దోహద పడుతుం దన్న నమ్మకంతో ఉన్నామన్నారు. పది సంవత్సరాలు పాలించిన పాలకులు స్వయం సహాయక సంఘాల సభ్యులను గాలికి వదిలి వేసార న్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టగానే మహిళలను, స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకం అభివృద్ధే లక్ష్యం

### వచ్చే ఐదేళ్లలో రూ.15వేల కోట్ల పెట్టుబడులు

### మంత్రి జూపల్లి కృష్ణారావు





సోమవారం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయి దృష్టి ఆకర్షించాలనేది ప్రభుత్వ లక్ష్యమని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వచ్చే ఐదేళ్లలో రూ. 15వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. సోమవారం ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. దేశంలోనే తెలంగాణను అత్యంత ఇష్టపడే గమ్యస్థానంగా మార్చడమే ప్రధాన లక్ష్యమన్నారు. కనీసం మూడేళ్లలో మూడు లక్షల మందికి అదనంగా ఉపాధికల్పిస్తామని, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని దేశంలో ఐదు స్థానాల్లో ఒకటిగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మన పండుగల విశిష్టత, సంస్కృతి అంతర్జాతీయంగా ప్రతిభింబించేవిధంగా ప్రత్యేక కార్యాచరణలతో ముందుకెళ్తున్నాం. రాష్ట్ర ఆదాయంలో 10 శాతం, అంతకంటే ఎక్కువ టూరిజం నుంచి వచ్చేవిధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా బ్రెజిల్‌లో ఏటా ఘనంగా నిర్వహించే రియో కార్నివాల్ తరహా కార్యక్రమాలను రాష్ట్రంలో చేపట్టనున్నామని వివరించారు. ప్రకృతిని గొప్పగా ఆరాధించే ఉత్సవం బతుకమ్మ అని, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన పండుగను పెద్దఎత్తున కార్య క్రమాల కోసం ప్రణాళికలు రూపొందించా మన్నారు. 9 రోజుల పాటు 9 వేడుకలు వైభవంగా కొన సాగుతాయి. సెప్టెంబరు 21 నుంచి సెప్టెంబరు 30 వరకు ఉత్సాహాలు ఆధ్యాత్మికతతో సందడి నెలకొననుంది. సెప్టెంబరు 21న వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి వద్ద ప్రారంభమవుతుంది. 22 నుండి 24 వరకు, ప్రతి రోజు 34 జిల్లాల్లోని ముఖ్య ఆలయాలు, పర్యాటక, సాంస్క ృతిక ప్రదేశాల్లో వేడుకలకు ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజధాని హైదరాబాద్‌లోట్యాంక్ బండ్‌పై 27న బతుకమ్మ కార్నివల్ ఉండగా 28న ఎల్‌బి.స్టేడియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రయత్నం, 10,000 కంటే ఎక్కువ మంది మహిళలతో గరిష్ట సమూహం, 29న పీపుల్స్ ప్లాజాలో ఉత్తమ బతుకమ్మ పోటీ కార్యక్రమం, సెప్టెంబరు 29న ఐటి రంగం ఉద్యోగులు ఆర్‌డబ్ల్యూఏల పోటీలు, 30న ట్యాంక్ బండ్ వద్ద గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, ఫ్లోరల్ హోళి ఉంటాయన్నారు. అదేవిధంగా 28న బతుకమ్మ సైకిల్ రైడ్, 29నమహిళల బైకర్స్ రైడ్, 30న విన్టేజ్ కార్ ర్యాలీతో పాటు నాలుగు రోజులు మాధాపూర్‌లో స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతు కమ్మ థీమ్‌తో ఆర్ట్ క్యాంప్ నిర్వహిస్తామని చెప్పా రు. ఇక పీపుల్స్ ప్లాజాలో మహిళల స్వయం సహాయక సంఘాలతో కార్యక్రమం, బతుకమ్మ ఆకారంలో అలంకరించిన ఫ్లోట్స్ ఉంటా యని కృష్ణారావు వివరించారు. వెల్‌కమ్ డ్యాన్సులు ఢిల్లీ, ముంబై నుండి హైదరాబాద్‌కు వచ్చే అన్ని విమానాలలో ప్రదర్శిస్తారని పేర్కొన్నారు.

# చెరువులో పడిన వినాయక నిమజ్జన ఆటోట్రాలీ

### తండ్రీకొడుకుల దుర్మరణం



క్రేన్ సహాయంతో చెరువులో నుండి ఆటోట్రాలీని బయటకు తీస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ బృందం. ఇన్‌సెట్- శ్రీనివాస్, జాన్‌వెస్లీ(ఫైల్)

**హైదరాబాద్ (దుండిగల్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** గణపతి నిమజ్జనం కోసం వెళ్ళిన ఓ ఆటోట్రాలీ చెరువులో పడిపోయింది. ఈప్రమాదంలో ఆటోలో ఉన్న తండ్రి,కొడుకులు దుర్మరణం పాలైయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దుండిగల్ పురపాలిక సంఘం, దుండిగల్ గ్రామానికి చెందిన డొక్క శ్రీనివాస్(34) సోనీ దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. దంపతులు ఇరువురు వారంతపు సంతలలో కూరగాయాలు విక్రయించుకూంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జనం చేసేందుకు అదివారం సాయంత్రం శ్రీనివాస్ తన ఆటోట్రాలీతో కిరాయికి వెళ్ళాడు. తండ్రితో పాటు అతని పెద్ద కుమారుడు జాన్‌వెస్లీ(7) వెంట వెళ్ళాడు. చెరువు నిమజ్జన కేంద్రం వద్ద గణపతిని దింపగా ఆటోట్రాలీని తిప్పుకొని వచ్చేందుకు శ్రీనివాస్ ముందుకు వెళ్ళి తిరిగి రాలేదు. అయితే నిమజ్జనం అనంతరం కాలనీవాసులు కాల్ చేస్తే శ్రీనివాస్ స్విచ్ఛ్ రావడంతో పాటు ఆటోట్రాలీ కనిపించలేదు. ఇంటికి వచ్చి చూడగా అక్కడ లేకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు చెరువు పరిసర ప్రాంతాలు, కాలనీలో వెతికిన ఫలితం లేకపోవడంతో పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఉదయం పోలీసులు చెరువు కట్టపై పరిశీలించగా నిమజ్జన కేంద్రం నుండి సుమారు 50మీటర్ల దూరంలో కట్ట పక్కన చెట్ల కొమ్మలు విరిగిపోయి ఉండడాన్ని గమనించారు. అనుమానంతో డిఆర్ఎఫ్ బృందాలను రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు మూడు గంటల శ్రమించి ఆటోట్రా లీని కనిపెట్టి వెలికి తీశారు. తండ్రి కొడు కులు ఇరువురు ఆటో ట్రాలీలో విగత జీవులుగా ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు. కాగా ఆటోట్రాలీ చెరువు లో నుండి బయటకు తీయగానే మృతుల కుటుంబసభ్యులు చేసిన రోదనలు స్థానికులను సైతం కంటతడి పెట్టిం చాయి. పోలీసులు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

**అధికారుల నిర్లక్ష్యమే?**

దుండిగల్ పెద్ద చెరువు కట్ట అడగడుగునా ప్రమాదకరంగానే ఉంది. చెరువు వద్ద నిమజ్జన కేంద్ర ఏర్పాటు చేసిన అధికారులు సరియైన ఏర్పాట్లు గాని, పర్యవేక్షణ గాని లేదని పలువురు ఆరోపించారు. రాత్రి వేళలో తగిన సిబ్బందిని సైతం ఏర్పాటు చేయకలేపోయారన్నారు. చెరువు కట్ట ప్రమాదకరంగా ఉన్నప్పుడు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్చరిక బోర్డులు, భారీకేడ్ల వంటివి ఏర్పాటు చేయకపోవడంపై స్థానికులు మండ పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యవైఖరి వలనే తండ్రికొడుకులు మృత్యువాత గురైయ్యారనే విమర్శలు వెలువడ్డాయి.

### బిసిలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో..

# ప్రభుత్వం నాటకాలు ఆడుతోంది

### రైతులు, విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదు

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాటకాలడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా.దాసోజు శ్రావణ్ అన్నారు. సోమవారం తెలంగాణ శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల సంఖ్యను సరిగ్గా అంచనా వేయడానికి కూడా సామర్థ్యం లేదని పేర్కొన్నారు. బీసీ ప్రజల భావోద్వేగాలను దృష్టిలో ఉంచకపోవడం, రాష్ట్రపతి వద్ద బిల్ ఉన్నప్పటికీ జంతర్మంతర్ వద్ద ధర్నాలు, ఆర్డినెన్సు ద్వారా నాటకాలు సృష్టిస్తున్నారనీ తెలిపారు. బీసీ బిల్లుకు పార్టీ తరఫున మద్దతు ఇవ్వగా, బీసీ ఆర్డినెన్సుకు కూడా మద్దతు ఇచ్చారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజ్యాంగాన్ని గౌరవించడం అసంపూర్ణం అని స్పష్టం చేశారు. కేబినేట్ మంత్రులు సరైన పద్ధతులు పాటించడం లేదని ఆయన మండిపడ్డారు. బుసాని వెంకటేశ్వర్ రావు సర్వేలో 160 కోట్లు వ్యయం చేయబడినప్పటికీ తప్పుడు సర్వే చూపించబడిందని, 2014లో కేసీఆర్ చేసిన సర్వేతో పోలిస్తే పెద్ద తేడా ఉందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల విషయంలో ఆసక్తి చూపకపోవడం, కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉన్నా కూడా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణలో చీకటి వ్యవహారాలను కొనసాగిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ సేవలను తగ్గించడానికి, తప్పుడు సర్వేలు, అసమర్థ నిర్ణయాలతో ప్రజలపై బురద జల్లుతున్నారని, రాష్ట్ర పంట ఉత్పత్తి, రైతుల సమస్యలు, గురుకుల హాస్టల్స్‌లో విద్యార్థుల భోజనం, ఆరోగ్య సమస్యలు ప్రభుత్వ నిరక్ష్యానికి ప్రత్యక్ష ఉదాహరణలు అని డా. శ్రావణ్ తెలిపారు. ఈ అసమర్థత, నాటకాలు, రాజ్యాంగం పట్ల ఆసక్తి లేకపోవడం రాష్ట్రానికి, ప్రజలకు నష్టాన్ని కలిగిస్తున్నదన్నారు.

## బాసర జ్ఞానసరస్వతి ఆలయ ప్రత్యేక అధికారిగా భైంసా సబ్‌కలెక్టర్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**బాసరలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జ్ఞాన సరస్వతి దేవాలయం ప్రత్యేక అధికారిగా భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ నియమితులయ్యారు. ఐఎఎస్ అధికారి అయిన సంకేత్ కుమార్‌ను బాసర సరస్వతి ఆలయ ప్రత్యేక అధికారిగా నియమిస్తూ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఆదేశాలు జారీచేశారు. బాసర సరస్వతి ఆలయానికి రెండేళ్లుగా ప్రత్యేక అధికారి లేకపోవడంతో ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు అందాయి. ఇందులో పారిశుధ్యంతో పాటు స్థానిక సమస్యలవే ఎక్కువగా వున్నాయి. ఈ నేపథ్యంలోనే బాసర సరస్వతి ఆలయ ప్రత్యేక అధికారిగా సంకేత్ కుమార్‌ను నియమించిన కలెక్టర్ దేవాలయ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఆలయ పరిశుభ్రత, భద్రత, ప్రజా సౌకర్యాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. పండగల సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.




సోమవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 'ఆత్మగౌరవ సభ'లో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరామ్, సంఘం చైర్మన్ లచ్చిరెడ్డి తదితరులు

## సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి పెన్షన్ పొందడం కూడా హక్కే

### తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్

**హైదరాబాద్(చిక్కడపల్లి) , సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఉపాధి హక్కు జీవించే హక్కులో అంతర్భాగం అని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని, అందులో భాగంగా పెన్షన్ పొందడం కూడా హక్కు అని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసిందని తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అభిప్రాయపడ్డారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలలో తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సిపిఎస్ సాధన ఉద్యమంలో భాగంగా 'ఆత్మగౌరవ సభ' జరిగింది. సభలో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ కొత్త పెన్షన్ పథకం కింద రిటైర్డ్ అయిన వారికి వెయ్యి, రెండు వేలకు మించి వచ్చే పరిస్థితి లేదని, మార్కెట్ ఆటుపోట్లపై ఆధారపడి కొత్త పెన్షన్ వస్తుందని, ఇది ఉద్యోగులకు నష్టం కలిగించే అంశం, పాత పెన్షన్ పథకం ప్రకారం మాత్రం ఫిక్స్‌డ్ పెన్షన్ ఉంటుందన్నారు. గౌరవప్రదమైన పెన్షన్ గౌరవప్రదంగా బ్రతకడానికి కావాలి. ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వానికి అన్ని సంఘాలు కలిసి టెక్నికల్ గా తెలియజేసే ప్రయత్నం చేద్దామని, ప్రభుత్వానికి వాస్తవాలు అర్థం చేయించే విధంగా తనవంతు తోడ్పాటును అందిస్తానన్నారు. శాసనమండలి సభ్యుడు మల్క కొమరయ్య మాట్లాడుతూ గత ఇరవై ఏళ్లుగా పాత పెన్షన్ కోసం కొట్లాడుతున్నారు. మీరు ఏ విధమైన పోరాటం చేసినా నా మద్దతు ఉంటుంది. ఈ వారంలో పాత పెన్షన్ పథకం అమలు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కలుస్తాను. సభలు, సమావేశాల ద్వారా ప్రభుత్వానికి పాత, కొత్తపెన్షన్‌పై అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు తీసుకోవాలన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు కాంగ్రెస్ నివాళి

**హైదరాబాద్,సెప్టెంబరు1, ప్రభాతవార్త:** పేదల పెన్నిధి, ప్రజా పాలనకు నిలువెత్తు నిదర్శనం మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా స్మరించుకున్నారు. ఆరోగ్యశ్రీ, గృహనిర్మాణ పథకం, ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణ మాఫీ వంటి సంక్షేమ పథకాలు లక్షలాది కుటుంబాలకు ఆశాకిరణాలుగా మారాయని గుర్తుచేశారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఆయన మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.

## 'మిస్టర్ గాంధీ.. మీ సిఎం ఏం చేస్తున్నారో మీకు తెలుసా'

### రాహుల్‌కి ట్యాగ్ చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సిబిఐ తో విచారణ జరిపిస్తానని శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కీలక ప్రకటన పై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు కాంగ్రెస్ సెటైర్లు సంధించారు.సత్యమేవ జయతే అంటూ కెటిఆర్ ఓ ఆసక్తికర ట్వీట్ ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అందులో కాళేశ్వరంను సిబిఐ కి అప్పగించాలని తెలంగాణ కరెన్సీ మేనేజర్ (సిఎం) నిర్ణయం తీసుకున్నారు. విపక్ష పార్టీలను నాశనం చేసే సెల్‌గా సిబిఐని గతంలో రాహుల్ గాంధీ అభివర్ణించారు. మిస్టర్ గాంధీ మీ సిఎం ఏం చేస్తున్నారో మీకు తెలుసా? అని కెటిఆర్ ప్రశ్నించారు. అయితే, ఎన్ని కుట్రలు చేసినా సరే, రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం చేస్తామని, న్యాయయ వ్యవస్థ, ప్రజలపై మాకు నమ్మకం ఉంది అని ట్వీట్ లో పేర్కొన్నా రాయన. ఇదిలా ఉంటే.. గతంలో దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రభావితం చేస్తోందని చేసిన ట్వీట్ తాలుకా స్క్రీన్ షాట్ ను కెటి ఆర్ తన ట్వీట్ లో పోస్ట్ చేశారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని సిబిఐ,ఇడిలతో ఖూనీ చేస్తోందని రాహుల్ గగ్గోలు పెట్టేవారు.సిబిఐ, ఇడిలాంటి దర్యాప్తు సంస్థలను రాజకీయంగా దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష నేతలపై టార్గెట్ చేస్తున్నారని గతంలో రాహుల్ గాంధీ పలుమార్లు ఆరోణలు చేశారు.

# అనుమతుల పేరుతో వేధింపులు తగదు

### ఎన్‌ఒసి జారీలో అలసత్వంపై సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

### ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అనుమతులు ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** బహుళ అంతస్తుల భవనాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి అనుమతుల జారీ విషయంలో జాప్యంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ పరిధిలో బిల్డ్ నౌ కింద పనుల అనుమతుల విషయంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం సమీక్షి ంచారు. బహుళ అంతస్తుల భవనాలు, గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణం, ఇతర అనుమతుల విషయంలో ఉద్దేశపూర్వకంగా కొందరు అధికారులు అలసత్వం చూపుతున్నారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అనుమతుల జాప్యంలో అలస్యానికి కారకులను గుర్తించి వారిని సరెండర్ చేయాలని హెచ్ఎండీఏ కార్యదర్శి ఇలంబర్తిని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ విభాగం అధికారులపై పలు ఆరోపణలు వస్తున్నాయని... వాటిని ఎంతమాత్రం సహించేది లేదని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులు, నాలాల, ఇతర నీటి వనరులకు సంబంధించి లైడార్ సర్వేను తక్షణమే చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమగ్రమైన వివరాలున్నప్పుడు మాత్రమే ఎటువంటి వివాదాలకు తావుండదని అన్నారు. ఈ విషయంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, ఇరిగేషన్ అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం హెచ్ఎండీఏ సెక్రటరీని ఆదేశించారు. సమీక్షలో హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బలపర్చాలి

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**దేశంలో పౌర హక్కులు రాజ్యాంగ సంస్థల అస్థిత్వం నిలుపుకొనేందుకు ఉపరాష్ట్రపతిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గెలుపొందాల్సిన అనివార్య పరిస్థితి దేశంలో నెలకొందని అందుకే పార్టీలకు అతీతంగా ఆయన అభ్యర్థిత్వం బలపరచాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని సోమవారం ఉదయం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీలు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూదేశంలో పేరొందిన న్యాయవేత్తలలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఒకరని అటువంటి నేపద్యం కలిగిన వ్యక్తిని బలపర్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆకాంక్షి ంచారు.

ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేసి ఉన్నత విలువలకు పెద్ద పీట వేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు నందించాలని ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోబోతున్న ఓటర్లకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## వ్యవసాయ శిక్షణ సంస్థ బలోపేతానికి కృషి

### హైదరాబాద్‌లో రైతు కమిషన్ పరిశీలనలో చైర్మన్ కోదండరెడ్డి వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** వ్యవసాయ యాజమాన్య, విస్తరణ శిక్షణ సంస్థను మరింతగా బలోపేతానికి కృషి చేస్తానని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్‌లోని మలక్‌పేటలో సంస్థను రైతు కమిషన్ పరిశీలించింది. ఈ సందర్భంగా రెండు గంటలపాటు వ్యవసాయ శిక్షణ సంస్థలో వివిధ విభాగాలపై కమిషన్ బృందం ఆరా తీసింది. అనంతరం వ్యవసాయ అధికారులకు, రైతులకు ఎంతగానో ఉపయోగపడే శిక్షణ సంస్థ నిరాదరణకు గురైందని అధికారులు కమిషన్ దృష్టికి తీసుకవచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో 1985 లో




ఏర్పాటైందని, వ్యవసాయ రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులకు, ఆదర్శ రైతులకు సాగులో నూతన పద్ధతులపై శిక్షణ ఇచ్చేవారని వివరించారు. చాలా సందర్భాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులు కూడా సమేటికీ వచ్చి శిక్షణ తరగతుల్లో పాల్గొనే వారని, కానీ గత పదేండ్ల కాలంలో సమేటీ వైభవాన్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డీఎన్ఏ ఫింగర్‌ప్రింట్స్, ఫర్టిలైజర్ కోడింగ్ సెంటర్, బయో ఫెస్టిసైడ్ ల్యాబ్, ఫెస్టిసైడ్ టెస్టింగ్ కోడింగ్ సెంటర్, లైబ్రరీలను తనిఖీ చేసింది. జన్యు మార్పిడి ఇష్యూస్, పత్తి, మొక్క జొన్న, పొద్దుతిరుగుడు, మిర్చి, వరి వంగడాల డిఎన్ఏ పరిశోధనలు ఎక్కువగా ఈ శిక్షణ సంస్థలో జరుగుతాయని కమిషన్‌కు తెలిపారు. అదేవిధంగా దేశంలోనే హెచ్‌డి కాటన్‌ను టెస్ట్ చేసి గుర్తించిన డిఎన్ఏ ల్యాబ్ గా పేరుందని, కానీ గత పదేండ్ల కాలంలో నిధులు, నియామకాలు లేక సమేటి ఆగమైందని ఆరోపించారు. ప్రస్తుతం సమేటి వున్న భవనం కూడా శిథిలా వ్యవస్థకు చేరింది.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చూస్తామని కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. పూర్తి స్థాయిలో నివేదిక రూపొందించడానికి సమేటి అధికారులు లిఖిత పూర్వకంగా సమాచారం ఇవ్వాలన్నారు. కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్, సమేటి డైరెక్టర్ నర్సింహా రావు, ఎడిఏ సుధాకర్ బాబు, డిఎన్ఏ ల్యాబ్ ఇంచార్జి కవిత, బయోఫెస్టిసైడ్ ఇంచార్జి సంధ్య, అసిస్టెంట్ డైరెక్టర్ ఫర్టిలైజర్ కోడింగ్ రమాదేవి, అగ్రికల్చర్ అధికారులు హరివెంకట ప్రసాద్,శ్రావణి తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భూదాన్ భూముల వ్యవహారంలో కీలక పరిణామం

### మునవర్‌ఖాన్ దంపతుల రూ.4.08 కోట్ల ఆస్తులు జప్తు చేసిన ఇడి

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన భూదాన్ భూముల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కే సుకు సంబంధించి తప్పుడు పత్రాలతో భూదాన్ భూములు కాజేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నగరంలోని టోలిచౌకి ప్రాంతానికి చెందిన మ హమ్మద్ మునావర్ ఖాన్ అతడి భార్య ఫైకా తహాఖాన్‌కు సంబంధించిన నాలుగు కోట్ల 80 లక్షల రూపాయల విలువైన ఆస్తులను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) సోమవారం నాడు జప్తు చేసింది. ఈ ఆస్తులు టోలిచౌకితో పాటు బంజారాహిల్స్‌లో వున్నాయని ఈడీ తె లిపింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలో గల 50 ఎకరాల భూదాన్ భూమిని తప్పుడు పత్రాలతో సొంతం చేసుకోవడంతో పా టు దీనిని బ్యూరోక్రాట్లతో పాటు బడా వ్యాపారులకు, కొందరు నాయకులకు మునావర్ ఖాన్ దంపతులు అమ్మినట్లు ఈడీ గుర్తించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో మునావర్ ఖాన్ దంపతులతో పాటు వీరికి సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులపై మహేశ్వరం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. నాగారంలోని సర్వే నంబర్ 181లో భూదాన్ భూమిని ఖదీరున్నీసా అనే మహిళ పేరిట రెవెన్యూ రికార్డులో కొందరు అధికారులు మార్చినట్లు పోలీసుల విచారణలో వెలుగు చూసింది. ఇదే భూమిలో కొంత భాగాన్ని రాష్ట్రంలోని సీనియర్ ఐఎస్, ఐపిఎస్ అధికారులకు మునావర్ ఖాన్ దంపతులు మరికొందరు కలిసి అమ్మినట్లు ఇడి విచారణలో తేలింది.. ఈ క్రమంలోనే మునావర్ ఖాన్ దంపతులపై ఈడీ మనీ లాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ చేబట్టింది. ఇక భూదాన్ భూముల విషయానికి వస్తే మహేశ్వరం మండలంలోని నాగారం గ్రామంలో సర్వే నంబ ర్ 181, 182లో సుమారు 103 ఎకరాల భూమి వుంది. ఈ భూములు పూర్తిగా భూదాన్ ట్రస్టుకు చెందినవిగా రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి.ఈ కేసులో తాజాగా మునవర్ ఖాన్ దంపతుల రూ.4.08 కోట్ల ఆస్తులను ఈడీ జప్తు చేయడంతో భూదాన్ భూముల వ్యవహారం మరో మలుపు తిరిగింది.

## బిసిలను మూడు పార్టీలు మోసం చేస్తున్నాయి

### బిసి మేధావుల సదస్సులో జస్టిస్ వి.ఈశ్వరయ్యగౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మూడు పార్టీలు బీసీల రిజర్వేషన్ల విషయంలో మోసపూరిత వైఖరి అవలంబిస్తున్నారని పలువురు బీసీ మేధావులు విమర్శించారు. ఇంటలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో



బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం సమావేశంలో పాల్గొన్న జస్టిస్ వి.ఈశ్వరయ్యగౌడ్, టీ.చిరంజీవులు,బాలగౌని బాల్‌రాజ్ గౌడ్ తదితరులు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు సాధ్యాసాధ్యాలపై సోమవారం సోమాజిగూడలో ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టీ.చిరంజీవులు మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు విషయంలో బిజెపి, కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బీసీల రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ మొదట బిల్లు తేవడం తర్వాత ఆర్డినెన్స్ తేవడం, తర్వాత మల్లి జీవో తెస్తానడం వారి అసంబద్ధ విధానాలకు ఉదాహరణలని చెప్పారు. దేశంలో ఇప్పటికే 10 రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్ల ను యాభై శాతం సీలింగ్ పేరు తో కోర్టులు కొట్టివేసాయని,అందుకే తాము మొదటి నుంచి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ముస్లింల పేరు చెప్పి బిజెపి బీసీలకు రిజర్వేషన్లు రాకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపిం చారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్యగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టకుండా దగా చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ బిజెపిలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని చెప్పారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్ రాములు, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్,గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్,బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు,కెవి గౌడ్,చెన్న శ్రీకాంత్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ (బీపీఎఫ్) నేతలు ఎస్.దుర్గయ్యగౌడ్, చేనేత సంఘం అధ్యక్షులు, కర్నాటి మనోహర్, ఎర్రమాద వెంకన్న,డాక్టర్ అవ్వారు వేణు, బొల్లంపల్లి ఆంజనేయులు, కొండల్‌గౌడ్, బత్తిని కీర్తి లత తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూళ్ల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు విడుదల చేయాలి

### ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని మోడల్స్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను వెంటనే విడుదల చేయాలని ఆదిలాబాద్- నిజామాబాద్-కరీంనగర్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. గత ఆరు నెలలుగా జీతాలు లేక ఉద్యోగులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతూ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వారికి వెంటనే పెండింగ్ జీతాలను విడుదల చేయాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల దుస్థితిపై ముఖ్యమంత్రికి సోమవారం వినతి పత్రాన్ని సమర్పించి వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరినట్టు ఎమ్మెల్సీ తెలిపారు. గత 12 సంవత్సరాలుగా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు, నైట్ వాచ్‌మెన్‌లతో సహా దాదాపు 800 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది అంకితభావంతో సేవలందిస్తున్నారని తెలిపారు. గత ఆరు నెలలుగా వారి జీతాలు ప్రభుత్వం విడుదల చేయడం లేదని.. దాంతో వారి కుటుంబాలు భరించలేని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాఠశాలలకు వెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతున్నాని తెలిపారు. అనేకసార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు.

తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న అన్ని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేస్తే తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సుమారు 800 కుటుంబాలకు ఉపశమనం లభించడమే కాకుండా పాఠశాలలు సజావుగా, అంతరాయం లేకుండా పనిచేస్తాయన్నారు.

## ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

### బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో 10 సంవత్సరాల పాటు నానబెట్టింది. కానీ ఉద్యోగాలు కల్పించలేదు. గత పదేళ్లుగా ప్రతి సంవత్సరం 8,000 మంది ఉద్యోగులు రిటైర్మెంట్ అయ్యారు. ఇప్పుడు సుమారుగా 80,000 ఉద్యోగాలు రావాలన్నారు. ఆ ఉద్దేశంతోనే ప్రతి ఒక్కరూ ఉద్యోగం సాధించాలనే తపనతో, తమ తల్లిదండ్రులను కష్టపెట్టకూడదనే ఉద్దేశంతో హైదరాబాద్ వచ్చి, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 కోచింగ్‌లు తీసుకున్నారని అన్నారు. చాలామంది నిరుద్యోగులు రూ.5,000తో భోజనంతో సర్దిపెట్టుకుని, ఎట్టి పరిస్థితుల్లోనైనా ఉద్యోగం సాధించాలని తపనపడుతూ కష్టపడ్డారు. టిఎస్‌పిఎస్‌సిలో ఇప్పటివరకు 30 లక్షల మంది ఎన్‌రోల్ అయ్యారని, ఇంకా ఎన్‌రోల్ కానివారు కూడా 15 నుంచి 20 లక్షల మంది ఉన్నారన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా మారిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో ఏదైతే చేయలేకపోయిందో, కాంగ్రెస్ పార్టీ చేస్తామని చెప్పిందన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు ఇచ్చారు. కానీ ఆ డిక్లరేషన్ అమలు కాలేదు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కూడా అసెంబ్లీలో చెప్పారు. దీంతో చాలా మంది నిరుద్యోగులు హ్యాపీగా ఫీల్ అయ్యారు. కానీ వాస్తవం వేరేలా ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 48,000 ఉద్యోగాలు ఇస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 13,000 ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపేసుకుందన్నారు.

అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చి, మా అకౌంట్లలో వేసుకోండి అని ప్రపోజల్ పెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక్కొక్కరు.. ఒక్కో మంత్రి ఒక్కోలా చెబుతున్నారు. ఒకరు 60,000 ఉద్యోగాలు ఇచ్చామని, ఇంకొకరు 65,000 ఉద్యోగాలు ఇచ్చామని అంటున్నారు. మరొకరు 70,000 ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారు. మంత్రి శ్రీధర్ బాబు చెప్పిన దానిని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పునరావృతం చేస్తున్నారు. తర్వాత బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ 1 లక్ష ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు.

# చిన్నారులను అపహరించి విక్రయిస్తున్న ముఠా అరెస్టు

### తల్లిదండ్రుల చెంతకు ఆరుగురు చిన్నారులు

### కిడ్నాప్ ముఠాలో కీలకంగా సిద్దిపేట డాక్టర్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** చిన్నారులను కిడ్నాప్‌చేసి పిల్లలు లేని తల్లిదండ్రులకు విక్రయిస్తున్న ఓ నలుగురు సభ్యుల ముఠాను చందానగర్ పోలీసులు అరెస్టు



తల్లిదండ్రుల చెంతకు చేరిన కిడ్నాప్‌కు గురైన పలువురు చిన్నారులు

చేశారు. వీరి నుంచి ఆరుగురు చిన్నారులను పోలీసులు కాపాడారు. అరెస్టు చేసిన వారిలో సిద్దిపేటలో నర్సింగ్ క్లినిక్ నిర్వహించే ఓ డాక్టర్ ఉండగా, కిడ్నాప్ ముఠాలో డాక్టర్ కీలక పాత్ర పోషించి నట్లు గుర్తించారు. ఐదేళ్లుగా చిన్నారుల కిడ్నాప్‌కు ఈ ముఠా పాల్పడుతుండగా, లింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద బాలుడి కిడ్నాప్ పోలీసులకు పట్టించింది. కాగా పోలీసు విచారణలో ఓ కర్కశ తండ్రి నిర్వాకం సైతం బహి ర్గతమైంది. రోజుల వయస్సు ఉన్న ఇద్దరు కన్నబిడ్డలను ఈ ముఠాకు విక్రయించిన విషయం వెలుగు చూడగా, సదరు తండ్రి మీద పోలీసులు కేసు నమోదు చేశారు. చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలు సోమవారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి వినీత్ వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో నివాసం ఉండే చిలుకూరి రాజు ఆయుర్వేదిక్ మందుల స్టాల్ నిర్వహిస్తుంటాడు. ఇతని వద్దకు పటాన్‌చెరుకే చెందిన కూరగాయల వ్యాపారి మహ్మద్ ఆసిఫ్ మందుల కొనుగోలుకు వస్తుండగా, ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. కాగా ఆసిఫ్ అత్త మెదక్ జిల్లా సిద్దిపేటలో ఉన్న ఓ నర్సింగ్ క్లినిక్‌లో ఆయాగా పని చేస్తున్నది. ఆసిఫ్‌కు అక్కడి డాక్టర్ రిజ్వానా పరిచయం అయ్యింది. ఢిల్లీలో బిఎఎంఎస్ ప్రాక్టీస్ చేసినట్లు చెప్పుకుంటున్న రిజ్వానా సిద్దిపేటలో నర్సింగ్ క్లీనిక్ నిర్వహిస్తున్నది. తనవద్దకు వచ్చే పిల్లలు లేని తల్లి దండ్రులకు చిన్నారులను విక్రయిం చేందుకు బేరం మాట్లాడుకునేది. అనంతరం విషయాన్ని ఆసిఫ్‌కు చెప్పగా, ఆసిఫ్ రాజుకు కిడ్నాప్ పని అప్పగించే వాడు. రాజు స్థానికంగా రైల్వే స్టేషన్లు, వలస కూలీ కాలనీల్లో రెక్కీ నిర్వహించి ఒంటరిగా ఉన్న ఐదేళ్ల లోపు చిన్నారులను కిడ్నాప్‌చేసి ఆసిఫ్‌కు అప్పగించే వాడు. ఆసిఫ్ సదరు చిన్నారులను రిజ్వానా చెప్పిన వారికి డబ్బు తీసుకొని విక్రయించేవాడు.

ఇదే క్రమంలో గత నెల 26న లింగంపల్లిలో ఇంటిబయట ఆడుకుం టున్న అఖిల్(5)ను రాజు, అతని స్నేహితుడు మూసాపేట్‌లో ఉంటూ మేస్త్రీగా పనిచేసే నర్సింహారెడ్డితో కలిసి కిడ్నాప్ చేసి ఆసిఫ్‌కు అప్పగించాడు. అఖిల్‌ను రిజ్వానా సూచన మేరకు ఆసిఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లక్ష్మి అనే మహిళకు 7 లక్షల రూపాయలకు విక్రయించాడు. కాగా అఖిల్ కనిపించకుండా పోవడంతో చందానగర్ పోలీసులకు బాలుడి తల్లి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బ ృందాలతో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో కిడ్నాప్ ముఠా పోలీ సుల చేతికి చిక్కగా, వారు వెల్లడించిన సమాచారంతో ఈ ముఠా కిడ్నాప్ చేసిన ఆరుగురు చిన్నారులను కాపాడారు. ఐదేళ్లుగా ఈ ముఠా చిన్నారుల కిడ్నాప్‌కు పాల్పడు తున్నట్లు వెల్లడించారు. ఓ ఇద్దరు నెలల వయస్సు ఉన్న చిన్నారులను కన్నతండ్రే ఈ ముఠాకు విక్రయించగా, సదరు చిన్నారులను పిల్లలు లేని తల్లిదండ్రులకు ఈ ముఠా అమ్మినట్లుగా విచారణలో తెలిపారు. మొత్తం 6గురు చిన్నారులను రక్షించిన పోలీసులు డిసిపిఓ ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో తల్లిదండ్రులకు అప్పగించడంతో పాటు తల్లిదండ్రులను గుర్తించని చిన్నారులను రెస్క్యూ హోంకు తరలించారు. అరెస్టయిన నలుగురు నిందితులు రాజు, ఆసిఫ్, రిజ్వానా, నర్సింహారెడ్డిలను రిమాండ్‌కు తరలించిన పోలీసులు బాలరాజు కోసం గాలింపు చేపట్టారు. ఈ ముఠా నుంచి చిన్నారులను అక్రమంగా దత్తత తీసుకున్న తల్లిదండ్రుల మీద కేసులు నమోదు చేస్తామని డిసిపి తెలిపారు.

### ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే

## అక్టోబరు 12న చలో హైదరాబాద్ చేపడుతాం

### హెచ్చరించిన రాష్ట్ర ఉద్యోగుల జెఎసి

**హైదరాబాద్(చిక్కడపల్లి), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రాష్ట్రంలో 2 లక్షల 50 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఉరితాడుగా మారిందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు అన్నారు. ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్స్, కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ సమితి(తెలంగాణ ఉద్యోగుల జేఏసీ) ఆధ్వర్యంలో 'పాత పెన్షన్ సాధన పోరాట సభ' సోమవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో జరిగింది. పోరాట సభలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగులు పెద్దఎత్తున తరలి వచ్చారు. జేఏసీ అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్ రావు, చావ రవి, వంగ రవీందర్ రెడ్డి, సదానందం గౌడ్, పి దామోదర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, అనిల్ కుమార్, మధుసూదన్ రెడ్డి, లింగారెడ్డి, దామోదర్ రెడ్డి, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, కె రమేష్, సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. రేపు సెక్రటేరియట్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తో భేటి అవుతున్నామని , తమ సమస్యలు పరిష్కారం కాకపోతే... అక్టోబర్ 12న లక్షలాది ఉద్యోగులతో చలో హైదరాబాద్ పిలుపునిస్తామని వారు స్పష్టంచేశారు.




సోమవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో జరిగిన తెలంగాణ ఉద్యోగుల జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన 'పాత పెన్షన్ సాధన పోరాట సభ'లో పాల్గొన్న చైర్మన్ మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు తదితరులు

# విక్రాంత్ రుద్ర 'అర్జున్ చక్రవర్తి' థాంక్స్‌మీట్..

విక్రాంత్‌రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాతశ్రీనిగుబ్బలనిర్మించారు. 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ అందుకున్న ఈ సినిమా ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని అందుకుంది. ప్రేక్షకులు, విమర్శకుల నుండి అద్భుతమైన స్పందనను పొందింది. సినిమా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యంలో మేకర్స్ థాంక్‌యూమీట్ నిర్వహించారు. థాంక్‌యూ మీట్లోడైరెక్టర్ విక్రాంత్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమా చూసినఆడియన్స్ అద్భుతంగా ఉందని చెబుతున్నారు. చాలా గ్రేట్ ఫిల్మ్ అంటున్నారు. ప్రేక్షకుల రెస్పాన్స్ చాలా అద్భుతంగా ఉంది. అయితే ఇంకా చాలామంది సినిమా చూడలేదు. తప్పకుండా ఈ సినిమా చూడాలని, మమ్మల్నిప్రోత్సహించాలని కోరుకుంటున్నాను. మీ అందరూ ప్రోత్సహిస్తేనే, ప్రేక్షకులు ఆదరిస్తేనే మాఅందరికీ మరో సినిమా తీయడానికి ప్రోత్సాహం దొరుకుతుంది. ప్రేక్షకులు సినిమాని ఆదరించి కలెక్షన్స్ ఇవ్వగలిగితేనే ఇలాంటి మంచి సినిమాలు మీ ముందుకు వస్తాయి.సినిమాకి అద్భుతమైనరివ్యూస్ ఇచ్చిన మీడియా వారందరికీ ధన్యవాదాలు. మా నిర్మాత శ్రీని లేకపోతే ఈ సినిమా ఉండేది కాదు. ఎక్కడ రాజీ పడకుండా సినిమాలు తీశారు. మా టీం లేకపోతే ఈ సినిమా ముందుకు వచ్చేది కాదు. టీంలో పనిచేస్తున్న ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్య వాదాలు. ఈ సినిమా మా హీరో గురించి, మా నిర్మాత గురించి చూడాలని కోరు కుంటున్నాను. ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పని చేశారు. విజయ్ ఆరేళ్లపాటు ఈ సినిమాకి డెడికేటెడ్‌గా పనిచేశారు. తప్పకుండా



సినిమా చూడండి. దయానంద్ చాలా సపోర్ట్ చేశారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా తెలుగు నేర్చుకుంది సిజా. చాలా అద్భుతంగా నటించింది. మాకుసపోర్ట్‌చేసిన హనురాఘవపూడికి, వెట్రి మారన్‌కి, అడవిశేష్‌కి, సంపత్ నందికి, హృదయ పూర్వక ధన్య వాదాలు. ఈ సినిమాకి ఇండస్ట్రీ నుంచి కూడా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. అందరూ సినిమాని థియేటర్స్‌లో చూడాలని కోరుకుంటున్నాను. హీరో విజయరామరాజు మాట్లాడుతూ,. ఈ సినిమాకి సపోర్ట్‌చేసినమీడియా మిత్రులందరికీ థాంక్స్. ఆరు సంవత్సరాల కష్టానికి ఇంత అద్భుత మైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా అనిపించింది. మాకు సపోర్ట్ చేసిన హనురాఘవపూడికి, వెట్రిమారన్‌కి, అడివి శేష్‌కి, సంపత్ నందికి హృదయపూర్వక ధన్యవాదాలు. సినిమాను చూసిన ప్రతి ఒక్కరు చాలా అద్భుతంగా ఉందని చెబుతున్నారు. ఈ సినిమాలో నేను ఏదైనా పెర్ఫార్మన్స్ చేశాను అంటే ఆ క్రెడిట్ అంతా మా డైరెక్టర్‌కి దక్కుతుంది. మా నిర్మాత శ్రీనికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆయన లేకపోతే ఈ సినిమా వచ్చేది కాదు. నేను ఎంత కష్టపడినా మా వెనక ఉండి ఒక కొండంత ధైర్యంతో నడిపించారు. ఒక సినిమా ప్రేక్షకులు ముందుకు తీసుకు రావడానికి ఎంత కష్టపడాలో అందరికీ తెలుసు. ఆరేళ్లుగా మా నిర్మాత ఈ సినిమా బరువుని మోసారు. ఆయన ఎంతకష్టపడ్డారో మాకు తెలుసు. ఆయన జీవితాంతం నా గుండెల్లో ఉంటారు. ఈ సినిమాకి మంచి పాజిటివ్ రివ్యూస్ ఉన్నాయి. తప్పకుండా చూడండి. చాలా మంచి సినిమా చూసామనే అనుభూతి కలుగుతుంది. హీరోయిన్ సిజా రోజ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇది నాకు చాలా స్పెషల్ ఫిలిం. ఈ సినిమాతో తెలుగులోకి రావడం చాలా ఆనందంగా ఉంది. నా తొలితెలుగు సినిమా ఇంత మంచి అద్భుతమైన రివ్యూస్ తెచ్చుకోవడం చాలా ఆనందంగా ఉంది. నాకు ఈ సినిమా అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. దేవిక పాత్రలో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను. నిర్మాత శ్రీని ఈ సినిమాని గ్రేట్ విజన్ తో నిర్మించారు. విజయ్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. తప్పకుండా థియేటర్స్‌లో చూసి ఇంకా పెద్ద విజయాన్ని అందిస్తారని కోరు కుంటున్నాను. నిర్మాత శ్రీనిగుబ్బల మాట్లా డుతూ. సినిమాని సపోర్ట్ చేసిన మీడియా మిత్రులు అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమాకి వచ్చిన రివ్యూస్, మేము ఇన్స్టాగ్రామ్‌లో చేసిన సర్వే ఎగ్జాక్ట్ మ్యాచ్ అయ్యే అయ్యాయి. ఇంత అద్భుతమైన స్పందన ఇచ్చిన మీడియా మిత్రులకు నమస్కరిస్తున్నాను. యుఎస్‌లో ఇండియాలో ఫ్రెండ్స్ ఫ్యామిలీ మెంబర్స్ సపోర్ట్ చేసి ఎంకరేజ్ చేశారు. సినిమాకి సపోర్ట్ చేసిన (యాక్టర్‌దయానంద్ రెడ్డి మాట్లాడుతూ, సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. చూసిన ప్రతి ఒక్కరూ చాలా బాగుందని చెప్తున్నారు. దాదాపు వంద సినిమాలు చేశాను. అన్ని సినిమాల్లో కల్లా ఇది నాకు చాలా స్పెషల్ మూవీ. ఇందులో రంగయ్య క్యారెక్టర్ నా కెరియర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ థాంక్ యూ మీట్ లో మూవీ యూనిట్ అందరూ పాల్గొన్నారు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' పోస్టర్ రిలీజ్



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్‌శంకర్ దర్శకత్వంలో రూపొందు తోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటిసంచలన విజయం తరువాత పవన్‌కళ్యాణ్ హరీష్‌శంకర్ కలయికలో వస్తున్న 'ఉస్తాద్‌భగత్ సింగ్' చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు(సెప్టెంబర్ 2) సందర్భంగా తాజాగా ఈ చిత్రం నుండి ప్రత్యేకపోస్టర్‌నువిడుదల చేశారు. త్రీపీస్‌సూట్, టోపీతోపూర్తిగా నల్లటిదుస్తులు ధరించి పవన్‌కళ్యాణ్ చాలా అందంగా కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ తన ప్రత్యేకమైన స్టైల్, స్వాగ్ కు ప్రసిద్ధి చెందారు. తాజాగా విడుదలైన ఈ పోస్టర్ దానిని మరో స్థాయికి తీసుకెళుతుంది. తన సినిమాలలో హీరోలను అద్భుతంగా చూపించడంలో పేరుగాంచిన హరీష్ శంకర్ పవన్‌కళ్యాణ్‌కోసం తనలోని అభిమానిని బయటకు తీసుకువచ్చి, 'ఉస్తాద్ భగత్ సింగ్' లోని ఓ పాట స్టిల్‌తో అభిమానులందరికీ మరిచిపోలేని పుట్టినరోజు విందును ఇచ్చారు. అభిమానులు మరియు ప్రేక్షకుల నాడి మరెవరికీ తెలియనంతగా తనకు తెలుసని, ఈ పోస్టర్‌తో మరోసారి నిరూపించారు హరీష్ శంకర్. సెప్టెంబర్ 6న ఈ సినిమా కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు చిత్రీకరణలో పాల్గొంటారు. రాబోయే షెడ్యూల్‌తో టాకీ భాగం దాదాపు పూర్తవుతుంది.'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు.. మాస్ ప్రేక్షకులు, యాక్షన్ ప్రియులు మెచ్చేలా ఈ చిత్రం ఉంటుందని నిర్మాతలు హామీ ఇచ్చారు.'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాకి అత్యున్నత స్థాయి సాంకేతిక బృందం పనిచేస్తోంది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్‌లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. అయనంక బోస్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తుండగా, నీతా లుల్లా కాస్ట్యూమ్స్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. కె. దశరథ్, రమేష్ రెడ్డి కథనం రాయగా, ప్రవీణ్ వర్మ, చంద్రమోహన్ రచనా సహకారం అందిస్తున్నారు. కళా దర్శకుడిగా ఆనంద్ సాయి వ్యవహరిస్తున్నారు.

# యూత్ ఆడియన్స్‌ని కట్టిపడేసే లిటిల్ హార్ట్స్

90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్.. ఫేమ్ మౌళి తనుజ్,అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్" ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండరూపొందించారు.90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్.. ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్‌గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ షేర్ చేసుకున్నారు బన్నీ వాస్, వంశీ నందిపాటిప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీ వాస్ మాట్లాడుతూ,"లిటిల్ హార్ట్స్" మూవీ బాగుందని వంశీ నందిపాటి చెప్పాడు. ఆ తర్వాత ఆదిత్య హాసన్ వచ్చి మూవీ గురించి వివరించాడు. సినిమా చూశాను చాలా బాగుంది. వంశీ చెప్పింది కూడా ఈ మూవీ గురించే కదా అనుకున్నాను. కంటెంట్ బాగుంది. థియేట్రికల్ గా రిలీజ్ చేద్దామని ఫిక్స్ అయ్యి, మనం చేస్తున్నామని వంశీకి చెప్పాను. క్రియేటివ్ పరంగా మేము ఇన్వాల్వ్ కాలేదు. నాకు అనిపించిన సజెషన్స్ చెప్పాను. మొత్తం వాళ్లే చేసుకున్నారు. ఇందులో నటించిన వాళ్లు కొత్తవాళ్లు లేదా ఓటీటీలో ఎక్కువ పరిచయమైనవాళ్లు. కాబట్టి ఓపెనింగ్స్ నెమ్మదిగానే ప్రారంభమవుతాయని అనుకుంటున్నాం, అయితే మ్యాట్నీ, ఫస్ట్ షో నుంచి కలెక్షన్స్ పికప్ అవుతాయనే నమ్మకం ఉంది. ఈ డేట్ తప్పితే



మాకు మరో డేట్ సరైనది లేదు. 12న సినిమాలు వస్తున్నాయి. లిటిల్ హార్ట్స్.. బాగుందనే టాక్ తో ఆ వీక్ సస్టెయిన్ అయితే బెటర్ రన్ కు వెళ్తుంది. మేము 19కి వద్దామంటే ఆ తర్వాత వీక్ ఓజీ ఉంది. యూత్ కంటెంట్ తో మంచి ఎంటర్ టైన్ మెంట్‌తో "లిటిల్ హార్ట్స్" ఉంటుంది. ఎక్కడా అశ్లీలత ఉండదు. ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేయొచ్చు. హిందీ, మలయాళ చిత్రాలకు థియేట్రికల్ గా ఉన్న అడ్వాంటేజ్ మనకు లేదు. మనం నాలుగు వారాల్లోనే ఓటీటీకి సినిమాను ఇచ్చేస్తున్నాం. మనం థియేటర్ కు చేసిన ప్రమోషన్ ఓటీటీకి పనికొస్తోంది. సినిమాలకు ప్రేక్షకులు రావాలని మనం డిమాండ్ చేయడంలో అర్థం లేదు. సినిమా బాగుంటే వాళ్లే వస్తారు. ఇది మన బిజినెస్. మల్టీప్లెక్స్ లో ఫుడ్ రేట్స్ ఎక్కువగా ఉన్నాయనేది నిజమే. సినిమా బాగుంటే ప్రేక్షకుడు ఆ ఖర్చు భరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. మంచి సినిమా చూశామనే ఫీల్ లో ఫ్యామిలీ కోసం ఖర్చు పెడతాడు. "లిటిల్ హార్ట్స్" కంటెంట్ బాగుంది. ఇలాంటి మూవీ నాలుగైదేళ్ల కిందట వచ్చి ఉంటే థియేటర్స్ లో కుమ్మేసేది. ఈ రెండు మూడు వారాల్లో కూడా యూత్ ఓరియెంటెడ్ ఫన్ మూవీ రావడం లేదు. సోఅది మాకు అడ్వాంటేజ్ అవుతుందని ఆశిస్తున్నాం. గత వారం మేమొక సినిమా చేశాం. అది ఓటీటీకి పనికొస్తుందనే ప్రచారం చేశాం. ఇప్పుడు 90 థియేటర్స్‌లో రిలీజైతే తప్ప ఓటీటీ వాల్లు కన్సిడర్ చేయడం లేదు. ఐదు షోస్ వేయాలనే రూల్ ప్రభుత్వం నుంచి ఉంది కానీ ఎవరూ పాటించడం లేదు. ఇక్కడ రూల్స్ ఎన్నో ఉంటాయి. కానీ చివరకు పాటించడమే అసాధ్యం. కరోనా టైమ్ నుంచి కంటెంట్ లో చాలా మార్పులు వచ్చాయి. ప్రచారం చేయాల్సిన తీరులోనూ మార్పులు వచ్చాయి. గతంలో పద్ధతులు ఇప్పుడు ఉపయోగపడటం లేదు. ట్రైలర్ నచ్చితేనే ప్రేక్షకులు సినిమా పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. మా సంస్థ నుంచి మిత్రమండలి సినిమాను అక్టోబర్ 16న దీపావళి సందర్భంగా రిలీజ్ చేయబోతున్నాం. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ,"లిటిల్ హార్ట్స్" సినిమా 80 పర్సెంట్ పూర్తై, పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్ లో మేము డిస్ట్రిబ్యూషన్ తీసుకున్నాం. ఒక ఆడియెన్‌గా మాకు అనిపించినవి సజెషన్స్ చెప్పాం."లిటిల్‌హార్ట్స్" సినిమాను మేము చూస్తున్నప్పుడు ఇది థియేట్రికల్ కంటెంట్, థియేటర్స్‌లో బ్లాస్ట్ అవుతుంది అనిపించింది. బన్నీవాస్ తన బ్యానర్ నుంచి తీసుకొస్తున్న ఫస్ట్ మూవీ ఇది. యంగ్ టీమ్ ఈ చిత్రానికి పనిచేశారు. వాళ్ల ఎనర్జీ అంతా స్క్రీన్ మీద రిఫ్లెక్ట్ అవుతుందని నమ్ముతున్నాం. తీసుకొస్తున్న కంటెంట్ చాలా బాగుంటుంది. మన చిన్నప్పటి మెమొరీస్ గుర్తు చేసేలా వాళ్ల మూవీస్, సిరీస్ లు ఉంటాయి. 90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్ స్కూల్ జ్ఞాపకాలను, ఎయిర్ అనే సిరీస్ తో కాలేజ్ డేస్ ను గుర్తుచేశారు. ఇప్పుడు లిటిల్ హార్ట్స్ తో కాలేజ్ అయ్యాక ఒక అమ్మాయికి ప్రపోజ్ చేసిన అబ్బాయి తన లవ్ సక్సెస్ చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేశాడు అనేది ఎంటర్ టైన్ చేస్తుంది. కంటెంట్ అనేది మారుతోంది. మేము పొలిమేర చేసినప్పటికి ఇప్పటికి కూడా కంటెంట్ వైజ్ చాలా మార్పులు వచ్చాయి. ప్రేక్షకుల అభిరుచిలో కూడా మార్పు వచ్చింది. దానికి తగినట్లే ప్రొడ్యూసర్స్ మారాల్సి ఉంది. ఈ నెల 3వ తేదీన ఈ చిత్రానికి స్టూడెంట్స్ కోసం హైదరాబాద్, వైజాగ్, విజయవాడలో స్పెషల్ షోస్ ప్లాన్ చేస్తున్నాం. 4న పెయిడ్ ప్రీమియర్స్ వేస్తున్నాం. దాదాపు 170 థియేటర్స్‌లో రిలీజ్ చేస్తున్నాం.

# సిద్ద రామయ్యను కలుసుకున్న రామ్‌చరణ్

కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య ఆత్మీయ ఆహ్వానం మేరకు మర్యాద పూర్వకంగా కలుసుకున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న పెద్ది సినిమాలోని ఒక సాంగ్ షూటింగ్ ప్రస్తుతం మైసూర్లో జరుగుతుంది. ఈ సందర్భంగా ఈ రోజు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. సిద్ధరామయ్య ఆహ్వానం మేరకు రామ్ చరణ్ మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. ఈ క్రమంలో సిద్ధరామయ్య రామ్ చరణ్ ను ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ది సినిమా గురించి కొన్ని విశేషాలను రామ్ చరణ్ సిద్ధరామయ్యకు తెలిపారు. అలాగే సినీ అంశాలు కూడా కొన్ని వీరి మధ్య చర్చకు వచ్చాయి. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్న ఒక భారీ సాంగ్ షూటింగ్ ప్రస్తుతం మైసూర్ లో శరవేగంగా జరుగుతోంది. సుమారు 1000 మందికి పైగా డాన్సర్లతో ఈ సాంగ్ షూట్ చేస్తున్నారు మేకర్స్. పెద్ది సినిమాను బుచ్చిబాబు డైరెక్ట్ చేస్తుండగా వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్ మీద అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సమర్పిస్తున్నాయి .




# ఖచ్చితంగా థియేటర్స్‌లో ఎంజాయ్ చేస్తారు: శివకార్తికేయన్

శివకార్తికేయన్ హైఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మదరాసి', ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక వెంచర్ ఇప్పటికే టీజర్, ట్రైలర్, రెండు చార్ట్‌బస్టర్ సింగిల్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం సెప్టెంబర్ 5న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగామేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో శివకార్తికేయన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. ఇది ఎ.ఆర్. మురుగదాస్ సినిమా. మెగాస్టార్ చిరంజీవి , సూపర్ స్టార్ మహేష్ బాబు లాంటి పెద్ద స్టార్స్ ని డైరెక్ట్ చేసిన డైరెక్టర్‌మురుగదాస్. ఆయనతో కలిసి వర్క్ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. సాలిడ్ ఫిల్మ్ ఇచ్చారు. ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ నా ప్రాణ స్నేహితుడు రాక్ స్టార్ అనిరుద్. అనిరుద్ అంటే హిట్ మిషన్. ఆయన ఇచ్చే పాటలన్నీ హిట్. సినిమా కూడా సూపర్ హిట్ అవుతుంది. ఈ సినిమాకి ప్రొడ్యూసర్ తిరుపతి ప్రసాద్. చాలా సింపుల్ పర్సన్. చాలా పెద్ద సినిమా తీశారు. కంటెంట్ ఉంటే ఎంతైనా ఖర్చు చేస్తారు,. ఆయనలో ఆ క్వాలిటీ నాకు చాలా ఇష్టం. అందుకే తెలుగు సినిమాలు తరచుగా వెయ్యి కోట్లకు వెళ్తుంటాయి. ఈ సినిమాలో రుక్మిణి హీరోయిన్. చాలా టాలెంటెడ్. ఈ సినిమాలో లవ్ యాక్షన్ రెండు పిల్లర్స్. అందులో లవ్ పోర్షన్ అద్భుతంగా రావడానికి కారణం తనే. ఈ సినిమాలో మరో పిల్లర్ విలన్ విద్యుత్ జమ్వాల్. ఆయనతో చేసే యాక్షన్ సీక్వెన్స్ చాలా క్రేజీగా ఉంటాయి .అందరూ సెప్టెంబర్ 5 థియేటర్స్‌కి వెళ్లి మద్రాసి చూడండి..ఈ సినిమాకి కూడాఅలానే ఆదరిస్తారని కోరుకుంటున్నాను. సక్సెస్ కంటే మీరు చూపించే ప్రేమే నాకు చాలా స్పెషల్. మీరందరూ మరింత ప్రేమిస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ రుక్మిణి వసంత్ మాట్లాడుతూ, మదరాసి మా టీమ్ అందరికీ చాలా స్పెషల్ సినిమా. సెప్టెంబర్5 తర్వాత మీ అందరికీ కూడా ఫేవరెట్ సినిమా అవుతుంది. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. . శివ కార్తికేయన్ ఎక్స్ట్రార్డినరీ, ప్రొడ్యూ సర్ ప్రసాద్ చాలా సపోర్ట్ చేశారు. అందరు కూడా సెప్టెంబర్ 5 తప్పకుండా థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి.యాక్షన్ లవ్ అన్ని ఎమోషన్స్ ఉన్న అద్భుతమైన ఎంటర్టైనర్ ఇది. కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. ప్రొడ్యూసర్ ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మేము తమిళ్ నుంచి తెలుగుకి సినిమాలు తీసు కొస్తుంటాం. ఫస్ట్‌టైండైరెక్టర్ మురుగదాస్ వలన తమిళ్లో చేశాం. టాప్‌టెక్నీషియన్స్ అందరూ ఈ సినిమాకు పని చేశారు. సినిమావిజువల్ వండర్ గా ఉంటుంది. శివ కార్తికేయన్ కెరీర్ లోనే ఈ సినిమా బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అవుతుంది. బీస్ట్‌బెల్స్ ఉదయ్ మాట్లా డుతూ, నాకు ఈ సినిమాలో విఎఫ్‌ఎక్స్ చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలు ప్రసాద్‌కి ధన్యవాదాలు. ఈ సినిమాకి ప్రైమరీ కంపెనీగా చాలా వర్క్స్ చేసాం.ఇంత గ్రాండ్ యర్ సినిమా మేము చేసినందుకు చాలా గర్వంగా ఉంది .



# 'ది ప్యారడైజ్' కోసం హాలీవుడ్ కొలాబరేషన్



నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ ది ప్యారడైజ్ లో ఇంతకు ముందు ఎన్నడూ చేయని ఇంటెన్స్, ఫియర్సెస్ట్ క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో,ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. రాస్టేట్మెంట్, రెండు పవర్ ఫుల్ ఫస్ట్‌లుక్ పోస్టర్లతో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం బిహైండ్ ది సీన్స్ 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్ గ్లింప్స్' తో అంచనాలని నెక్స్ట్ లెవల్ కితీసుకెళ్ళింది.'ది ప్యారడైజ్' ను గ్లోబల్ సినిమా విజన్ తో చాలా గ్రాండ్ స్కేల్ లో రూపొందిస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ తో మేకర్స్ యూనివర్సల్ విజన్ అందరికీ అర్థమైయింది. మల్టీ లాంగ్వేజ్ రిలీజ్, బోల్డ్ ప్రమోషన్స్ అన్నీ గ్లోబల్ మూవీ దిశగానే సాగుతున్నాయి.లేటెస్ట్ అప్డేట్ ఏమిటంటే.. ది ప్యారడైస్ టీం హాలీవుడ్‌లోని కనెక్ట్ మబ్ సిన్..ఎగ్జిక్యూటివ్‌విపి ఆఫ్ క్రియేటివ్ కంటెంట్ అలెగ్జాండ్రా ఈ విస్కోంటిని కలసి సినిమా కోసం కొలాబరేషన్ డిస్కస్ చేస్తున్నారు. ఈ డెవలప్మెంట్ వాళ్ల ఇంటర్నేషనల్ ప్లాన్స్‌ని మరింత స్ట్రాంగ్‌గా ప్రజెంట్ చేస్తోంది.మొదటినుంచే ఈ ప్రాజెక్ట్‌ని రీజనల్ సినిమా లాగా కాకుండా, పాన్‌వరల్డ్ మూవీలా ట్రీట్ చేస్తున్నారు. ఆగ్రెసివ్ ప్రమోషన్స్ తో ఇప్పటి నుంచే అన్ని లాంగ్వేజెస్‌లో, మార్కెట్స్‌లో, ఆడియన్స్‌లో బజ్ క్రియేట్ అయ్యింది.2026 మార్చిలో వరల్డ్‌వైడ్ రిలీజ్‌కి రెడీ అవుతుండగా, ఇప్పటికే ట్రేడ్ సర్కిల్స్ ది ప్యారడైస్ ని ఇండియా నుంచి వచ్చే మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ గా చెబుతున్నారు.

# నవ్వుల టపాసుల 'మిత్ర మండలి'

పండుగ నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. ప్రేక్షకులు థియేటర్లలో నవ్వులతో నిండిన దీపావళి పండుగను జరుపుకునేలా.. 'మిత్ర మండలి' చిత్రాన్ని అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నట్లు తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టీజర్‌తో ఆసక్తిని రేకెత్తించి, రెండు చార్ట్‌బస్టర్ పాటలతో అభిమానులను అలరించిన తర్వాత, నిర్మాతలు ఇప్పుడు ఆకట్టుకునే విడుదల తేదీ పోస్టర్‌తో పాటు ఒక వినోదభరితమైన ప్రకటన వీడియోను ఆవిష్కరించారు. బాణసంచా కాల్చడం, గ్యాంగ్ యొక్క ఉత్సాహభరితమైన శక్తితో నిండిన ఈ పోస్టర్ పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది. ఇక ప్రకటన వీడియో అయితే నవ్వులు పూయిస్తూ సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతోంది. ప్రేక్షకులకు ఎంతగానో ఎదురుచూస్తున్న నవ్వుల పండుగకు నమూనా అన్నట్టుగా ఈ వీడియో ఉంది. ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ స్థాపించిన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్



నిర్వహిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా రాజీవ్ కుమార్ రామా వ్యవహరిస్తున్నారు. ఫ్రీలుక్ పోస్టర్ నుండి టైటిల్ ప్రకటన, టీజర్, పాటలు వరకు..'మిత్ర మండలి' నుండి

సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'మిత్ర మండలి' చిత్రంహాస్యం, రహస్యం, యవ్వన శక్తి మిశ్రమంగా ప్రేక్షకులకు అపరిమిత వినోదాన్ని అందించడానికి సిద్ధమవుతోంది. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్.ఎం., విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. వీరు వెండితెరపై నవ్వుల టపాసులు పేల్చ బోతున్నారు. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సహ నిర్మాతగా సోమరాజు పెన్మెత్స వ్యవహరిస్తున్నారు. 'మిత్ర మండలి'కి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడిగా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే, కళా దర్శకుడిగా గాంధీ నడికుడికర్, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా టంగుటూరు బాధ్యతలు విడుదలైన ప్రతిదీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలు ఏర్పడేలా చేసింది. ఇక ఇప్పుడు దీపావళి కానుకగా అక్టోబర్ 16న ఈ చిత్రం థియేటర్లలో అడుగు పెట్టనుందని తెలుపుతూ విడుదల చేసిన పోస్టర్, వీడియో కూడా మెప్పించి అంచనాలను రెట్టింపు చేశాయి.'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. బాధలన్నీ మర్చిపోయి, థియేటర్లలో మనస్ఫూర్తిగా నవ్వుకునేలా ఈ సినిమా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది.ఈ దీపావళికి వెండితెరపై సరదా, గందరగోళం, స్నేహం యొక్క పటాకును చూడటానికి సిద్ధంగా ఉండండి. ఎందుకంటే 'మిత్ర మండలి' చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఫన్ బాంబ్ లాగా విజృంభించడానికి వస్తోంది.చిత్రం: మిత్రమండలి. తారాగణం: ప్రియదర్శి, నిహారిక, ఎన్.ఎం., విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, సంగీతం: ఆర్.ఆర్. ధృవన్,ఛాయాగ్రహణం: సిద్ధార్థ్ ఎస్.జెకూర్పు: దర్శకత్వం: విజయేందర్ ఎస్, నిర్మాతలు: కళ్యాణ్ మంతిన,

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ' షూటింగ్ షురూ

యంగ్ టాలెంటెడ్ హీరో హవీష్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాధరావు నక్కిన క్రేజీ కాంబినేషన్ లో రూపొందుతున్న అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఖినేను రెడీఖి. కావ్య థాపర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పి బ్యానర్ పై నిఖిల కోనేరు నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ రోజు రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక టాకీ పార్ట్ షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైయింది. హీరోతో పాటు ప్రధాన నటీనటులపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.నేను రెడీ కోసం త్రినాధరావు నక్కిన తన మార్క్ లో అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్ స్క్రిప్ట్ ని రెడీ చేశారు. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఈ సినిమా ఉండబోతుంది. ఈ చిత్రంలో అద్భుతమైన తారాగణం నటిస్తున్నారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, వీటి గణేషన్, అజయ్, మురళి గౌడ్, గోపరాజు, శ్రీకాంత్ అయ్యంగర్.. ప్రముఖనటులంతా కీలకమైన పాత్రల్లో అలరించబోతున్నారు.ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తోంది. స్టార్ కంపోజర్ మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్నారు. నిజార్ షఫీ డీవోపీ. ప్రవీణ్ పూడి ఎడిటర్. ప్రొడక్షన్ డిజైనర్ రఘు కులకర్ణి. విక్రాంత్ శ్రీనివాస్ కథ, డైలాగ్స్ అందిస్తున్నారు.నటీనటులు: హవిష్, కావ్య థాపర్, బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, వి టి గణేశన్, అజయ్, ప్రదీప్ (అంతేగా), గోపరాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మాణిక్ రెడ్డి, నాగ మహేష్ , సత్యనారాయణ, రచ్చ రవి, రోహన్, అనంత్ బాబు, గుండు సుదర్శన్, గుండు జీవన్, చిరాగ్ జోనీ, గౌతం రాజు, మురళీ గౌడ్, సతీబాబు, ఉదయ్ భాగవతుల, వెంకట్ రెడ్డి, రమేష్, షేకింగ్ శేషు, శ్రీలక్ష్మి, రూప లక్ష్మి, మణిచందన, మహతి, హరితేజ, రోహిణి, జయవాణి, అక్షిత, స్వప్నికా, భాగ్య, ఆశ్రిత, నర్గీస్ ఫక్రి టెక్నిషియన్స్‌స్క్రీన్ ప్లే, దర్శకత్వం: త్రినాధ రావు నక్కిన నిర్మాత: నిఖిల కోనేరు,బ్యానర్: హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పికథ, డైలాగ్స్: విక్రాంత్ శ్రీనివాస్..: నిజార్ షఫీఎడిటర్: ప్రవీణ్ పూడి ప్రొడక్షన్ డిజైనర్ : రఘు కులకర్ణి.సంగీతం: మిక్కీ జె మేయర్.



# చిన్న వయసులోనే ఉద్యోగం వస్తే..



చిన్న వయసులో ఉద్యోగంమొస్తే సంతృప్తే వేరు. ఈ 2025 ఏళ్లకే మీకు ఆర్థిక స్వేచ్ఛ లభించిందని, ఎవరిపైనా ఆధారపడకుండా తమ కనీస అవసరాలు తీర్చుకోవచ్చని సంబరపడి పోతుంటారు చాలామంది. ఈ అత్యుత్సాహంతో తెలిసో తెలియకో కొన్ని పొరపాట్లు కూడా ఉంటాయి. ఫలితంగా భవిష్యత్తులో తమ కెరీర్‌పై ప్రతికూల ప్రభావం పడుతుందని అంటున్నారు నిపుణులు. అలా జరగకూడదంటే ఆ పొరపాట్లేంటో తెలుసు కొని సరిదిద్దుకోమంటున్నారు. వీటిలో మీరు ఏ వైపు? కొంతమందికి ఇటు చదువు పూర్తి కాగానే.. అటు ఉద్యోగమొచ్చేస్తుంటుంది. ఇలా చిన్న వయసులోనే ఉద్యోగం సంపాదించిన వారిలో రెండు రకాలుంటారు. మొదటి రకం వారు అతిగా అంకితభావం చూపుతూ అన్ని పనులు తామే పూర్తిచేస్తామన్న అత్యుత్సాహం ప్రదర్శిస్తారు. రెండో రకం వ్యక్తులు వచ్చిన ఉద్యోగాన్ని సెల బ్రేట్ చేసుకోవడంలో నిమగ్నమై కెరీర్ అభివృద్ధిని విస్మరిస్తుంటారు. నిజానికి ఈ రెండు పొరపాటే అంటున్నారు నిపుణులు. కాబట్టి అత్యుత్సాహం మాని.. మనకు అప్పగించిన పనులు సకాలంలో పూర్తి చేయడం, ఇటు వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే.. అటు కొత్త అవకాశాలను అంది పుచ్చుకోవడం.. ఇలా రెండు బ్యాలెన్స్ చేసినప్పుడే చిన్న వయసులోనే ఉద్యోగం వచ్చినందుకు పూర్తి సార్థకత దక్కుతుందంటున్నారు నిపుణులు.

**మరో ఉద్యోగంలో ఉన్నతి సాధించవచ్చు.** పలు కారణాల రీత్యా చిన్న వయసులో ఏదో ఒక ఉద్యోగంలో చేరే వారు కొందరైతే.. తాము లక్ష్యంగా పెట్టుకున్న ఉద్యోగం సాధిస్తారు మరికొందరు. దీంతో ఖినేను అనుకున్న ఉద్యోగం వచ్చింది.. ప్యాకేజీ బాగానే వస్తుంది.. ఈ జీవితానికి ఇది చాలుఖి అంటూ అక్కడితోనే సంతృప్తి పడుతుంటారు. దాంతో ముందు ముందు మంచి అవకాశాలు వచ్చినా వదులుకునే వారూ లేకపోలేదు. ఇలా అందివచ్చిన బహుమతి కాదనుకుంటే, కెరీర్ లో అభివృద్ధి సాధించలేమంటున్నారు నిపుణులు. కాబట్టి నిత్య విద్యార్థిగా ఉంటూ.. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంతో పాటు కొత్త అవకాశాలను అందుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాల్సిందే. అప్పుడే కెరీర్‌లో ఉన్నతి సాధించచ్చు.

**ఆ రుజువులుండాల్సిందే!** చిన్న వయసులో రావడంతో పాటు జాబ్‌లో ఉద్యోగంలో చేరిన కొత్తలో.. కెరీర్‌కు సంబంధించిన పూర్తి అవగాహన చాలామందిలో ఉండదు. ఈ కోసం కొన్ని పొరపాట్లు చేస్తారు. ముఖ్యంగా తమ సృజనాత్మక ఆలోచనలు, పనితీరు, చేరుకున్న లక్ష్యాలకు సంబంధించిన వివరాలన్నీ.. తమ బృంద సభ్యులు, బాస్‌కు వివరిస్తారు. అయితే ఈమెయిల్ రూపంలో మీకు తెలియజేయడం, వాటికి సంబంధించిన సాఫ్ట్ కాపీలు భద్రపరుచుకోవడం.. మీరు ఇలా చేస్తే మిమ్మల్ని మీరు నిరూపించుకోవచ్చు. ప్రతికూల సమయం ఎదురైనప్పుడు, పనికి తగ్గ ప్రతిఫలం దక్కకపోయినా ఈ రుజువులే మీ ఉద్యోగానికి భరోసా కల్పిస్తాయి. పైగా మీరు ఇలా సిన్సియర్గా పనిచేస్తే.. భవిష్యత్తులో ఉన్నత అవకాశాలూ మీ తలుపు తడతాయి ◻

# స్త్రీలకు సాంకేతిక ఫలాలు అందించాలని..



రంగు, రూపం, లింగం... ఇలా టెక్ రంగంలో మహిళలకు ఎన్ని రకాల వివక్షలో! నిందలూ, అవమానాలూ వీటికి అదనం. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇవన్నీ చూపిన చైత్ర వేదులపల్లి... స్త్రీలకూ సాంకేతిక ఫలాలు అందించాలనుకున్నారు. 'విమెన్ ఇన్ క్లౌడ్' ద్వారా ఆర్థిక వ్యవస్థలో వాళ్లనూ భాగం చేస్తున్నారు.

పెళ్లి తర్వాత అమెరికాలో అడుగుపెట్టి... మూడేళ్ళు ఇంట్లోనే ఉన్నా. అమ్మానాన్నలు నన్ను అలానే చూడాలనుకున్నారు. నాన్న మేజర్(రిటైర్డ్) కెవి.ప్రసాద్, అమ్మ శారద. గుంటూరుకు చెందినవాళ్లమైనా, నాన్న ఉద్యోగం రీత్యా ఇండియాలోని నగరాల్లో పెరిగాను. బెంగళూరులో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశా. 21 ఏళ్లకే రామకృష్ణతో పెళ్లి. అప్పటికే అమెరికాలో స్థిరపడ్డారాయన మావారినీ, ఇంటినీ బాగా చూసుకోవడమే నా పని. వంట బాగా చేసేదాన్ని. ఎందరు అతిథులు వచ్చినా ఏ లోటూ లేకుండా పక్కగా ప్లాన్ చేసేదాన్ని.

**టెక్ రంగంలోకి...** నా పనితీరును గమనించిన రామ్... 'నీ ప్రతిభ ఇంటికే పరిమితం కాకూడదు' అని చెప్పడంతో కెరియర్ గురించి ఆలోచించా. అది 1995... 100కోట్ల మందికి ఐటీ సేవలు చేరతాయని మైక్రోసాఫ్ట్ చెబుతుంది. దాంతో టెక్, సాఫ్ట్‌వేర్ అంశాలు ఆకర్షిస్తున్నాయి. డేటాబేస్, విండోస్‌కి సంబంధించిన క్లాసులకు హాజరయ్యా. 1996లో పిసి కొన్నా. మావారి విద్యా రుణాలు అలాగే మిగిలి ఉంటే ప్రణాళికలు వేసి వాటిని తీర్చేశా. ఆయన స్నేహితులకూ ఈ విషయంలో సాయపడ్డాను. ఎక్సెల్ స్ప్రెడేట్స్, చార్ట్స్ సాయంతో అన్నీ చేయగలిగారు. 1996లో ఒరాకిల్లో చేరా.

**మైక్రోసాఫ్ట్ ఉద్యోగిగా..** రెండేళ్ల ఉద్యోగ అనుభవంతో మైక్రోసాఫ్ట్ ఉద్యోగం వచ్చింది. లైసెన్సింగ్ ప్రైసింగ్ విభాగంలో పనిచేశా. సంస్థకు 40 విభిన్న ఉత్పత్తులు ఉండేవి. వాటిని ఒకే ఉత్పత్తిగా మార్చి విజయవంతంగా మార్కెట్ చేశాం. నాలుగేళ్లకే మా డైరెక్టర్ స్థాయికి చేరాను. ఆర్థిక మాంద్యంవల్ల 2010లో కొనుగోళ్లు తగ్గాయి. వాటిని గాడిలో పెట్టి 1.6బిలియన్ డాలర్ల ఆదాయం తీసుకురావడంలో కీలకంగా ఉన్నా. పెద్ద ఆలోచనలు, సాహసోపేతమైన వ్యూహాలు... సీనియర్ల నుంచి చాలా నేర్చుకున్నా.

**బిలియన్ డాలర్ల లక్ష్యం 'విక్'** ఒక దశలో పని రొటీన్‌గా అనిపించడంతో ఏడాది పాటు సెలవు తీసుకుని... ఇండియా కొన్నాళ్లున్నా. తిరిగి వెళ్లాక ఏం చేయాలనే స్పష్టత కోసం సాంకేతిక సంస్థలతో మాట్లాడేదాన్ని. పెద్ద కంపెనీలకు ఆర్థిక వనరులు ఉన్నాయి. వాళ్లకి నూతన ఆలోచనలు, సేవలు అందించే సంస్థలు కావాలి. మహిళలకు ఆ సామర్థ్యం ఉంది. కానీ వాళ్లతో పరిచయం లేదు. వీళ్ల మధ్య అంతరాన్ని పూడ్చే లక్ష్యంతో పెట్టిందే విమెన్ ఇన్ క్లౌడ్(విక్) దీన్లో వ్యాపారులూ, వ్యవస్థాపకులూ, ఉద్యోగులూ... ఎవరైనా సభ్యులుగా చేరొచ్చు. మహిళా వ్యవస్థాపకులు తెచ్చిన ఉత్పత్తులను కంపెనీలకు పరిచయం చేసి, వ్యాపార ఒప్పందాల్లో సాయపడతాం. 2030 నాటికి బిలియన్ డాలర్ల ఆర్థిక ఒప్పందాలు 2018లో దీన్ని ప్రారంభించాం. ఇప్పటికే అందులో సగానికిచేరుకున్నాం.

**సినిమాలూ తీస్తున్నాం ...** 'విక్' ద్వారా తక్కువ మొత్తానికే నాయకత్వ శిక్షణ, ఎఐ ఇతర నైపుణ్యాలను నేర్పిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా 120 దేశాలకు చెందిన 1.5 లక్షల మంది విక్లో భాగం. 150 మందికి పెట్టుబడుల్లోనూ సాయపడ్డాం. మొత్తంగా 5600 బహుమతులు అందించాము. వీటిని ఇండియాలోనూ ఇచ్చాం. నైపుణ్య శిక్షణ 'టాప్ సప్లయిర్స్ డ్రైవింగ్ కమ్యూనిటీ'గా విక్‌ను మైక్రోసాఫ్ట్ గుర్తించింది. సత్య నాదెళ్ల ప్రశంసలూ అందుకున్నాం. విక్ భాగస్వామ్యంతో సినిమాలూ తీస్తున్నాం. 'అమెరికన్ వారియర్' నిర్మాణంలో భాగమయ్యాం. 'ఎల్ఏసీ' నేపథ్యంలో మరొకటి తీస్తున్నాం. మేం నిర్మించిన 'ఐకాన్స్' డాక్యుమెంటరీ ఆస్కార్కు నామినేట్ అయింది. సినిమా నిర్మాణంలో ఎఐని ఉపయోగించి నిర్మాణ ఖర్చులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం. టెక్ మహిళల విజయగాథల్ని హ్యాండ్‌బుక్లో తెస్తున్నాం.

**జీవితం మారథాన్... లక్ష్యం స్ప్రింట్...** ధైర్యం, ఆత్మ విశ్వాసంలో నాన్నమ్మ, అమ్మమ్మ, అమ్మ స్ఫూర్తి. నిజానికి ఎయిర్‌ఫోర్స్‌లో పైలట్ కావాలన్నది నా లక్ష్యం. అందుకు తగ్గట్టు సిద్ధమైనా కుదరలేదు. మాకు ఇద్దరు అబ్బాయిలు. నేను మైక్రోసాఫ్ట్ ఉన్నప్పుడే రామ్ వ్యాపారంలోకి అడుగుపెట్టాను. ఎంబీఏ, ఎం.ఎస్. చేయలేదు కానీ సంగీతం, టెక్ అంశం.. ఏదో ఒక నైపుణ్యాన్ని ప్రతి నెలా నేర్చుకుంటా. విభిన్నంగా ఆలోచించడం, భారీ లక్ష్యాలు పెట్టుకోవడం... నా బలాలు. క్లౌడ్ కంప్యూటింగ్ సేవల సంస్థ 'మేలా'ను స్థాపించా. వివిధ కంపెనీల్లో బోర్డు సభ్యురాలిగానూ ఉన్నా. 'ఫోర్బ్స్ నెక్స్ట్ 1000 జాబితాలో చోటు దక్కింది. జీవితం మారథాన్ లాంటిదే. కానీ లక్ష్యాలను స్ప్రింట్లుగా భావించి పరుగు తీస్తేనే విజయం దక్కేది. ◻

# మామూలు బియ్యానికి బాస్మతి ఫ్లేవర్



పెట్టుకుని బిర్యానీ వండాలి అనుకున్నప్పుడు పర్లేదు కానీ.. మామూలప్పుడు హడావుడిగా తాలింపు పెట్టాలి అంటే అన్నీ ఉండవు. ఒక్కోసారి బాస్మతీ బియ్యమే ఉండవు! ఇలాంటి సమయాల్లో మామూలు బియ్యంతోనే చేస్తాం. కానీ తెలుసా... ఇలా చేసినా బాస్మతి లాంటి చక్కని, కమ్మని వాసనను ఆ బియ్యానికి అందివ్వొచ్చని! పాండన్ ఆకులతో ఇది సాధ్యమవుతుంది. వాడుకలో దీన్ని అన్నపూర్ణ మొక్కగా పిలుస్తారు. కొన్నిచోట్ల బాస్మతి ప్లాంట్ అని అంటారు. దీని ఆకులు సన్నగా, పొడుగ్గా చూడటానికి చెరకు ఆకుల్లా ఉంటాయి. వీటిని తుంచి ఊడికే బియ్యంలో వేస్తే ఏ రకం రైస్‌కి అయినా బాస్మతి రుచి, సువాసన వస్తాయి. అక్కడ ఉండే టు అసటైల్ వన్ పైరోలైన్ అనే పదార్థం వల్లఇది సాధ్యమవుతుందని విశాఖలోని జీవవైవిధ్య ఉద్యానవన వ్యవస్థాపకులు డా.రామమూర్తి చెబుతున్నారు. అంతేకాదు ఈ లీవ్స్‌తో టీ కూడా చేస్తారు. మసాలా టీ దినుసు ల్లోనూ దీన్ని కలపొచ్చు. దక్షిణాసియాలో చాలా మంది వాడతారు. కుండీల్లో సులభంగా పెరిగే ఈ మొక్క వల్ల ఆరోగ్య ప్రయోజనాలూ ఉన్నాయి. శరీరంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో కణజాల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. యాంటీ ఇన్మేటరీ గుణాల వల్ల నొప్పి నివారణ, వాపు తగ్గుతాయి. అయితే కొంతమంది ఒంటికి నప్పకపోవచ్చు. ◻

# ఈ గరిటెలు తేలుతాయి..



ఫ్లోటింగ్ కట్లరీ అదేనండీ నీటిలో తేలియాడే వంట సామాను గురించి తెలుసా? అయితే చదవండి. వంట చేయడం, తినడం వరకూ బాగానే ఉంటుంది. ఆ తర్వాత ఉంటుంది అసలు పని. సెలవురోజు అన్ని వస్తువులూ దగ్గర పాత్రలన్నీ సింకులో వేస్తాం. ఇక వాటిల్లో వ్యర్థాలు సింకు రంధ్రానికి అడ్డంపడి.. నీళ్లు నిల్వ ఉండిపోతాయి. వాటిల్లో మనం ముందుగా వేసిన చెంచాలు అడుగున ఉండిపోతాయి. ఆ ఎంగిళ్లలో చేతులుపెట్టి తీయాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ఈ ఫ్లోటింగ్ కట్లరీతో ఆ బాధ ఉండదట. ఎందుకంటే ఈ చెంచాలు, గరిటెలు నీటిలో తేలతాయి. కాబట్టి. అంతేకాదు పెద్ద పాత్రల్లో సూపులు చేస్తున్నప్పుడు గరిటెలు అందులో పడిపోతుంటాయి. వీటతో ఆ సమస్య ఉండదు. మీరు వదిలేసినా అవి పైకే తేలుతాయి. ◻

# ఇవి సైనస్‌ను తగ్గిస్తాయి..



సైనస్ మహా ఇబ్బందికరమైంది. తరచూ జలుబు, తలనొప్పితో అవస్థపెడుతుంది. చల్లదనం సోకినా, సరిపడని పదార్థాలు తిన్నా క్షణాల్లో శ్వాస ఇబ్బంది, ముక్కు దిబ్బళ్లు వచ్చేస్తాయి. ఈ చలి కాలం దాన్నుంచి బయటపడాలంటే ఇలా చేసి చూడండి.

**వేడివేడిగా...** సైనస్‌తో బాధపడే వారు ఫ్రిజ్‌లోవి తినొద్దు, తాగొద్దు. అన్నం, ఫలహారాలూ ఏవైనా వేడిగా తీసుకోవాలి. సూప్, పాలు, టీ.. ఇలా ఏదైనా వెచ్చగా తాగుతుంటే.. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుంచి ఉపశమనం కలుగుతుంది. శొంఠి, ధనియాలతో కషాయం చేసి తాగితే ఇంకా మంచిది.

**ఇట్రస్ ఫ్రూట్స్..** ఆయా కాలాల్లో దొరికే పండ్లు తింటుండాలి. ముఖ్యంగా విటమిన్ సి ఎక్కువగా ఉన్న నారింజ, నిమ్మ, ద్రాక్ష, కివి లాంటివి రోగనిరోధకశక్తిని పెంచుతాయి. ఈ ఆమ్లఫలాల్లో యాంటీ ఇన్‌ఫమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉన్నందున జలుబు నుంచి ఉపశమనం కలిగిస్తాయి. తేనె రోజూ ఉదయాన్నే గ్లాసుడు గోరువెచ్చటి నీళ్లలో చెంచా తేనె, పావు చెంచా నిమ్మరసం వేసుకుని తాగుతుంటే సైనస్ బాద నుంచి బయటపడొచ్చు. నీళ్లు ఎంత ఎక్కువ నీళ్లు తాగితే శరీరంలో ఉన్న కల్మషాలు అంత తగ్గిపోతాయి. రోజుకు 2 లీటర్ల చొప్పున నీళ్లు తాగుతుంటే సైనస్ తగ్గే అవకాశం ఉంది.

**అల్లం, వెల్లుల్లి....** వీటిలోని యాంటీ ఫంగల్, యాంటీబ్యాక్టీరియల్ గుణాలు నొప్పి, వాపు, అలర్జీలను తగ్గిస్తాయి. కనుక అల్లం, వెల్లుల్లి ఏదో రూపంలో తింటుంటే సైనస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. ◻

# అమ్మాయి తలలో పేలా?



చదరువుతున్నా, నిద్రపోతున్నా కొంత మంది చిన్న పిల్లలు అసంకల్పితంగా తలను గోక్కుంటూనే ఉంటారు. పేల సమస్యే ఇందుకు కారణం. చిన్నారి మనస్వి జుట్టేమో ఎప్పుడూ నిర్జీవంగానే కనిపిస్తుంది. తల దువ్వుతుంటే చాలు చుండ్రు పొట్టులా రాలుతుంది. పిల్లల కురులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియక సతమతమవుతుంటారు చాలామంది తల్లులు. అలాంటివారికోసమే ఈ చిట్కాలు.

**తడి లేకుండా..** ఆటపాటల్లో మునిగి తేలే చిన్నారులకు చెమట ఎక్కువగా పడుతుంది. పనుల ఒత్తిడో, తరవాత మాట వినరనే అనుమానమో చాలామంది తల్లులు.. తలస్నానం చేశాక తడి పూర్తిగా ఆరకుండానే రబ్బరు బ్యాండ్ పెట్టేస్తారు. ఇలా చేయడం వల్లా చుండ్రు ఇబ్బంది పెడుతుంది. జుట్టూ నిర్జీవంగా మారుతుంది. అలాకాకుండా జుట్టుని పూర్తిగా ఆరనిచ్చాక జడ వేయడం, రోజు విడిచి రోజు తప్పనిసరిగా తలస్నానం చేయడం అలవాటు చేయాలి. ఇలా చేస్తే చుండ్రు దరిచేరదు.

**పేలు లేకుండా...** తలస్నానం చేయ డానికి ముందు కప్పు కొబ్బరి నూనెలో రెండు చుక్కల వేపనూనె కలిపి తలకు రాసి మర్దన చేయండి. అరగంటయ్యాక గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఇలా వారినికోసారి చేస్తుంటే సమస్య దూరమవుతుంది. లేదంటే ఆముదం కొబ్బరినూనె మిశ్రమాన్నీ పట్టించొచ్చు. వేప, ఆముదంలో ఉండే రసాయనాలు, చేదు.. పేలు పారిపోయేలా చేస్తాయి.

**నిగనిగలాడేలా:** కొబ్బరినూనెలో పచ్చి ఉసిరి ముక్కలు, కాసిన్ని మెంతులు వేసి మరిగించండి. దీన్ని తలస్నానం చేయడానికి ముందు రాసుకోండి. అలానే శీకాయ, కుంకుడు కాయల్ని నీళ్లల్లో ఉడికించి రసం తీయండి. ఈ మిశ్రమాన్ని గాలిచొరని సీసాలో పోసుకుని నేచురల్ షాంపూలా వాడుకోండి. ఇవి బుజ్జాయి జుట్టుని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు నిగనిగలాడేలా చేస్తాయి. ◻

# స్వర్గరాజ్యానికి దారి

మనం ఎలాజీవిస్తే స్వర్గానికి దారి కనుక్కొని చేరి భగవంతుణ్ణి చేరగలమో వివరిస్తారు పరమహంస యోగనంద. ఆయన అంటారు. తమ మనస్సులు మొద్దుబారేలా అనుమతించేవారు నిజంగా మరణిస్తారు.

జీవితపు మర్మాన్ని ఛేదించటానికి మీరు ప్రతిరోజూ సరికొత్తగా పుట్టాలి. దీని అర్థమేమంటే ఏదో ఒక విధంగా మిమ్మల్ని మీరు అభివృద్ధి చేసుకోవడానికి ప్రతి రోజు ప్రయత్నించాలి. అన్నిటి కన్నా జ్ఞానం కోసం ప్రార్థించండి. జ్ఞానంతోపాటు ప్రతిదీ వస్తుంది. ఆ విజ్ఞానం కోసం ప్రార్థించండి. జ్ఞానంతోపాటు ప్రతిదీ వస్తుది. ఆ విజ్ఞానంతో సృజనాత్మక ఆలోచనను, కార్యనిమగ్నతను వృద్ధి చేసుకోండి. మీ మానసిక వికాసానికీ, ఇతరుల ప్రయోజనం కోసం నిర్మాణాత్మకమయిన పనులు చేయడంలో కార్యనిమగ్నులై ఉండండి. ఎందుకంటే దైవరాజ్యంలోకి ప్రవేశించాలనుకునేవారు ప్రతిరోజు ఇతరులకు మంచి చేయడానికి ప్రయత్నించాలి. మీరు ఈ సరణిని అనుసరిస్తే మీ విచారగ్రస్తతను తొలగించి ఆనందాన్నిచ్చే మానసిక, శారీరక, ఆధ్యాత్మిక పురోభివృద్ధిని మీరు అనుభూతి పొందుతారు. మీరు భగవంతుణ్ణి తప్పకుండా చేరతారు. ఎందుకంటే మార్గం స్వర్గ రాజ్యానికి దారి చూపుతుంది. (పుట-240 మానవుడి నిత్యాన్వేషణ- శ్రీ పరమహంస యోగానంద) దీన్ని బట్టి తెలిసేది ఏమంటే ప్రతి రోజూ మనం ఆత్మవిమర్శ చేసికొని చెడును విసర్జించి, పురాతన మూఢ విశ్వాసాలను అంటి పెట్టుకోకూడదు. ఎప్పుడూ అందరికీ మంచి చేయటానికే కృషి చేయాలి. అప్పుడు దైవ సాక్షాత్కారం కలిగే అవకాశం ఇక్కడే, ఇప్పుడే లభిస్తుంది. మనం అందరం ఆచరించగల విషయాలే పరమహంస యోగానంద చెప్పారు. ఆచరించి ఋజువు చేసికోవచ్చు.



ఆధ్యాత్మికం

- రాచమడుగు శ్రీనివాసులు

# చాయ్ కోసం మసాలా ..



అన్నం తినడంలో ఆలస్యాలూ ఉండొచ్చు కానీ. చాయ్ విషయంలో అలాంటివే ఉండవు. పొద్దున్నే వేడివేడిగా కాస్త టీ తాగితే నిద్రమత్తు వదిలిపోయి చురుగ్గా ఉంటుంది. ఇక అక్కణ్ణించి రాత్రి లోగా ఎన్నిసార్లు తాగితే అంత హుషారు. మనకు ఇంతగా ఇష్టమైన చాయ్ మరింత ప్రత్యేకంగా ఉంటే ఇంకెంత బాగుంటుందో కదూ ! అందుకోసం 'చాయ్ మసాలా పొడి' ఉంటే చాలు.

**ఎలా చేయాలంటారా..** కడాయిలో 50 గ్రాముల యాలకులు, 30 గ్రాముల మిరియాలు, 25 గ్రాముల లవంగాలు, రెండు అంగుళాల దాల్చినచెక్క, ఒక టేబుల్‌స్పూన్ సోంపులను తక్కువ సెగ మీద.. మంచి వాసన వచ్చేదాకా వేయించి, పళ్లెంలోకి తీయాలి. తర్వాత 40 గ్రాముల శొంఠిని కూడా అలాగే ఘుమాయించేదాకా వేగనిచ్చి, పళ్లెంలో వేయాలి. ఈసారి తులసి విత్తనాలు కంకులు 8, సంగం జాజికాయను వేయించాలి. అన్నీ చల్లారాక.. మెత్తగా గ్రైండ్ చేసి సీసాలో భద్రం చేసుకోవాలి. టీ కాచేటప్పుడు.. ఈపొడి కాస్త జోడించారంటే ఇక ఆ అద్భుతమైన రుచీ, పరిమళాల గురించి చెప్పడానికి మాటలు సరిపోవు.. ఆస్వాదించి ఆనందించాల్సిందే. ◻

# వయసుతో పాటు అందమూ పెరుగుతుంది



సాధారణంగా ఎదుటివారి మొహం చూసి వాళ్ల వయసును అంచనా వేయచ్చు. అయితే అన్ని సందర్భాల్లోనూ ఇది సాధ్యం కాకపోవచ్చు. కొంత మంది వయసు పెరిగినా సరే.. నవ యవ్వనంగా కనిపిస్తుంటారు. తీరా వాళ్ల అసలు వయసేంటో తెలుసుకొని ఆశ్చర్యపోవడం మన వంతవుతుంది. చైనా బ్యూటీస్ ఇదే కోవకు చెందుతారు. వయసుతో పాటు అందమూ పెంచుకుంటూ పోతున్నా ఈ ముద్దుగుమ్మల సౌందర్య వెనుక.. ప్రాచీన కాలం నాటి సౌందర్య పద్ధతులున్నాయట! మరి, అవేంటో మనమూ తెలుసుకుందాంరండి.,.


**ముత్యపు పొడితో మెరుపు ...** ముత్యాల్ని మనం జ్యుయలరీలో భాగంగానే చూస్తాం.. కానీ చైనా మహిళలు వీటిని సౌందర్య పోషణలో భాగం చేసుకుంటారట! చర్మాన్ని మెరిపించే గుణాలు వీటిలో ఉండడమే ఇందుకు కారణం. ముత్యాల్ని మెత్తగా పొడి చేసుకుని.. ఆ పొడిని ఫేస్‌ప్యాక్స్‌లో ఉపయోగించడం, ఫేషియర్స్‌లో భాగం చేసుకోవడం.. వంటివి చేస్తుంటారట! ఇక ఈ పొడితో ఉండే అమైనో ఆమ్లాలు, ఖనిజాలు కొలాజెన్ ఉత్పత్తిని ప్రేరేపించి.. చర్మ కాంతిని పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు ఏర్పడకుండా చేసే గుణాలూ ఈ పొడిలో పుష్కలంగా లభిస్తాయంటున్నారు నిపుణులు. అయితే మన దగ్గర కూడా కొంతమంది ముత్యపు పొడిని ఫేషియల్స్‌లో భాగంగా వాడడం చూస్తుంటాం. కానీ చైనా యువతుల మాదిరిగా ఇతర బ్యూటీ ట్రీట్‌మెంట్లలోనూ దీన్ని వాడడం వల్ల సమన్వంగా మెరిసిపోవచ్చని సౌందర్య నిపుణులు సలహా ఇస్తున్నారు.



**అందానికి రైస్ వాటర్...** బియ్యం కడిగిన నీటిని మనలో చాలామంది బయటపడేస్తుంటారు. కొంతమంది మాత్రం తమ సౌందర్య పోషణలో భాగం చేసుకుంటుంటారు. కానీ చైనా మహిళలు మాత్రం వీటిని సౌందర్య పోషణలో భాగంగా వాడుతుంటారట! యుక్త వయసు నుంచే వారికి ఇదో అలవాటుగా మారిపోతుందని అక్కడి సౌందర్య నిపుణులు చెబుతున్నారు. వీటితో రోజూ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం, టోనర్‌గా ఉపయోగించడం.. వంటివి చేస్తుంటారట! ఈ నీళ్ల చర్మంలో పిహెచ్ స్థాయుల్ని బ్యాలన్స్ చేసి.. చర్మ రంధ్రాల్ని బిగుతుగా మార్చుతాయి. అలాగే చర్మానికి మెరుపునూ అందిస్తాయి. తద్వారా నవయవ్వనంగా కనిపించవచ్చు.



**గువా షా.. జేడ్ రోలర్ ! ..** ఈ రోజుల్లో చాలామంది తమ అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి కొన్ని రకాల టూల్స్‌ని ఉపయోగిస్తున్నారు. గుహాషా, జేడ్ రోలర్.. అందులో కొన్ని! అయితే నిజానికి ఇవి చైనీయులు రూపొందించినవే! వాళ్లు ప్రాచీన కాలం నుంచే వీటిని తమ సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగిస్తున్నారని అక్కడి నిపుణులు చెబుతున్నారు. జేడ్/క్వార్ట్జ్.. వంటి సహజసిద్ధమైన స్టోన్స్‌తో తయారయ్యే ఈ టూల్స్‌తో చార్మానికి మర్దన చేసుకోవడం వల్ల.. చర్మానికి రక్తప్రసరణ మెరుగుపడుతుంది. తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు తొలగిపోవడమే కాదు.. ఉబ్బిన చర్మానికి సాంత్వన కూడా లభిస్తుంది. ఇక ఈ టూల్స్‌నీ ముఖంపై ఆయా భాగాల్లో మసాజ్ చేసుకునేలా విభిన్న ఆకృతుల్లో సౌకర్యవంతంగా రూపొందిస్తాయి. ◻



# టీ20లో.. డేంజర్ బ్యాటర్లు


హెన్రిచ్ క్లాసెన్


సూర్యకుమార్ యాదవ్


అభిషేక్ శర్మ

## జాబితాలో ఇద్దరు భారత్ ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** టి20 అంటేనే దూకుడు, రన్స్, వికెట్స్, సెంచరీలతో ఆద్యాంతరం ఉత్కంఠభరితం. అటువంటి టి20లో ప్రమాదకర బ్యాటర్లు కూడా ఉన్నారు. ఈ జాబితా లో ఇద్దరు టీమిండియా, ఓ దక్షిణాఫ్రికా ప్లేయరు ఉన్నారు. ఈ ముగ్గురు బ్యాటర్లు టి20 క్రికెట్‌లో తమ విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రపంచవ్యాప్తంగాగుర్తింపు పొందారు. వీరిలో హెన్రిచ్ క్లాసెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ, అతని ఆటతీరు ఇంకా ప్రశంసలు అందుకుంటోంది. అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ ఇద్దరూ ప్రస్తుతం భారత టి20 జట్టులో కీలక సభ్యులుగా కొనసాగుతున్నారు. దక్షిణాఫ్రికాకు చెందిన హెన్రిచ్ క్లాసెన్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్‌గా గుర్తింపు ఉంది. హెన్రిచ్ క్లాసెన్‌ను అత్యుత్తమ బ్యాటర్‌గా ఎంచుకోవడానికి ప్రధాన కారణం, అతను అరుదైన రీతిలో సిక్సర్లు కొట్టగల సామర్థ్యం. ఇది అతన్ని ఇతర బ్యాటర్ల నుంచి ప్రత్యేకంగా నిలబెడుతుంది.

క్లాసెన్ దక్షిణాఫ్రికా తరఫున, అలాగే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో తన విధ్వంసకర బ్యాటింగ్‌తో కీలక ఆటగాడిగా నిలిచాడు. క్లాసెన్ ఈ ఏడాది ప్రారంభంలో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ, అతని దూకుడు బ్యాటింగ్ ఇప్పటికీ గుర్తింపు పొందింది. అలాగే ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ పవర్ హిట్టింగ్‌తో భారత జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అభిషేక్ ఇప్పటికే తన చిన్న టి20 కెరీర్‌లో రెండు సెంచరీలు సాధించాడు. అభిషేక్ ఇంగ్లాండ్‌పై వాంఖడేలో సాధించిన సెంచరీని కూడా రికార్డుగా ఉంది. ఐపిఎల్‌లో అతని అద్భుత ప్రదర్శన, నిలకడగా పరుగులు సాధించడం కూడా ఈ జాబితాలో చేరడానికి ప్రధాన కారణం. ఇక సూర్యకుమార్ యాదవ్ విషయానికి వస్తే భారత టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. సూర్య వద్ద ఉన్న అనేక రకాలైన వినూత్న షాట్‌లు, అన్ని దిశల్లోనూ బంతిని బాదగలిగే సామర్థ్యం అతన్ని ఈ జాబితాలో చేర్చడానికి దోహదపడ్డాయి. సూర్య కుమార్ టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే తన ముద్ర వేశాడు. భారత జట్టుకు ఒక కీలక సభ్యుడిగా కొనసాగుతున్నాడు.



## ఇంటర్నేషనల్ గ్రాండ్ ప్రిక్స్..
# భారత్‌కు డబుల్స్ టైటిల్స్
### వంశ్-శ్రావణి, అన్య-ఏంజెల్‌కు 2 స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ గ్రాండ్‌ప్రిక్స్‌లో భారత్ ప్లేయర్లు డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు. పూణేలో జరిగిన 2025 ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ గ్రాండ్ ప్రిక్స్‌లో యువ భారత షట్లర్లు వంశ్ దేవ్-శ్రావణి వాలేకర్, ఆన్య బిష్ట్-ఏంజెల్ పునేరా డబుల్స్ ఈవెంట్లలో రెండు టైటిళ్లను సాధించారు. జపాన్‌కు చెందిన కజుమా కవానో అండర్19 పురుషుల సింగిల్స్, డబుల్స్‌ను గెలుచుకుని చిరస్మరణీయమైన డబుల్ కిరీటాన్ని సాధించాడు. ఆల్ ఇండియా మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో, అన్‌సీడెడ్ ద్వయం వంశ్ దేవ్-శ్రావణి వాలేకర్ 21-12, 21-13 తేడాతో రెండవ సీడ్ సి లాల్రామ్‌సంగా-తారిణి సూరిని ఓడించి కేవలం 28 నిమిషాల్లోనే స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. అలాగే అండర్19 మహిళల డబుల్స్‌లో, మరో అన్‌సీడెడ్ భారత జంట, అన్య బిష్ట్-ఏంజెల్ పునేరా, జపాన్‌కు చెందిన ఐదవ సీడ్ అయోయ్ బన్నో-యుజు ఉనోలపై తలపడింది. తొలి గేమ్‌ను 21-23 తేడాతో కోల్పోయిన తర్వాత, భారత ద్వయం 21-12 తేడాతో ఆధిపత్య విజయంతో పుంజుకుంది. ఆ తర్వాత 70 నిమిషాల పాటు జరిగిన ఉత్కంఠభరితమైన పోరాటంలో 21-17 తేడాతో స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. జపనీస్‌తో జరిగిన ఫైనల్‌లో తొమ్మిదో సీడ్ కజుమా కవానో 23-21, 18-21, 25-23 తేడాతో రెండో సీడ్ హ్యుగా టకానోను ఓడించింది. అలాగే యుజునో వటనాబె 16-21, 21-13, 21-17 తేడాతో పదో సీడ్ యురికా నాగఫుచిని ఓడించి అండర్ 19 మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. దీంతో భారత్ రెండు బంగారు పతకాలు, ఒక రజతం మరియు నాలుగు కాంస్య పతకాలతో ముగించింది.

## ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో.. ఓడిన సాత్విక్, చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ 2025లో భారత స్టార్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టికి నిరాశ ఎదురైంది. సెమీఫైనల్ మ్యాచ్‌లో ఈ భారత జోడీ చైనాకు చెందిన చెన్ బో యాంగ్, లియూ యి జోడీ చేతిలో ఓడిపోయింది. దీంతో ఫైనల్‌కు ప్రవేశించే అవకాశం కోల్పోయి కాంస్య పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఫ్రాన్స్‌లో ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ మొదటి రెండు గేమ్స్‌లో భారత జోడీ అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. తొలి గేమ్‌లో సాత్విక్-చిరాగ్ 9-3 ఆధిక్యాన్ని సాధించారు. అయితే ఆ తర్వాత చైనా జోడీ పుంజుకుని 21-19తో తొలి గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌లో భారత జోడీ మళ్లీ తమ పట్టు నిలుపుకుని 21-18తో గెలిచి మ్యాచ్‌ను సమం చేసింది. మూడో, చివరి గేమ్‌లో చైనా జోడీ మరోసారి తమ ఆటను మెరుగుపరుచుకుని 21-12తో భారత జంటను ఓడించి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఈ ఓటమితో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత బృందం ప్రయాణం ముగిసింది. గతంలో ఈ భారత జోడీ ఇండోనేషియా, సింగపూర్, చైనా ఓపెన్ టోర్నమెంట్‌లలో క్వార్టర్ ఫైనల్స్ వరకు చేరుకుంది. సాత్విక్‌చిరాగ్ జోడీకి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇది రెండో కాంస్య పతకం. గతంలో 2022లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కూడా ఈ జోడీ కాంస్య పతకాన్ని గెలుచుకుంది.





## ఫిడే ర్యాంకింగ్స్‌లో..
# వరల్డ్ నంబర్ 1గా కార్ల్‌సన్
### అత్యున్నత స్థాయికి ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** ఫిడే ర్యాంకింగ్స్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద తనకెరీర్‌లో అత్యున్నత స్థాయికి చేరుకున్నాడు. అత్యున్నత ర్యాంక్ పొందిన భారతీయ మహిళ కోనేరు హంపి, ఆమె ప్రపంచంలో 6వ స్థానంలో ఉంది. ఇక కార్ల్‌సెన్ ప్రపంచ నంబర్ 1 స్థానంలో కొనసాగుతున్నాడు. అతని తర్వాత అమెరికన్ గ్రాండ్‌మాస్టర్లు హికారు నకమురా మరియు ఫాబియానో కరువానా వరుసగా 2 మరియు 3 స్థానాల్లో ఉన్నారు. క్లాసికల్ రేటింగ్ అప్‌డేట్‌లో ఆర్ ప్రజ్ఞానంద కెరీర్‌లో అత్యధికంగా 2785ఎ లో స్కోరు సాధించాడు. దీంతో మొత్తం మీద అతన్ని 4వ స్థానంలో చేరుకున్నాడు. అంతేకాకుండా భారతదేశంలో అత్యధిక రేటింగ్ పొందిన క్లాసికల్ ఆటగాడిగా నిలిచాడు. ఆగస్టులో సింక్‌ఫీల్డ్ కప్‌లో ప్రజ్ఞానంద రెండవ స్థానంలో నిలిచాడు. ఇది అతనికి ఆరు రేటింగ్ పాయింట్లను సంపాదించిపెట్టింది. ఇక భారతదేశపు ఇతర అగ్రశ్రేణి క్లాసికల్ ఆటగాళ్లలో అర్జున్ ఎరిగైసి 5వ స్థానంలో (2771 ఎలో) మరియు ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ 6వ స్థానంలో (2767 ఎలో) ఉన్నారు. గ్లోబల్ టాప్ 10లో చోటు దక్కించుకున్న ప్రముఖ ఆటగాడు జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్. అతను చెన్నై గ్రాండ్ మాస్టర్స్ 2025లో ఆధిపత్య ప్రదర్శన తర్వాత 21 రేటింగ్ పాయింట్లు సాధించి ఎలైట్ బ్రాకెట్‌లోకి దూసుకెళ్లాడు.


## వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో.. రన్నరప్‌గా హార్మీత్



**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబల్ టెన్నిస్ ఫీడర్ 2025 ఒలోమోక్‌లో భారత్ ఆటగాడు హర్మీత్ దేశాయ్ పురుషుల సింగిల్స్‌లో రన్నరప్‌గా నిలిచాడు. చెక్ రిపబ్లిక్‌లోని ఒలోమాక్‌లో జరిగిన ఈ పోటీలో మూడో సీడ్ దేశాయ్, 38 నిమిషాల పాటు జరిగిన టైటిల్ పోరులో ఇరాన్‌కు చెందిన నోషాద్ అలామియన్‌తో జరిగిన హోరాహోరీ పోరులో 9-11, 11-6, 8-11, 11-9, 8-11 తేడాతో ఓడిపోయాడు. ఏడో సీడ్ చేతిలో భారత ఆటగాడు ఓటమి పాలయ్యాడు. చివరికి నిర్ణయాత్మక ఆట అంతా క్యాచ్‌అప్ ఆడాల్సి రావడంతో అతను కుప్పకూలిపోయాడు. పురుషుల సింగిల్స్ ఫైనల్‌కు చేరుకోవడానికి దేశాయ్ అంతకుముందు జపాన్‌కు చెందిన సోటా నోడాను వరుస గేమ్‌లలో 3-0 తేడాతో ఓడించాడు. టోర్నమెంట్‌లో తన ప్రచారాన్ని మొదటి రౌండ్‌లో ఇమాన్యుయేల్ ఒటల్వారోపై 3-0 తేడాతో ప్రారంభించాడు. ఆ తర్వాత దేశాయ్ రెండో రౌండ్‌లో జాకుబ్ జెలింకాను 2-3 తేడాతో ఓడించి, జపాన్‌కు చెందిన ర్యుసేయ్ కవాకమిపై 3-1 తేడాతో విజయం సాధించాడు. ఆ తర్వాత అతను సెమీస్‌లో నోడాను ఓడించే ముందు క్వార్టర్ ఫైనల్స్‌లో లారెన్స్ డెవోస్‌ను 3-1 తేడాతో ఓడించాడు.

# రూ.1.05 లక్షలకు చేరిన తులం బంగారం!

**ముంబయి,సెప్టెంబరు 1:** బంగారం ధరలు, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్‌లో రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఎంసీఎక్స్‌లో బంగారం ధర పాత రికార్డులన్నీ బద్దలు కొడుతూ సరికొత్త రికార్డులను నెలకొల్పింది. సోమవారం పసిడి, వెండి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రకారం.. సోమవారం బంగారం రూ.2,404 పెరిగి తులం ధర రూ.1,04,792కి చేరుకుంది. మరోవైపు, వెండి ధర రూ.5,678 పెరిగి కిలోకు రూ.1,23,250కి పెరిగింది. సోమవారం బంగారం, వెండి ధరలు పెరగడానికి కారణం యూఎస్ డాలర్ బలహీనపడడం, సెప్టెంబర్‌లో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు తగ్గించే అంచనాలు, ట్రంప్ సుంకాలకు సంబంధించిన అనిశ్చితి నేపథ్యంలో బంగారం ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. యూఎస్ సుంకాల కారణంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారానికి దన్నుగా నిలుస్తున్నాయని ఈ క్రమంలో డిమాండ్ పెరుగుతోందని నిపుణులు అంచనా. ఈ ఏడాది బంగారం తులానికి రూ.1.08లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని, వెండి ధర కూడా కిలోకు రూ.1.30లక్షలు చేరుకునే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఒకటో తేదీ నుంచి ఇప్పటి వరకు 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,162 నుంచి రూ.1,04,792కి పెరిగింది. ఈ సమయంలో మొత్తం బంగారం ధర రూ.28,360 వరకు పెరిగింది. అదే సమయంలో వెండి కిలోకు రూ.86,017 నుంచి రూ.1,23,250కి చేరుకుంది. ఏకంగా రూ.37,233 ధర పెరిగింది. గతేడాది బంగారం రూ.12,810 పెరగడం విశేషం. ప్రస్తుతం ఢిల్లీలో 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.1,06,030 ఉండగా 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.97,200 గా ఉన్నది. ఇక ముంబయి నగరంలో 24 క్యారెట్ల పుత్తడి రూ.1,05,880 ఉండగా 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,050 వద్ద ట్రేడవుతుంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,05,880 ఉండగా 22 క్యారెట్ల పసిడి ధర రూ.97,050 వద్ద కొనసాగుతుంది.



వాస్తవానికి గతవారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఫెడరల్ అప్పీల్స్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ట్రంప్ వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విధించిన సుంకాలను కోర్టు తప్పుపట్టింది. ట్రంప్ అధ్యక్ష అధికారులను దుర్వినియోగం చేశారని కోర్టు పేర్కొంది. అయితే, సుప్రీంకోర్టులో అప్పీల్ చేసేందుకు కోర్టు అక్టోబర్ 14 వరకు అవకాశం ఇచ్చింది. ఆ క్రమంలో డాలర్ బలహీనపడింది. పెట్టుబడి దారులు బంగారం కొనుగోళ్లపై ఆసక్తి చూపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ప్రణాళిక, వాణిజ్య యుద్ధం భయం కారణంగా పెట్టుబడి దారులు బంగారం సురక్షితంగా ఉంటుందని భావించి కొనుగోలు చేస్తున్నారని బులియన్ వ్యాపారులు చెబుతున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి పతనం కూడా బంగారం పెరగడానికి కూడా మారడానికి ప్రధాన కారణం. మరో వైపు చైనా, రష్యా వంటి దేశాలు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో మార్కెట్లో బంగారం డిమాండ్ పెరిగింది. రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగియకపోవడంతో అస్థిరత కారణంగా పెద్ద ఎత్తున బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు.

# జిఎస్‌టి వసూళ్లు రూ.1.86 లక్షలకోట్లు

వాణిజ్యం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందనడానికి సంకేతంగా వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు మరోసారి రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఆగస్టు నెలలో జిఎస్‌టి ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 1.86 లక్షల కోట్లు సమకూరినట్లు కేంద్ర ప్రభుత్వం సోమవారం గణాంకాలు విడుదల చేసింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 6.5 శాతం అధికం. వరుసగా ఎనిమిదో నెల జిఎస్‌టి వసూళ్లు రూ. 1.8 లక్షల కోట్ల మార్కును దాటడం దేశంలో పెరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలకు అద్దం పడుతోంది. ఆగస్టు నెలలో దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 9.6 శాతం పెరిగి రూ. 1.37 లక్షల కోట్లకు చేరింది. అయితే, దిగుమతులపై పన్ను 1.2 శాతం తగ్గి రూ. 49,354 కోట్లుగా నమోదైంది. రీఫండ్స్ మినహాయించిన తర్వాత నికర జిఎస్‌టి ఆదాయం రూ. 1.67 లక్షల కోట్లుగా ఉందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 10.7 శాతం వృద్ధిని సూచిస్తోందని ప్రభుత్వం తెలిపింది.

ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో జిఎస్‌టి మండలి త్వరలో సమావేశం కానుంది. ఈ సమావేశంలో పన్నుల హేతుబద్ధీకరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. చాలా వస్తువులపై 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులను ప్రవేశపెట్టడం, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాల వంటి 'సిన్ గూడ్స్'పై 40 శాతం ప్రత్యేక పన్ను విధించడం వంటి ప్రతిపాదనలపై చర్చించనున్నారు. ఇదే సమయంలో, ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత ఆర్థిక వ్యవస్థపై తన అంచనాలను మరింత మెరుగుపరిచింది. ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో దేశ జిఎస్‌టి 7.8 శాతం వృద్ధిని నమోదు చేయడంతో, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారత వృద్ధి రేటు అంచనాను గతంలోని 6.2 శాతం నుంచి 6.7 శాతానికి పెంచుతున్నట్లు తన నివేదికలో పేర్కొంది. రాబోయే పండుగల సీజన్, జిఎస్‌టి పన్నుల్లో కోతల అంచనాలు దేశీయ డిమాండ్‌కు ఊతమిస్తాయని, ఇది ఎగుమతుల్లో తగ్గుదలను భర్తీ చేస్తుందని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. జిఎస్‌టి రేట్ల తగ్గింపు వల్ల వృద్ధి రేటుకు సుమారు 50 బేసిస్ పాయింట్ల (0.5%) మేర ప్రయోజనం చేకూరుతుందని అంచనా వేసింది.

# రూ2వేల కోట్లు దాటిన యుపిఐ లావాదేవీలు!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అంటే యూపీఐ చారిత్రక మైలురాయిని అధిగమించింది. చరిత్రలో తొలిసారిగా ఒకే నెలలో 20 బిలియన్ల అంటే భారతీయ కరెన్సీలో రూ.2 వేల కోట్లు లావాదేవీల మార్కును దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ఆగస్టు నెలకు సంబంధించిన గణాంకాలను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) సోమవారం విడుదల చేసింది. ఎన్‌పిసిఐ గణాంకాల ప్రకారం, ఆగస్టులో మొత్తం 20.01 బిలియన్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. జులై నెలలో నమోదైన 19.47 బిలియన్ల లావాదేవీలతో పోలిస్తే ఇది 2.8 శాతం అధికం. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఈ వృద్ధి 34 శాతంగా ఉంది. ఇక లావాదేవీల విలువ పరంగా ఆగస్టులో రూ. 24.85 లక్షల కోట్లు నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే ఇది 24 శాతం పెరుగుదల కావడం విశేషం. సగటున రోజుకు 645 మిలియన్ల లావాదేవీలు జరిగాయని ఎన్‌పిసిఐ తెలిపింది. గత కొన్ని నెలలుగా యూపీఐ లావాదేవీలు స్థిరంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది జూన్‌లో 18.40 బిలియన్ల లావాదేవీలు వాటి విలువ రూ. 24.04 లక్షల కోట్లు నమోదు కాగా, జులైలో అది 19.47 బిలియన్లకు అంటే వాటి విలువ రూ. 25.08 లక్షల కోట్లకు చేరింది. ఇదే ఊపును కొనసాగిస్తూ ఆగస్టు 2న ఒకే రోజు 700 మిలియన్ల లావాదేవీలతో మరో రికార్డును కూడా యూపీఐ సాధించింది. ఇటీవల ఎస్బీఐ రీసెర్చ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, డిజిటల్ చెల్లింపుల్లో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలిచింది. జులై నెలలో మొత్తం లావాదేవీల్లో మహారాష్ట్ర వాటా 9.8 శాతంగా ఉండగా, కర్ణాటక 5.5 శాతం, ఉత్తరప్రదేశ్ 5.3 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ముఖ్యంగా వినియోగదారుల నుంచి వ్యాపారులకు చేసే పీ2ఎం చెల్లింపులు గణనీయంగా పెరిగాయని ఈ నివేదిక వెల్లడించింది. 2020 జూన్ లో మొత్తం లావాదేవీల్లో వీటి వాటా కేవలం 39 శాతంగా ఉండగా, ఈ ఏడాది జులై నాటికి అది 64 శాతానికి పెరిగింది. దేశంలో చలామణిలో ఉన్న నగదు (సిఐసి) వృద్ధి కంటే యూపీఐ లావాదేవీల వృద్ధి చాలా వేగంగా ఉందని,



# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, సెప్టెంబరు 1:** నష్టాలబాటలో గతవారం మొత్తం కొనసాగిన స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాలతో మెరిసాయి. జిఎస్‌టి సంస్కరణలు, అంచనాలకు మించిన జిడిపి గణాంకాలువంటి అంశాలు మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతిచ్చాయి. దీనితో సెన్సెక్స్,నిఫ్టీసూచీలు లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడితే నిఫ్టీ 24,600కిపైగా దూసుకుపోయింది. ఉదయం 79,828.99 పాయింట్లవద్ద ప్రారంభం అయిన సెన్సెక్స్ తొలుత కొంత హెచ్చుతగ్గులకు లోనయింది. తర్వాత కీలక రంగాల షేర్లలో కొనుగోళ్లు మార్కెట్‌ను ముందుకు లాగాయి. దీనితో ఇంట్రాడేలో 80,406 పాయింట్ల గరిష్టానికి చేరిన సూచీ చివరకు 554.84 పాయింట్లు లాభపడి 80,364.49 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 198.20 పాయింట్లు పెరిగి 24,625.05 వద్దస్థిరపడింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8శాతం జిడిపి వృద్ధినమోదయింది. షాంగై సహకార సదస్సులో ప్రధానిమోడీ పాల్గొనడం, ట్రంప్ టారిఫ్‌లు, రాజకీయ భౌగోళిక ఉద్రిక్తతల తరుణంలో ఈ పరిణామాలు ఆసక్తిగా మారాయి. ట్రంప్ ట్యారిఫ్‌లు చట్టవిరుద్ధం అంటూ అమె రికా కోర్టు ఇచ్చిన తీర్పుకూడా మార్కెట్లను ప్రభావితంచేసింది.

## రిలీజ్‌కు ముందే శాంసంగ్ ఎస్25 ఫీచర్లు లీక్!



**ముంబయి, సెప్టెంబరు 1:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ శాంసంగ్ తన ఫ్లాగ్‌షిప్ ఎస్ సిరీస్‌లో గెలాక్సీ ఎస్25 ఫ్యాన్ ఎడిషన్ (ఎఫ్ఇ) 5జీ స్మార్ట్‌ఫోన్ ఫీచర్లు విడుదలకుముందే లీక్ అయ్యాయి. ఈనెల 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న ఫోన్‌తో పాటు గెలాక్సీ ట్యాబ్ ఎస్11 సిరీస్‌కూడా విడుదల చేస్తోంది. ఫ్లాగ్‌షిప్ ఫీచర్లతో, కాస్త తక్కువ ధరలో ఈ ఫోన్ మార్కెట్లోకి రానుండటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భారత మార్కెట్లో శాంసంగ్ గెలాక్సీ ఎస్25 ఎఫ్ఇ ధర సుమారు రూ. 60,000 లోపు ఉండవచ్చని టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. లాంచింగ్‌కు ముందే ఈ ఫోన్ ఫీచర్లు లీకయ్యాయి. ప్రధాన స్పెసిఫికేషన్లు లీకుల ప్రకారం ఈ స్మార్ట్‌ఫోన్‌లో శక్తిమంతమైన ఎక్సినోస్ 2400 చిప్‌సెట్‌ను ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఇదే ప్రాసెసర్‌ను గెలాక్సీ ఎస్24, ఎస్24 ప్లస్ మోడళ్లలో కూడా వాడారు. 12జీబీ వరకు ర్యామ్, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజ్‌తో ఈ ఫోన్ రానుంది. ఇందులో 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డి ప్లస్ అమోలెడ్ డిస్‌ప్లే ఉంటుందని సమాచారం.

## బెంగళూరులో ఐఫోన్ మూడో స్టోర్!

**బెంగళూరు, సెప్టెంబరు 1:** యాపిల్ కంపెనీ ఇప్పుడు సౌత్ ఇండియాలో తన మొదటి స్టోర్‌ని ఓపెన్ చేయనుంది. బెంగళూరులోని ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఏసియాలో యాపిల్ హెబ్బల్ స్టోర్ మంగళవారం ప్రారంభిస్తోంది. భారతదేశంలో యాపిల్‌కి ఇది మూడో ఆఫీషియల్ స్టోర్. ముంబైలోని యాపిల్ , ఢిల్లీలోని యాపిల్ సాకేత్ తర్వాత ఇప్పుడు సౌత్ ఇండియాలోని బెంగళూరుకు వచ్చింది. త్వరలో పూణేలో యాపిల్ కోరెగావ్ పార్క్ ప్రాంతంలో నాలుగో స్టోర్ ఓపెన్ కానుంది. యాపిల్ హెబ్బల్ స్టోర్ బెంగళూరులోని ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఏసియాలో ఫస్ట్ ఫ్లోర్‌లో ఉంది. మీరు మాల్ లోపలికి వెళ్లిన తర్వాత కుడి వైపు ఎస్కలేటర్ కనిపిస్తుంది. దాన్ని ఎక్కి ఫస్ట్ ఫ్లోర్‌కి వెళితే యాపిల్ హెబ్బల్ స్టోర్ కనిపిస్తుంది. బెంగళూరు ఇన్నోవేషన్ స్పిరిట్‌ని సెలబ్రేట్ చేసే వేదికగా యాపిల్ దీన్ని రూపొందించింది. ఈ స్టోర్‌లో 15 రాష్ట్రాల నుంచి వచ్చిన 70 మంది టీమ్ మెంబర్స్ మీకు బెస్ట్ షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. మీరు ఏ ప్రొడక్ట్ గురించి అడిగినా, సరైన సలహాలు, సపోర్ట్ అందిస్తారు. యాపిల్ హెబ్బల్ స్టోర్ పూర్తిగా రిన్యూవబుల్ ఎనర్జీతో నడుస్తుంది. ఇది ఎన్విరాన్‌మెంట్ ఫ్రెండ్లీ స్టోర్. ఫోటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, కోడింగ్ లాంటి టాపిక్స్‌పై ఈ సెషన్స్ ఉంటాయి. స్మాల్ బిజినెస్ ఓనర్స్ కోసం బిజినెస్ ప్రోస్ టీమ్ రెడీగా ఉంది. డివైస్ సపోర్ట్, టూల్స్, గైడెన్స్‌తో మీ బిజినెస్‌ని బూస్ట్ చేసుకోవచ్చు. ఐఫోన్ 16 సిరీస్, ఐఫోన్ 15, యాపిల్ వాచ్, ఎయిర్ పాడ్స్, మ్యాక్‌లు, ఐప్యాడ్‌లు, యాపిల్ పెన్సిల్, హోమ్‌పాడ్ లాంటి యాపిల్ డివైస్‌లు, యాక్సెసరీస్ ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.